18-12Pg1exHMNWJQER.qxd:18-12Pg1exHMNWJQER.qxd 01/01/01 10:14 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
18-12-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 320 పేజీలు: 12 వెల: 6.50

రేపు కాంగ్రెస్ ఎంపిలతో రాహుల్ గాంధీ భేటీ

బిజెపిలో సంస్థాగత ఎన్నికల ప్రక్రియ జోరు

9లో

## లోక్‌సభకు 'జమిలి'బిల్లు



ప్రవేశపెట్టిన న్యాయమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్

డివిజన్ ఓటుతో బిల్లు తొలిసారి: స్పీకర్ ఓంబిర్లా

విస్తృత పరిశీలన కోసం జెపిసికి నివేదన

తీవ్ర నిరసన వ్యక్తం చేసిన విపక్షాలు

**న్యూఢిల్లీ డిసెంబరు 17:** ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రతిపాదనలు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని ఈ ఎన్నికల సంస్కరణలు రాజ్యాంగానికి ఎలాంటినష్టం కలిగించవని, అలాగే రాజ్యాంగపరంగా కూడా ఎలాంటి తప్పిదాలు ఉండవని న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ అన్నారు. లోక్‌సభలో ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లును ప్రవేశపెట్టిన అనంతరం ఆయన సభలో మాట్లాడారు. చట్టాలు కేవలం ఎన్నికల సంస్కరణలకోసమే తీసుకువస్తున్నామని, ఈ బిల్లు ఎన్నికల ప్రక్రియను సులభతరం చేసేందుకేనని అన్నారు. ఈ బిల్లుద్వారా రాజ్యాంగానికి ఎలాంటి నష్టం జరగబోదన్నారు. అలాగే రాజ్యాంగ మౌలిక క్రమానికి కూడా ఎలాంటి నష్టం వాటిల్లదని న్యాయశాఖమంత్రి అన్నారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కమిటీఒకే దేశం, ఒకే ఎన్నికకు సంబంధించి నిర్వహణలో ఉన్న మార్గాలను సలహాలు, సిఫారసులుచేయాలనిసూచించామని అనేకమంది ప్రముఖులు, విభిన్న రంగాల మేధావులను సంప్రదించిన తర్వాత నివేదిక ఇచ్చిందన్నారు. అలాగే రాష్ట్రాల అధికారాలు కూడా ఎక్కడా తగ్గవని, వాటి అధికారాలను కూడా లాక్కోవడం జరగదని అన్నారు. >>2

## నాగబాబుకు పర్యాటకం, సినిమాటోగ్రఫీ శాఖలు!

**విజయవాడ, డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన నేత నాగబాబుకు సీఎం చంద్రబాబు ఏపీ కేబినెట్‌లో సీఎం చంద్రబాబు బెర్తు ఖరారు చేసినట్లు స్పష్టమైన కథనం వెలువడింది. ఈ నేపథ్యంలో ఆయనకు మంత్రివర్గంలో ఏ శాఖను కట్టబెడతారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖకు నాగబాబుకు కేటాయించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ శాఖలు జనసేన మంత్రి కందుల దుర్గేష్ వద్ద ఉన్నాయి. దుర్గేష్‌కు గనుల శాఖ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇదే సందర్భంలో నాగబాబుకు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తున్నారనే క్రమంలో జనసేన పార్టీలో కొంత అసంతృప్తి తలెత్తిందంటున్నారు.

టీడీపీలోను సీనియర్ నేతలు ఈ విషయం పట్ల కొంత విముఖతను వ్యక్తం చేసారంటున్నారు. జెఎస్పీలో అసంతృప్తి రాకుండా వారితో పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జీ, మంత్రి నాదెండ్ల, ఎంఎల్‌సీ పిడుగు హరిప్రసాద్‌లు వారితో టచ్‌లో ఉన్నారంటున్నారు.

# డాక్టర్లు గ్రామాలకు వెళ్లాలి




మంగళవారం మంగళగిరిలోని ఎయిమ్స్ స్నాతకోత్సవంలో విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. చిత్రంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉన్నారు

వైద్యవిద్యపూర్తి చేసిన యువత గిరిజన ప్రాంతాల్లో సేవలందించాలి

ఎయిమ్స్ తొలిస్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము

నలుగురు విద్యార్థులకు బంగారు పతకాలు, 49 మందికి డిగ్రీ పట్టాలు అందజేసిన రాష్ట్రపతి

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** మన భారత మహిళలు, యువతులు అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. మంగళగిరి ఎయిమ్స్ తొలి స్నాతకోత్స వంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నలుగురు విద్యార్థులకు బంగారు పతకాలు రాష్ట్రపతి ప్రధానం చేశారు. రాష్ట్రపతి చేతుల మీదుగా 49మంది ఎంబీబీఎస్ విద్యార్థులు డిగ్రీ పట్టాలు అందుకున్నారు. అనంతరం రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ. పానకాల స్వామికి నా ప్రార్థన..లక్ష్మీనరసింహా స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలి. యువ వైద్యులుగా మీరందరూ అత్యుత్తమ సేవలందించాలి. ఇప్పుడు డాక్టర్లు అయిన వారిలో 2/3 వంతు మహిళా డాక్టర్లు. ఎయిమ్స్ మొదటి బ్యాచ్‌గా మీరందరూ గుర్తుంటారు అని తెలిపారు. దేశ ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని, పూర్తి ఆరోగ్యంపై అందరూ దృష్టి పెట్టాలని రాష్ట్రపతి సూచించారు. ప్రతీతరోజూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలన్నారు. యోగాసనాలు, ప్రాణాయామామాలు చేయడం ఆరోగ్యంగా ఉండటానికి అవసరమన్నారు. సమయం, పరిస్థి >>2



## నాణ్యమైన వైద్యం రూ.10కే

ఎయిమ్స్‌కు మరో 10 ఎకరాలిస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** మెడికల్ సైన్స్‌లో టెక్నాలజీని వినియోగించడం ద్వారా వైద్యరంగంలో అద్భుతాలు సాధించవచ్చని, టెక్నాలజీ ద్వారా రోగుల చెంతకే వైద్య సేవలు అందించడం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మెడికల్ సైన్స్ ఇప్పుడు మెడ్ >>2

## ఇక అన్ని పంచాయతీలకు బ్రాడ్‌బ్యాండ్ సర్వీసులు

10

## పైప్డ్ గ్యాస్ రాజధానిగా అమరావతి

10

## ఐపిఎస్ అధికారి సంజయ్‌పై ఎసిబి కేసు

**విజయవాడ డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ తో ఆ ప్రభుత్వ హయంలో సీనియర్ ఐపీఎస్ అధికారి ఎన్.సంజయ్‌పై ఏసీబీ అన్ని వైపుల నుంచి గట్టిగా ఉచ్చును బిగిస్తోంది. ఆయనపై ఏసీబీ పూర్తి ఆధారాలను సేకరించింది. గత ప్రభుత్వ హయాంలో అగ్నిమాపక శాఖ డీజీ, సీఐడీ విభాగాధిపతిగా పనిచేసిన సంజయ్ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇచ్చిన నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయనపై ఏసీబీ విచారణకు ఆదేశించింది. దీనిపై అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ కింద అనుమతి కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఏసీబీ అధికారులు లేఖరాశారు. అనుమతి లభించిన వెంటనే ప్రాథమిక విచారణ పూర్తి చేసి కేసు నమోదు చేయనున్నారు. అగ్నిమాపక శాఖలో నిరభ్యంతర పత్రాలు ఆన్‌లైన్‌లో జారీచేసేందుకు అగ్ని-ఎన్వోసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ అభివృద్ధి నిర్వహణ, 150 ట్యాబ్‌ల సరఫరా కాంట్రాక్టును సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా సంస్థకు సంజయ్ అప్పగించారు. ఎలాంటి పనులూ జరగకపోయినా ఆ సంస్థకు రూ.59.93 లక్షల బిల్లులు చెల్లించేశారు. సీఐడీ తరపున ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ నిరోధక చట్టంపై దళితులు, గిరిజనులకు అవగాహన సదస్సుల నిర్వహణ కాంట్రాక్టును క్రిత్వ్యాప్ టెక్నాలజీస్‌కు ఇచ్చి రూ.1.19 కోట్లు చెల్లించారు. సదస్సులు మొత్తం సీఐడీ అధికారులే నిర్వహించారు. క్రిత్వ్యాప్ సంస్థ అసలు సదస్సులే నిర్వహించకపోయినా బిల్లుల పేరట దోచేశారు. ఈ మేరకు ప్రభుత్వ ఖజానాకు దాదాపు రూ.2 కోట్ల మేర నష్టం కలిగించారు అని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రభుత్వానికి రెండు వేర్వేరు నివేదికలు సమర్పించింది. వాటి ఆధారంగా ఇప్పటికే సంజయ్‌ను సస్పెండ్ చేసిన ప్రభుత్వం మరింత లోతైన విచారణ జరపనుంది. సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా క్రిత్వ్యాప్ టెక్నాలజీస్ సంస్థల ఖాతాల్లో జమైన సొమ్ము ఎవరు విత్‌డ్రా చేశారు? అంతిమంగా ఎవరి వద్దకు చేరిందనేదానిపై ఏసీబీ విచారణ చేయనుంది. క్రిత్వ్యాప్ సౌత్రికా రెండూ ఒకే చిరునామాలో ఉన్నాయని క్రిత్వ్యాప్ టెక్నాలజీస్ డొల్ల కంపెనీ అని విజిలెన్స్ తేల్చింది. ఆ డొల్ల కంపెనీ ఏర్పాటు వెనక ఎవరున్నారు? ఎందుకు ఏర్పాటు చేశారు? నిధులు ఎలా పక్కదారి పట్టించారనేదానిపై ఏసీబీ వివరాలు సేకరించనుంది.

# పారిశ్రామిక రంగంలా పర్యాటకం

రూ.25000 కోట్ల పెట్టుబడుల సముపార్జనే లక్ష్యం, కొత్త పర్యాటక విధానం ఆవిష్కరించిన మంత్రి దుర్గేష్


**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి పర్యాటకరంగాన్ని పారిశ్రామిక రంగంగా తీర్చి దిద్దుతున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. సీఐఐ, ఎన్డీఏకూటమి ప్రభుత్వంలో పరిశ్రమ హోదాతో పర్యాటక రంగానికి మహర్దశ వచ్చిందని, సమగ్ర పర్యాటక విధానంతో రాబోయే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ను పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఏపీ ఛాంబర్స్ మద్దతుతో విజయవాడలో కోలాహలంగా పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టేందుకు భారీ సంఖ్యలో ముందుకు పెట్టుబడిదారులు ముందుకు వచ్చారు. ఇన్వెస్టర్లకు ప్రభుత్వ సహకారం మెండుగా ఉంటుందని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారుమంగళవారం విజయవాడ ఎంజీ రోడ్డులోని హోటల్ వివంతలో సీఐఐ, ఏపీ ఛాంబర్స్ మద్దతుతో స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన పర్యాటక పెట్టుబడిదారుల సదస్సులో మంత్రి కందుల దుర్గేష్ నూతన పర్యాటక పాలసీ 2024-29 ఆవిష్కరించారు. జ్యోతి ప్రజ్వలన చేసారు. నూతన పర్యాటక పాలసీ 2024-29 ఆవిష్కరించిన అనంతరం మంత్రి దుర్గేష్. మాట్లాతూ పాలసీని గురించి వివరించారు.. పెట్టుబడిదారులు నిర్భయంగా పెట్టుబడి పెట్టాలని ధైర్యం చెప్పిన మంత్రికొత్త పర్యాటక పాలసీపై ప్రజెంటేషన్ ద్వారా విధివిధానాలు, రాయితీలను వివరించిన టూరిజం సెక్రటరీ వినయ్ చంద్, ఎండీ ఆమ్రపాలి కారాష్ట్రంలో 3 ఎకో టూరిజం, 10 టెంపుల్, 2 బుద్దిస్ట్, 5 బీచ్, 4 రివర్, 2 క్రూయిజ్ సర్క్యూట్ లు, 7 యాంకర్ హబ్ లు, 25 థీమాటిక్ అప్రోచ్ లు ఏర్పాటు చేయనున్నామన్న మంత్రి కందుల దుర్గేష్ఆర్థిక వృద్ధి, సరైన నిర్వహణ, పర్యాటకుల భద్రత, బాధ్యతాయుత పర్యాటకం, సుస్థిరాభివృద్ధి, యువతకు ఉపాధి కల్పన తదితర అంశాలకు పాలసీలో పెద్ద పీట వేశామన్న మంత్రి దుర్గేష్ గడచిన ఐదేళ్లలో కుంటుపడిన పర్యాటక రంగానికి కొత్త శోభ తెస్తామన్న మంత్రి దుర్గేష్ అన్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టేందుకు దాదాపు 200కు పైగా పెట్టుబడిదారులు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా టూరిజం సెక్రటరీ వి.వినయ్ చంద్, ఎండీ ఆమ్రపాలి కాట కొత్త పర్యాటక పాలసీ విధివిధానాలు, పర్యాటక అభివృద్ధికి రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, ఇచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను కూలంకషంగా వివరించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, టూరిజం సెక్రటరీ వి.వినయ్ చంద్, ఎండీ ఆమ్రపాలి కాట, ఈడీ పద్మావతిలు ఒక్కొక్క ఇన్వెస్టర్ తో ప్రత్యేకంగా మాట్లాడి వారి ప్రతిపాదనలు స్వీకరించారు. రాష్ట్రంలో ఏయే ప్రదేశాల్లో పెట్టుబడులు పెట్టాలని ఆసక్తి ఉందో అడిగి తెలుసుకొని సాధ్యాసాధ్యాలను వివరించారు. స్పష్టమైన, సహేతుకమైన ప్రతిపాదనలతో రమ్మని పెట్టుబడిదారులకు సూచించారు. ఏ విధమైన సమాచారం కావాలన్నా తనతో సహా ఛైర్మన్, ఉన్నతాధికారులు అందరూ అందుబాటులో ఉంటారని మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల దిశానిర్దేశంలో పర్యాటక రంగంలో రూ.25,000కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలన్న ధ్యేయంతో ముందుకు సాగుతున్నామన్నారు. పర్యాటక పెట్టుబడిదారుల సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్‌తో పాటు ఏపీటీడీసీ ఛైర్మన్ డా.నూకసాని బాలాజీ, టూరిజం సెక్రటరీ వి. వినయ్ చంద్, ఐఏఎస్, టూరిజం శాఖ మేనేజింగ్ డైరెక్టర్, ఏపీ టూరిజం అథారిటీ సీఈవో ఆమ్రపాలి కాట, ఐఏఎస్, సీఐఐ ఛైర్మన్ డా. డి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం పర్యాటక పాలసీని ఆవిష్కరించిన మంత్రి కందుల దుర్గేష్ తదితరులు

## ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ

మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ.డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎన్డీయే ప్రభుత్వం ఆక్వా జోన్లతో సంబంధం లేకుండా ఆక్వా రైతులందరికీ విద్యుత్ రాయితీ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మత్స్య శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతి సచివాలయంలో మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖల ఉన్నతాధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. చేప పిల్లల పంపిణీకి తక్షణమే చర్యలు చేపట్టాలని, జనవరి నెలాఖరు లోపు రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లోని ప్రజా ప్రతినిధులు చేప పిల్లల పంపిణీ పూర్తి చేసేందుకు చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాల్లోని జాయింట్ కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. మత్స్యకారులకు ఇంధన రాయితీలో ఇబ్బందులు తలెత్తడంతో తక్షణమే రూ.6.67 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఇకనుంచి ప్రతి ఏటా మత్స్యకారుల బోట్లకు ఇంధన రాయితీకి అవసరమైన నిధులు ముందుగానే మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. మత్స్యకారులకు మరింత మేలు చేకూర్చే విధంగా ఇంధనం ధర లీటరుకు సుమారు రూ.10/ ఆదా చేసేందుకు మెరైన్ ఇంధనం అందుబాటులోకి తెస్తున్నామని, ప్రభుత్వ పరిధిలో ఉన్న 54 ఫిష్ సీడ్ పాండ్స్ అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.

శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో నిలిచిపోయిన మత్స్య సహకార సంఘాల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. తీర ప్రాంతాల్లో మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు కేరళా తరహాలో కేరళ ప్రభుత్వ సహకారంతో కృత్రిమ రీఫ్ లను ఏర్పాటు చేసి తీర ప్రాంతాల్లో మత్స్య సంపద వృద్ధి చేసేందుకు కృషి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తీర ప్రాంతంలో హార్బర్లు, జెట్టిలు, ల్యాండింగ్ సెంటర్ల ఏర్పాటుకు కసరత్తు చేసి ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

**పశుసంవర్ధక శాఖ సమీక్షా :** పశు సంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా పశువుల ఆసు పత్రుల భవన నిర్మాణాలు, మరమ్మతులకు ప్రతిపాదనలుసిద్ధంచేయాలని మంత్రి అచ్చె న్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఎంబ్రియో ట్రాన్స్ఫర్ టెక్నాలజీ అభివృద్ధి చేసి మేలైన జాతులు, వ్యాధి నిరోధక శక్తి కలిగిన జాతులను వృద్ధి చేసే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. జనవరి నెలలో రాష్ట్రంలో ఉన్న పశువులు, గొర్రెలు, మేకలకు అన్నింటికీ టీకాలు, డీ వార్మిం గ్ మందులు అందించాలన్నారు.

పశు పోషకులు, కోళ్ల పెంపకం దారులకు రెండు లక్షల వరకు హామీ లేని రుణం అందించి 3 వడ్డీ రాయితీ కల్పిస్తున్నామని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. సమీక్షా సమావేశంలో పశుసంవర్ధక, మత్స్యశాఖల ముఖ్య కార్యదర్శి ఎమ్.ఎమ్.నాయక్, పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు, మత్స్య శాఖ కమీషనర్ డోలా శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గా అబ్దుల్ అజీజ్ ఏకగ్రీవం

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్‌గా షేక్. అబ్దుల్ అజీజ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడి ఆస్తులను కాపాడే బాధ్యత ఇస్తున్నాను జాగ్రత్తగా కాపాడు అని చంద్రబాబు తనకు చెప్పారన్నారు. గతంలో బోర్డ్ స్తంభించడం వల్ల అనేక రోజుల నుంచి నిర్ణయాలు తీసుకోలేకపోయారు. కూటమి ప్రభుత్వంలో నూతన బోర్డుతో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోబోతున్నాయన్నారు. విజయవాడ లోని వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఛైర్మన్ ఎన్నిక కోసం బోర్డ్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి బోర్డ్ సభ్యులలో ఒకరైన ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీం అన్సారియ నిర్వహణ అధ్యక్షత వహించి, ఎన్నికల ప్రక్రియను నిర్వహించగా సభ్యులలో ఒకరైన నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌ను ఏకగ్రీవంగా ఛైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. **అబ్దుల్ అజీజ్ కామెంట్స్:** వక్ఫ్ బోర్డును పునర్నిర్మించిన చంద్రబాబుపై ఆరోపణలు చేశారు. దేవుడు ఆస్తులు కాపాడే బోర్డుకు చంద్రబాబు జీవం పోశారు. వక్ఫ్ ఆస్తులను కాపాడటమే కాదు ఆదాయం సృష్టించి సమాజానికి ఉపయోగపడేలా చేయాలి.

## ఆ నౌకలో బియ్యం రవాణాకు అనుమతి ఉందా?

ప్రశ్నించిన హైకోర్టు

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ పోర్టులోని స్టెల్లా ఎల్ పనామా నౌక వ్యవహారం హైకోర్టు విచారణకు స్వీకరించింది. బియ్యంను కాకినాడ పోర్టులోని స్టెల్లా నౌకలో లోడ్ చేసేందుకు అనుమతి ఇచ్చేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని పలువురు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. బియ్యం రవాణా చేసేందుకు అనుమతులు ఉన్నాయా ? అని హైకోర్టు ప్రశ్నించింది. షిప్‌లో బియ్యం లోడ్ చేయకుండా అడ్డుకునేందుకు ప్రభుత్వానికి ఉన్న అధికారాలు ఏంటని హైకోర్టు అడిగింది. తమ బియ్యాన్ని నౌకలో లోడ్ చేయకుండా అడ్డుకుంటున్నారని చిత్ర, యాగ్రీ ఎక్స్‌పోర్ట్, పద్మశ్రీ రైస్‌మిల్, సూర్యశ్రీ రైస్‌మిల్ యజమానులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. పూర్తి వివరాలు వివరాలు సమర్పించేందుకు సమయం కావాలని అడిషనల్ అడ్వోకేట్ జనరల్ న్యాయస్థానాన్ని కోరారు. ఏఏజీ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 19వ తేదీకి వాయిదా వేసింది. కాకినాడ తీరంలో లంగరు వేసిన ఖిస్టెల్లా ఎల్ పనామా నౌక కదలికపై గత కొద్ది రోజులుగా తర్జన భర్జన కొనసాగుతోంది. దీని కారణంగా భారీగా నష్టం వాటిల్లుతోంది. నిరీక్షణ రుసుము, డెమరేజ్ ఛార్జ్ రోజుకి 20 లక్షల రూపాయల చొప్పున 4 కోట్లకు పైగానే చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. మరింత ఆలస్యమైతే ఎక్కువ నష్టపోవాల్సి వస్తుంది. ఖిస్టెల్లా ఎల్‌ఖి షిప్ హల్దియా నుంచి కాకినాడ తీరానికి నవంబర్ 11వ తేదీన వచ్చింది. కాకినాడ పోర్టు నుంచి పశ్చిమ ఆఫ్రికా తీరంలోని బెనిన్ దేశ ట్రేడ్ సెంటర్ కోటోనౌ పోర్టుకు బియ్యం చేరాల్సి ఉంది. ఇంపీరియల్ ఏజెంట్ ద్వారా నౌకలో 52 వేల 200 టన్నుల బియ్యం ఎగుమతి చేసేలా 28 ఎగుమతి సంస్థలు అగ్రిమెంట్ కుదుర్చుకున్నాయి. 32 వేల 415 టన్నుల బియ్యాన్ని షిప్ లోకి నింపిన తర్వాత కలెక్టర్ తనిఖీచేసి 640 టన్నుల రేషన్ బియ్యం ఉన్నట్లు ప్రకటించడంతో నౌక కదలికకు అడ్డంకులు తలెత్తాయి.



# కోతకు గురవుతున్న విశాఖ సముద్ర తీరం

## 20 అడుగుల మేర ముందుకు చొచ్చుకొచ్చిన కెరటాలు

## కొట్టుకుపోతున్న తీరం వెంబడి కొబ్బరి చెట్లు

**విశాఖపట్నం, డిసెంబరు 17, ప్రభాతవార్త:** వాతావరణం పెను మార్పులు కారణంగా విశాఖలోని సముద్ర తీరం అల్లకల్లోలంగా మారింది. ఒకపక్క అల్పపీడన ప్రభావం, మరొక పక్క పశ్చిమ తీర గాలుల వలన సముద్రం లో పెద్ద ఎత్తున కెరటాలు తీరానికి దూసుకు వస్తున్నాయి. విశాఖ బీచ్ రోడ్ లోని కురుసుర మ్యూజియం నుంచి ప్నాబీచ్ వరకు పెద్ద ఎత్తున కెరటాలు తీరాన్ని కోసేస్తున్నాయి. ఆర్కే బీచ్ లో నాటిన కొబ్బరి చెట్లు కెరటాలు తాకిటికి నేలకొరుకుతున్నాయి. దీంతో ఈ ప్రాంత ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. విశాఖ సముద్ర తీర పటిష్టతకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 200 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. దీనికి సంబంధించిన పనులు వెంటనే చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే ఆర్కే బీచ్ ప్రాంతంలో కొత్తగా అనేక మ్యూజియంలను ఏర్పాటు చేస్తున్నారు. తీరం కోతకు గురికావడం వలన మ్యూజియం నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు. గతంలో సముద్ర తీరం కోతకు గురైనప్పటికీ, ఇంత పెద్ద ఎత్తున కోతకు గురికావడం ఎప్పుడు జరగలేదు. తీరం వెంబడి నిర్మించిన గోడ కింద రాళ్లు కూడా ఈసారి కెరటాలు తాకిడికి బయటకు రావడం పట్ల స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

# నాణ్యమైన వైద్యం రూ.10కే

>> టెక్ సైన్స్ అయ్యిందన్నారు. డీప్‌టెక్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానంపై వైద్య విద్యార్థులు పట్టు సాధించాలని, రోగులు తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప ఆస్పత్రులు రాకుండా వైద్య చికిత్స అందించేలా వైద్యరంగాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దాలని చెప్పారు. మంగళవారం మంగళగిరి ఎయిమ్స్‌లో జరిగిన మొదటి స్నాతకోత్సవానికి హాజరైన ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి హాజరుకావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్నాతకోత్సవానికి హాజరైన వైద్య విద్యార్థులు అందరికీ ముందుగా అభినందనలు తెలిపారు. ఒడిశాలోని ఒక మారుమూల గ్రామంలోని గిరిజన కుటుంబం నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వచ్చారని, రాష్ట్రపతి స్థాయి వరకు ఎదగడం అందరికీ స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి కొనియాడారు. ఉపాధ్యాయురాలిగా ప్రస్థానాన్ని మొదలుపెట్టిన ఆమె ప్రొఫెసర్‌గా, జూనియర్ అసిస్టెంట్‌గా, కౌన్సిలర్‌గా, చైర్‌పర్సన్‌గా, ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా, గవర్నర్‌గా ఇలా పలు బాధ్యతలు నిర్వర్తించారని దేశానికి ప్రథమ పౌరులు అయ్యారని..అంతే పట్టుదలగా కష్టపడితే ఎవరైనా ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని రాష్ట్రపతి నిరూపించారని ముఖ్యమంత్రి అన్నారు.మంగళగిరి ఎయిమ్స్ దేశంలో మరే ఎయిమ్స్‌కు లేనట్లుగా 183 ఎకరాల భూమి ఇచ్చామని, అదికూడా అత్యుత్తమ ప్రాంతాన్ని ఎంపిక చేసి కేటాయించామని ముఖ్యమంత్రి చెప్పారు. భవిష్యత్ అవసరాల కోసం మరింత భూమిని ఇవ్వాల్సిందిగా ఇటీవల ఎయిమ్స్ అధికార వర్గాలు తనను కోరాయని, త్వరలోనే మరో 10 ఎకరాలు ఎయిమ్స్‌కు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. 2018లో తమ ప్రభుత్వ హయాంలోనే ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేశామని, 960 బెడ్లతో రూ.1618 కోట్లతో దీనిని నిర్మించారని.. 9 ఏళ్లలో గుర్తింపు తెచ్చుకోవడం ఆనందదాయకమని చెప్పారు. ఎయిమ్స్‌కు అప్రోచ్ రోడ్లు, జాతీయ రహదారితో అనుసంధానించడం, విద్యుత్ సరఫరా, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, భవిష్యత్‌లో మరింతగా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి అన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌లో రోగులకు రూ.10కే వైద్య సేవలు అందించడాన్ని ఆయన అభినందించారు. మంగళగిరి ఎయిమ్స్ ప్రస్తుతం ర్యాంకింగ్‌లో దేశంలో 8వ స్థానంలో ఉందని, త్వరలోనే మొదటి స్థానంలో ఉండాలనేది తన ఆకాంక్షని చెప్పారు.ఎయిమ్స్, ఐఐటీ, ఐఐఎం, గిరిజన విశ్వవిద్యాలయం, సెంట్రల్ యూనివర్సిటీ సహా పలు కేంద్ర విద్యా సంస్థలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి నగరాన్ని వచ్చే మూడేళ్లలో దాదాపు రూ. 50 వేల కోట్లు ఖర్చు చేసి అత్యద్భుతంగా నిర్మిస్తామని చెప్పారు. ఈ సభలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును సీఎం చంద్రబాబు ఘనంగా సత్కరించారు.ఆమె పలు జ్ఞాపికలు అందించారు.మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ ,ఆరోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్‌లు ఆమెను సత్కరించారు.



మంగళవారం గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న డిప్యూటీ సిఎం పవన్. చిత్రంలో గవర్నర్ నజీర్, సిఎం చంద్రబాబు

# డాక్టర్లు గ్రామాలకు వెళ్లాలి

>>తులను బట్టి ప్రతీ మనిషి జీవనశైలి ఉండాలని వెల్లడించారు. మెడికల్ టెక్నాలజీ ఎడ్యుకేషన్‌తో అందరికీ ఉపయోగపడే సేవలు అందిస్తారని ఆశిస్తాన్నట్లు చెప్పారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్య సేవలు తేలిగ్గా అందించడమే ధ్యేయమన్నారు. ప్రపంచపటంలో భారతదేశం మెడికల్ సేవలలో అందుబాటులో ఉండే దేశంగా నిలవటానికి మన డాక్టర్ల సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రతీ రోగికీ సేవలందించాలి.. వైద్య వృత్తిని ఎంచుకోవడం ద్వారా విద్యార్థులు మానవత్వంతో సేవ చేసే దారిని ఎంచుకున్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి. వారి ఆరోగ్యం మెరుగుపరిచే అమూల్యమైన అవకాశం మీకు వస్తుంది. మీలాంటి యువ వైద్యులు, గ్రామీణ గిరిజన, మారుమూల ప్రాంత ప్రజలకు సేవ చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలి. జాతి సమ్మిళిత ఆరోగ్య సంరక్షణలో ప్రత్యేకించి మీలాంటి యువ వైద్యులు కీలక పాత్ర పోషించాలి. ఈ దశలో మీరు చిత్తశుద్ధితో పనిచేసి దేశ ఆరోగ్యాభివృద్ధిలో పాలుపంచుకుంటారని ఆశిస్తున్నా అని రాష్ట్రపతి అన్నారుప్రతీ డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి స్పష్టం చేశారు. యువ డాక్టర్లు సేవ చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నానన్నారు. ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికీ కావాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.ప్రతీ రోగికీ సేవలందించాలని, ప్రతీ డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మాట్లాడుతూ.. యువ వైద్యులుగా మీరందరూ అత్యుత్తమ సేవలందించాలి. ఇప్పుడు డాక్టర్లు అయిన వారిలో 2/3 వంతు మహిళా డాక్టర్లు ఉన్నారు. మన భారత మహిళలు, యువతులు అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలి. ఎయిమ్స్ మొదటి బ్యాచ్ గా మీరందరూ గుర్తుంటారు. దేశ ప్రజలందరూ ఆరోగ్య వంతులుగా ఉండాలి. పూర్తి ఆరోగ్యంపై అందరూ దృష్టి పెట్టాలి. ప్రతీరోజూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలి. యోగాసనాలు, ప్రాణాయామాలు. ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడతాయి. సమయం, పరిస్థితులను బట్టి ప్రతీ మనిషి జీవనశైలి ఉండాల్ని అని అన్నారు.

మెడికల్ టెక్నాలజీ ఎడ్యుకేషన్ తో అందరికీ ఉపయోగపడే సేవలు వైద్యులు అందించాలి. అత్యుత్తమైన వైద్యసేవలను ఎయిమ్స్ ద్వారా ప్రభుత్వం అందిస్తోందన్నారు.అత్యాంత ఖరీదైన వైద్యసేవలను నూతన సాంకేతిక విజ్ఞానంతో శస్త్ర చికిత్సలకు ప్రభుత్వం పేద ప్రజలకు దాదాపు ఉచితంగా అందిస్తోందన్నారు.,ఆయుష్మాన్ భారత్ ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్య సేవలు తేలిగ్గా అందించడమే ధ్యేయం. ప్రపంచ పటంలో భారతదేశం మెడికల్ సేవలలో అందుబాటులో ఉండే దేశంగా నిలవటానికి మన డాక్టర్ల సేవలు మరువలేనివి. ప్రతి రోగికీ సేవలందించాలి. ప్రతి డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి. యువ డాక్టర్లు సేవ చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నా. ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికీ కావాల్ని అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. కేంద్ర ఆయూష్ మంత్రి ప్రకాష్ రావు, మాట్లాడుతూ స్థాపించిన అతి స్వల్ప కాలంలోనే మంగళగిరి ఎయిమ్స్ మంచి ఫలితాలు సాధించిందన్నారు,ప్రతి పేదవాడికి వైద్యం అందించాలన్నది ప్రధాని మోడీ లక్ష్యం అన్నారు.ఆ దిశలో గ్రామీణ,వార్డుస్థాయిల నుంచి వైద్యం అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. స్నాతకోత్సవ కార్యక్రమానికి గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు, కేంద్ర ఆయూష్ మంత్రి ప్రకాష్ రావు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్ , సత్య కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేక వైద్యనిపుణత కలిగిన నలుగురు వైద్యులను అభినందించారు. అనంతరం పట్టభద్రులైన వైద్యులు,మంత్రులు అధికారులతో ఆమె చాయా చిత్రాన్ని ఉమ్మడి సమూహంగా దిగారు.

# లోక్‌సభకు 'జమిలి'బిల్లు

>> తాను ఈ బిల్లుప్రవేశపెట్టిన తర్వాత మరింత సమగ్ర చర్చలకోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి నివేదిస్తున్నట్లు తెలిపారు. తద్వారా ఈ బిల్లుపై మరింత పారదర్శకత వస్తుందన్నారు. జెపిసి ఏర్పాటుకూడా పార్లమెంటులో నిర్ణయం జరిగిన వెనువెంటనే ఉంటెఉందని అన్నారు. ఇక కమిటీపరంగాచూస్తే అధికార బిజెపికి ఎక్కువ సీట్లు ఉన్నందున కమిటీలో ఎంపిలు కూడా ఎకునకవగానే ఉండే అవకాశం ఉంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ లోక్‌సభ చరిత్రలో మొట్టమొదటిసారి ఒక రాజ్యాంగసవరణ బిల్లుకు డివిజన్ ఓటు సాయంతో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ బిల్లును 269 మంది ఎంపిలు అనుకూలంగాను, 198 మంది వ్యతిరేకంగాను ఓటువేసారు. మెజార్టీ ఓట్లు సానుకూలంగా రావడంతో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లుద్వారానే ఇపుడు రాజ్యాంగ సవరణ తెచ్చి కేంద్ర, రాష్ట్రాల అసెంబ్లీలు, పార్లమెంట్‌కు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు వీలు ఏర్పడుతుంది. 129వ రాజ్యాంగ సవరణ బిల్లు నియంతృత్వంతో కూడి వ్యవస్థతో ప్రవేశపెట్టారని విపక్షాలు ఆరోపించాయి. లోక్‌సభలో మేఘ్‌వాల్ బిల్లుప్రవేశపెట్టిన తర్వాత విపక్షాలనుంచి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అయింది. దీనితో సభను వాయిదావేసారు. కాంగ్రెస్ చంగీఘర్ ఎంపి మనీష్ తివారి మాట్లాడుతూ రాజ్యాంగ మౌలిక సూత్రాలనే ఉల్లంఘించేవిధంగా ఈ బిల్లు ఉందని ఆరోపించారు. రాజ్యాంగంలోని ఒకటవ అధికరణంలో భారత్ అంటే రాష్ట్రాల సమూహామని, లౌకిక తత్వానికి భంగం వాటిల్లకుండా ఉంటుందన్నారు. ఇపుడు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం అనేది రాష్ట్రాలో హక్కులు అధికారాలను సవాల్‌చేసినట్లేనన్నారు. ఏకకాలంలో ఎన్నికల నిర్వహణ రాజ్యాంగమౌలిక నిర్మాణక్రమాన్ని తగ్గించినట్లయిందని, అలాగే ఎన్నికయిన రాష్ట్రాలను తక్కువచేసి చూపించిందని ప్రజాస్వామ్య పునాదులను మరింత క్షీణింపచేస్తోందని అన్నారు. సమాజ్‌వాది పార్టీ ఎంపి ధర్మేంద్రయాదవ్, టిఎంసి కల్యాణ్‌బెనర్జీ, డిఎంకె టిఆర్‌బాలులు కూడా ఇదే నిరసన వ్యక్తంచేసారు. నియంత్రృత్వానికి రాజమార్గం ఏర్పాటుచేస్తున్నారని ఆరోపించారు. కల్యాణ్‌బెనర్జీ అయితే రాజ్యాంగ మౌలిక క్రమాన్ని దెబ్బతిస్తున్నారన్నారు. ఏకకాలంలో ఎన్నికల నిర్వహణఖు ఎన్నికల సంఘం 10 వేల కోట్లు అవసరం అవుతుందని, కొత్త ఈవీఎంలు ప్రతి 15 ఏళ్లకోసారి మార్చాల్సి ఉంటుందని కూడా వివరించిందని ఇది అధిక వ్యయం కాదా అని అన్నారు. ప్రభుత్వం ఈ బిల్లును వెంటనే జెపిసికి పంపించాలన్నారు. శివసేనఅధినేత మాజీ సీఎం ఉద్ధవ్‌థాకరే, ఎన్సీపీ నేత శరద్‌పవార్‌లు ఇద్దరూ కూడా వారి నిరసనను తెలిపారు. లౌకికతత్వంపై ప్రభుత్వం దాడిచేస్తోందని ఎన్సీపీ ఎంపి సూలే కూడా ఇదే బాటలో నడిచారు. మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ అయితే రాజ్యాంగానికి చేపట్టదలిచిన సంస్కరణలు మార్పులు రాష్ట్రాల స్వపరిపాలన, సుపరిపాలనను దెబ్బతీస్తున్నాయన్నారు. ఈ ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలకు కాలం చెల్లుతుందని అన్నారు. ఇక బిజెపి మిత్రపక్షాలయితే బేషరతుదా మద్దతును ప్రకటించాయి. ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ, జనసేన, మహా రాష్ట్ర డిప్యూటి సిఎం షిండే శివసేనలు ఈ బిల్లును సమర్ధించాయి. ఏకకాలంలో ఎన్నికలు ఆంధ్రప్రదేశ్‌లో కూడా జరిగాయని తద్వారా పాలనలో సుస్థిరత్వం నెలకన్నదన్నారు. ఏకకాలం ఎన్నికలు మాకు అనుభవం ఉందని అందువల్లనే మేం బేషరతుగా మద్దతిస్తున్నట్లు టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు.లోక్‌సభలో టిడిపికి 16 మంది ఎంపిలున్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ జెడియు అయితే 12 మంది ఎంపిలున్నారు. ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్‌తోపాటు నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగాయి. సిక్కిం, ఒడిశా, అరుణాచల్‌లో కూడా ఈ ఎన్నికలు జరిగాయి. ఏకకాలం ఎన్నికలు తమకు అనుభవమేనని ఈరాష్ట్రాలు చెపుతున్నాయి. ఆతర్వాత మహారాష్ట్ర, హర్యానా, జమ్ముకాశ్మీర్ ఎన్నికలు జరిగాయి. మిగిలిన రాష్ట్రాలు ఐదేళ్ల కాలపరిమితికి దూరంగానే ఉన్నాయి. కర్ణాటక, మధ్యప్రదేశ్; తెలంగాణ రాష్ట్రాలు గత ఏడాది వేరువేరు కాలాల్లో ఎన్నికలకు వచ్చాయి. ఇక ఢిల్లీ, బీహార్ రాష్ట్రాలు 2025లోను, తమిళనాడు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు 2026లోను ఎన్నికలకు వస్తున్నాయి. కేవలం పార్లమెంటు ఆమోదమే కాకుండా రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఈ బిల్లును ఆమోదించాలి. అనంతరం రాష్ట్రపతి ఆమోదంతో బిల్లు రాజ్యాంగసవరణకు నోచుకుంటుంది. 83వ అధికరణం పార్లమెంటు కాలపరిమితి, రాష్ట్రపతి చేతులమీదుగా లోక్‌సభ రద్దుకోసం 85వ అధికరణం, 172వ అధికరణం రాష్ట్రాల అసెంబ్లీల కాలపరిమితి, 174వ అధికరణం అసెంబ్లీల రద్దు 356వ అధికరణం రాష్ట్రపతి పాలన విధించేందుకు అధికారాలుంటాయి. ఈబిల్లులు ఆమోదం పొందడంలో విఫలం అయితే భారత లౌకిక నిర్మాణక్రమం ఉల్లంఘించినట్లవుతుందని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# అల్పపీడనం: పలు జిల్లాల్లో భారీ వర్షాలు

**విశాఖపట్నం, డిసెంబరు 17, ప్రభాతవార్త:** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వలన ఆంధ్రప్రదేశ్ కు భారీ ముప్పు పొంచి ఉంది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్ప డిన అల్పపీడనం తమిళనాడు వైపు కదులు తోంది. దీని ప్రభావం వలన రానున్న మూ డునుంచి ఐదు రోజుల్లో రాయలసీమ, ఉత్త రాంధ్ర, దక్షిణకోస్తాజిల్లాలలో అనేక చోట్ల భారీనుంచి అతిభారీ వర్షాలుకురుస్తాయని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం తెలియజేసింది. బుధవారం విశాఖపట్నం, విజయనగరం, కాకినాడ జిల్లాలలో భారీ నుంచి అతిబారి వర్షాలు కురియనున్నాయి. అలాగే కృష్ణ, బాపట్ల, ప్రకాశం జిల్లాలో బుధ,గురువారాలలో ఒక మోస్తరు నుంచి భారీ, మరికొన్ని చోట్ల అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలియజేసింది. గురువారం అనకాపల్లి, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం ప్రాంతాలలో ఉరుములతో కూడిన జల్లులు మొదలుకొని భారీ వర్షాలు కురియనున్నాయి. మత్స్యకారులు చేపట వేటకు వెళ్లకూడదని హెచ్చరించింది. అలాగే తీరప్రాంత గ్రామాల్లో సముద్రపు అలల తాకిడి ఎక్కువగా ఉంటుందని, ఆయా ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేసింది. అదేవిధంగా భారీ వర్షాల కారణంగా ముంపు ప్రాంతాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.



మంగళవారం రాష్ట్రపతి ముర్ముకు జ్ఞాపికను అందచేస్తున్న సిఎం చంద్రబాబు

## విక్రాంత్‌రెడ్డి అరెస్ట్ విషయంలో తొందరొద్దు

# సిఐడిని ఆదేశించిన హైకోర్టు

**విజయవాడ, డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** కాకినాడ పోర్ట్‌లో తన వాటాను బలవంతంగా లాక్కున్నారంటూ కర్నాటి వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాద ఆధారంగా మంగళగిరి సీఐడీ పోలీసులు నమోదు చేసిన కేసులో దర్యాప్తునకు సహకరించాలని వైకాంగ్రెస్‌పార్టీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్‌రెడ్డికి హైకోర్టు తేల్చి చెప్పింది. పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని సీఐడీని ఆదేశిస్తూ విచారణనుఈ నెల 24కు వాయిదా వేసింది. అలాగే తదుపరి విచారణ వరకు విక్రాంత్‌రెడ్డి అరెస్ట్ విషయంలో తొందర పాటు చర్యలు వద్దని సీఐడీని ఆదేశించింది. ఈమేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ సోమవారం ఉత్తర్వులిచ్చారు. కాకినాడ సీపోర్ట్స్ లిమిటెడ్, కాకినాడు సెజ్ లిమిటెడ్‌లోని తమకు చెందిన రూ.3609 కోట్ల విలువైన వాటాను బలవంతంగా లాక్కొని అరబిందో సంస్థ పరం చేశారంటూ కాకినాడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కేవీఆర్ గ్రూప్ యజమాని కేవీ రావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీఐడీ కేసు నమోదు చేసింది ఈ కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరుతూ మొదటి నిందితుడు విక్రాంత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.



మంగళవారం రాష్ట్ర పతికి వీడ్కోలు పలుకుతున్న గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

## వారం - వర్జ్యం

తేది : 18-12-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
తదియ ఉ.10.07
పుష్యమి రా.12.57
వర్జ్యం : ఉ.8.48-10.25
దు.ఉ.11.49-12.33
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.6.30-7.15
రాహుకాలం – మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** తాత ముత్తాతల నుండి వచ్చిన కొన్ని ఆస్థిపాస్తులను అమ్మటానికి లేదా తనాఖా ఉంచటానికి మీపై వత్తిడి రావచ్చు.

**వృషభం :** ఇరుగు పొరుగు వారితో స్నేహం బలపడుతుంది. రాజకీయ రంగాలలోనికి అనుకూలం.

**మిథునం:** కార్మిక సంఘాలతో, పనిచేసే వారికి సంఖ్యాబలం మునుపటి కన్నా పెరుగుతుంది.

**కర్కాటకం :** వృత్తిపరంగా తలపెట్టిన కొన్ని పనులలో విజయాలను చవి చూస్తారు. శుభవార్తలు వింటారు.

**సింహం:** కొత్త కోర్సులు మరియు ఆధునిక విద్యా విషయ నిర్ణయాలను అమలుచేస్తారు.

**కన్య :** అప్పు ఇవ్వడం తీసుకోవడం రెండూకూడదు. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**తుల :** అమ్ముడు పోకుండా ఉన్న స్థలముల విషయమై ఒక అవగాహనకు రాగలుగుతారు.

**వృశ్చికం:** సన్నిహితులు వారి సలహాలు, సూచనలతో మిమ్ములను విసిగించే వారు అధికంగా ఉంటారు.

**ధనుస్సు:** కుటుంబ సభ్యుల ఆదరాభిమానాలు చాలా సంర్భాలలో కొండంత అండగా నిలుస్తాయి.

**మకరం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. భూవివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**కుంభం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. భూవివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**మీనం:** కోర్టుకేసుల నుండి బయట పడతారు. దూరపు బంధువుల నుండి శుభవార్తలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 17/12/2024
M.R.P. ₹.2/-

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 863128
2nd Prize Rs.7000/- 45299
3rd Prize Rs.3500/-
04274 12081 21364 25066 28631
33376 35510 45856 53580 68647
4th Prize Rs.200/-
0566 3280 3456 4570 5480
5709 5803 6388 7065 9174
5th Prize Rs.100/-
1185 1355 1459 2954 5854
6522 6949 7932 8278 8676
6th Prize Rs.50/-
0067 1397 3191 4844 7791 8748
0068 1498 3269 5263 7794 8922
0181 1569 3500 5507 7822 8996
0187 1693 3557 5582 7937 9005
0200 1909 3651 5757 7993 9223
0263 1947 3769 5823 8048 9306
0302 2057 3903 6119 8053 9351
0442 2095 4104 6206 8073 9436
0567 2114 4313 6480 8079 9514
0699 2205 4379 6830 8241 9622
0723 2668 4396 7012 8281 9712
0843 2731 4441 7127 8326 9733
0909 2917 4550 7390 8423 9813
0939 2950 4569 7420 8459 9948
0997 3078 4656 7553 8580 9970
1040 3183 4749 7566 8592
1065 3185 4802 7667 8666

SINGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 537048
2nd Prize Rs.7000/- 76455
3rd Prize Rs.3500/-
02728 07035 23787 50899 52055
65803 79108 84237 93566 96379
4th Prize Rs.200/-
0995 2840 3254 3723 4660
7611 8689 9062 9160 9340
5th Prize Rs.100/-
0130 1287 2856 2935 4832
4861 9003 9556 9952 9954
6th Prize Rs.50/-
0044 2100 3456 5342 6924 8618
0207 2192 3557 5383 6933 8854
0326 2396 3785 5395 6937 8914
0452 2457 3804 5464 6954 9202
0570 2713 3821 5543 7087 9278
0705 2717 4027 5577 7314 9300
0810 2726 4052 5929 7347 9510
1005 2759 4380 5948 7355 9593
1089 2790 4548 6044 7381 9596
1258 2994 4612 6106 7433 9653
1396 3126 4758 6166 7534 9671
1645 3144 5020 6304 7753 9672
1709 3177 5069 6389 8130 9792
1737 3227 5161 6572 8285 9815
1744 3244 5286 6664 8363 9834
1823 3376 5287 6682 8457
1891 3437 5318 6903 8599

ABBLE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 663676
2nd Prize Rs.7000/- 84195
3rd Prize Rs.3500/-
03316 16466 25436 27172 46294
51489 54895 58950 65429 66517
4th Prize Rs.200/-
0257 0290 1885 3005 3127
4189 4198 6687 7640 9871
5th Prize Rs.100/-
0161 0652 1466 1794 5021
5044 6643 8808 8854 9691
6th Prize Rs.50/-
0048 1424 2853 5428 7248 8408
0098 1456 2896 5631 7286 8462
0232 1468 3060 5889 7302 8672
0274 1639 3212 5931 7334 8735
0321 1738 3276 6020 7415 8749
0392 1967 3356 6067 7427 8910
0582 2024 3432 6099 7455 9329
0744 2102 3463 6103 7543 9357
0785 2151 3475 6163 7545 9362
0903 2158 3496 6285 7606 9431
0907 2300 3859 6325 7621 9779
1005 2328 4215 6520 7834 9787
1110 2378 4349 6604 7863 9976
1215 2411 4402 6644 7983 9989
1238 2570 4657 6766 8099 9996
1245 2667 5263 6779 8289
1270 2838 5413 6923 8294

NALLANERAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 439767
2nd Prize Rs.7000/- 55557
3rd Prize Rs.3500/-
01466 21296 35391 44309 48420
48433 75355 77866 83204 98811
4th Prize Rs.200/-
0167 0877 1264 1505 1703
3828 4058 4521 7637 7927
5th Prize Rs.100/-
0704 0710 0881 1851 2231
5028 5342 6092 6644 9027
6th Prize Rs.50/-
0057 1402 2705 5369 6448 7952
0103 1510 2941 5374 6524 8397
0125 1515 3206 5409 6552 8429
0135 1577 3494 5437 6586 8623
0151 1659 3559 5457 6882 8637
0165 1730 3743 5480 6935 8677
0328 1763 3772 5485 7003 8732
0339 1833 3953 5494 7108 9098
0351 1925 4051 5587 7215 9107
0535 1966 4336 5593 7231 9172
0658 2230 4399 5758 7361 9280
0809 2357 4896 5932 7608 9518
0846 2528 4915 5988 7668 9836
0909 2648 5151 5995 7704 9847
1202 2663 5165 6055 7750 9937
1327 2688 5188 6136 7764
1340 2700 5215 6373 7885

KUIL SERIES Dr No:25
1st Prize Rs.100000/- 418335
2nd Prize Rs.7000/- 69984
3rd Prize Rs.3500/-
06521 08977 25581 45868 47399
56445 60158 62614 78156 87246
4th Prize Rs.200/-
0229 0288 0304 0501 1007
4638 4674 6359 8647 8789
5th Prize Rs.100/-
0088 0429 1019 1422 2392
4853 6647 9162 9362 9693
6th Prize Rs.50/-
0044 2100 3714 5362 7111 8626
0214 2164 3719 5437 7144 8814
0412 2271 3970 5547 7278 9062
0563 2378 4040 5550 7289 9111
0578 2478 4063 5759 7479 9174
0599 2486 4216 5926 7648 9280
0620 2689 4250 5977 7758 9300
0756 2716 4368 5989 7768 9346
0902 2791 4413 6008 7825 9426
1002 2809 4474 6174 7827 9504
1035 2814 4637 6241 7883 9670
1225 2856 4885 6275 7949 9741
1269 3088 4954 6386 8185 9815
1309 3129 4960 6443 8349 9929
1340 3475 5139 6786 8452 9937
1573 3502 5249 6939 8481
1979 3703 5267 7014 8484

ROSA SERIES Dr No:25
1st Prize Rs.100000/- 751584
2nd Prize Rs.7000/- 98771
3rd Prize Rs.3500/-
06600 07038 15118 22411 35621
47507 57385 61228 63742 98002
4th Prize Rs.200/-
1397 2330 2933 3915 5066
6669 6939 7193 8325 8965
5th Prize Rs.100/-
0105 1035 1440 3323 3998
4992 7448 7479 8540 9732
6th Prize Rs.50/-
0060 2163 4276 5856 7135 8780
0197 2201 4451 5892 7171 8986
0215 2260 4522 5929 7233 9157
0373 2370 4548 5961 7722 9181
0405 2466 4573 6031 7874 9296
0774 2496 4630 6189 7897 9466
0807 2642 4686 6208 7921 9488
0871 3235 4723 6223 7953 9595
1071 3340 5068 6266 7979 9685
1223 3358 5138 6318 8012 9749
1300 3420 5165 6429 8152 9792
1353 3508 5303 6462 8291 9813
1531 3561 5344 6845 8352 9877
1596 3564 5523 6856 8410 9958
1827 3903 5570 6906 8486 9964
2094 4104 5619 6917 8507
2131 4184 5731 6950 8744

KUMARAN SERIES Dr No:25
1st Prize Rs.100000/- 923676
2nd Prize Rs.7000/- 78298
3rd Prize Rs.3500/-
05777 29509 39577 41627 52594
57346 63874 83351 87431 88087
4th Prize Rs.200/-
0037 0071 1270 1738 2521
2607 3980 5502 6126 6360
5th Prize Rs.100/-
1299 3595 4309 6200 6575
8622 8727 9077 9095 9467
6th Prize Rs.50/-
0068 1551 3650 5575 6839 8770
0122 1582 3688 5604 7065 8920
0253 1713 3772 5612 7088 9021
0442 1777 4200 5628 7111 9183
0648 1901 4255 5631 7176 9252
0828 1910 4264 5800 7202 9334
0905 2179 4321 5921 7423 9370
0942 2237 4375 6076 7430 9443
0980 2356 4424 6146 7435 9470
1051 2393 4456 6205 7452 9525
1106 2630 4608 6265 7586 9578
1184 2943 4909 6298 7678 9753
1187 2979 4963 6323 7755 9861
1228 3140 5061 6401 7869 9868
1234 3444 5135 6567 8070 9925
1268 3538 5496 6605 8153
1290 3558 5535 6728 8603

VISHNU SERIES Dr No:25
1st Prize Rs.100000/- 336558
2nd Prize Rs.7000/- 56539
3rd Prize Rs.3500/-
22540 26743 27592 48712 52110
77926 83907 86990 92507 96940
4th Prize Rs.200/-
1603 3985 6328 7496 8533
8646 9080 9283 9406 9733
5th Prize Rs.100/-
0290 0719 0827 1695 2753
2880 3142 3680 6361 8690
6th Prize Rs.50/-
0111 1650 3408 5298 7171 8510
0249 1696 3536 5457 7188 8789
0255 1800 3544 5507 7242 8937
0495 1928 3670 5580 7281 8943
0559 2039 3759 5639 7285 8995
0627 2238 3827 5696 7341 9266
0784 2350 3840 5844 7494 9277
0837 2586 3996 5910 7501 9419
0858 2614 4107 5922 7506 9427
1007 2643 4121 6112 7580 9499
1288 2915 4124 6169 7638 9584
1344 2933 4484 6231 7719 9596
1423 3085 4589 6236 7754 9638
1473 3239 4923 6277 7809 9696
1535 3243 4999 6495 8121 9735
1562 3308 5243 6728 8340
1605 3382 5284 7063 8398

DEAR SERIES Dr No:25
1st Prize Rs.100000/- 338424
2nd Prize Rs.7000/- 29632
3rd Prize Rs.3500/-
01957 08245 08979 17850 31815
36173 36735 70253 78112 91294
4th Prize Rs.200/-
1005 1052 1910 3011 3234
6478 7823 8163 9463 9672
5th Prize Rs.100/-
0582 0789 1690 3109 4184
5655 6328 6418 8645 9914
6th Prize Rs.50/-
0071 2683 4737 5905 7857 9183
0093 2714 4795 5998 7867 9200
0119 2817 4801 6025 7937 9261
0296 2892 4848 6052 7941 9270
0549 2957 4877 6163 7974 9335
0621 3035 4980 6361 8178 9371
0634 3189 5009 6665 8209 9394
0906 3409 5010 6710 8263 9431
1015 3733 5029 6885 8312 9481
1220 3739 5033 6891 8406 9506
1226 3744 5054 6929 8461 9560
1247 3975 5071 6957 8529 9607
1381 4009 5237 7074 8734 9642
1589 4108 5269 7419 8909 9710
1837 4399 5287 7639 8922 9880
1854 4437 5576 7718 8967
2028 4670 5599 7737 9017

THANGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 199451
2nd Prize Rs.7000/- 19204
3rd Prize Rs.3500/-
19315 27046 45966 51394 51616
56446 58142 88077 88138 93919
4th Prize Rs.200/-
1131 3752 4142 5146 5297
6037 6482 7948 8696 9916
5th Prize Rs.100/-
0005 0132 0632 3662 3980
4162 4979 5905 6701 7626
6th Prize Rs.50/-
0013 1658 2831 4456 6582 8356
0239 1702 2866 4602 6654 8391
0289 1727 2919 4706 6684 8394
0358 1877 3198 4782 6707 8614
0393 1885 3275 4985 6794 8770
0610 1901 3300 5021 6796 9009
0784 2074 3379 5109 7128 9580
0833 2079 3573 5178 7155 9586
0889 2384 3666 5528 7589 9594
0909 2394 3795 5895 7830 9603
0912 2409 3822 6029 7936 9686
0940 2437 3886 6106 8135 9728
1122 2455 3904 6235 8201 9758
1306 2584 4058 6429 8225 9777
1351 2618 4321 6436 8263 9818
1397 2666 4328 6486 8279
1496 2741 4347 6528 8285

SWARNALAXMI SERIES Dr No:25
1st Prize Rs.100000/- 952226
2nd Prize Rs.7000/- 85530
3rd Prize Rs.3500/-
17408 28149 28604 39720 41736
52565 52750 63796 74406 96646
4th Prize Rs.200/-
3167 4066 4707 5822 5920
6058 7049 8307 9211 9916
5th Prize Rs.100/-
0472 0650 1438 2392 2548
3402 4165 5606 7336 8368
6th Prize Rs.50/-
0007 1913 3343 4546 6662 7926
0210 1942 3359 4627 7063 7991
0237 2246 3392 4689 7102 8202
0285 2497 3393 4697 7141 8468
0348 2689 3435 5216 7216 8480
0368 2695 3554 5594 7228 8582
0433 2761 3556 5625 7322 8618
0786 2782 3857 5703 7333 8662
0940 2796 3859 5712 7339 8682
0962 2842 3911 5760 7420 8722
0990 2922 4047 5841 7471 8930
1165 2962 4097 5988 7522 8935
1281 3119 4118 6073 7565 9055
1313 3174 4125 6208 7625 9218
1344 3177 4146 6246 7669 9461
1372 3182 4318 6340 7751
1655 3222 4438 6563 7828

LION SERIES Dr No:25
1st Prize Rs.100000/- 351584
2nd Prize Rs.7000/- 95867
3rd Prize Rs.3500/-
16335 16807 27985 38519 49360
51206 62213 62898 73776 84409
4th Prize Rs.200/-
0595 1481 3132 4760 5107
6753 7767 8457 9045 9920
5th Prize Rs.100/-
0494 2730 4923 5652 6432
6669 7054 7079 8914 9307
6th Prize Rs.50/-
0177 1774 3190 4691 6273 8263
0371 1908 3319 4886 6299 8383
0480 1925 3438 4951 6345 8421
0731 2068 3635 4963 6378 8553
0751 2090 3667 4974 6530 8682
0809 2153 3731 4984 6677 8831
1089 2185 3756 5073 6699 8867
1281 2262 3929 5092 6968 9044
1288 2275 4109 5154 7009 9202
1304 2560 4157 5320 7160 9288
1336 2597 4224 5534 7391 9387
1371 2647 4342 5537 7414 9508
1433 2746 4544 6089 7847 9719
1485 2869 4556 6141 7854 9791
1494 2988 4614 6172 7933 9935
1533 3120 4637 6205 8102
1592 3168 4673 6217 8172

18-12Pg3exHMNWJQERP.qxd:18-12Pg3exHMNWJQERP.qxd 01/01/01 10:09 AM Page 1






పెన్షనర్ల సమావేశంలో మాట్లాడుతున్న బొప్పరాజు

# పెన్షన్ భిక్ష కాదు.. మా హక్కు

**- పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి**

**- ఏపిజెఎసి అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు డిమాండ్**

**విజయవాడ, డిసెంబర్ 17, ప్రభాత'వార్త' :** ప్రభుత్వ ఉద్యోగం చేసి రిటైరైన తమకివ్వాల్సిన పెన్షన్ బిక్ష కాదు, మాహక్కు అంటూ ఏపిజెఎసి అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు స్పష్టం చేశారు. మంగళవారం పెన్షనర్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పెన్షనర్స్‌కు ఏపిజెఎసి అమరావతి తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైరైన రోజునే ప్రభుత్వ ఉద్యోగికి, పెన్షనర్స్‌కు చెల్లించాల్సిన బెనిఫిట్స్ అన్ని చెల్లించాలన్నారు. ఏపిలో 4లక్షల మంది రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు బకాయిపడ్డ డిఎ, పిఆర్‌సి అరియర్స్, గ్రాట్యూటి, ఎర్న్ లీవ్ తదితరాలను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే విజయవాడ ఇందిరాగాంది స్టేడియంలో 75 నుండి 80 సంవత్సరాల పైబడిన రిటైర్డ్ ఉద్యోగులను బొప్పరాజు సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు, ఏపి గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శాస్త్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ లక్ష్మినారాయణ తదితరులు ప్రసంగించారు.

## మత్స్యవిశ్వవిద్యాలయ ఓఎస్‌డిగా సుగుణ

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** మత్స్య విశ్వవిద్యాలయం ఓఎస్‌డీగా టెక్నికల్ అధికారి, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్‌గా పనిచేస్తున్న టి.సుగుణను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులిచ్చింది. ఇప్పటి వరకు ఓఎస్‌డీగా వ్యవహరిస్తున్న సుధాకర్‌ను కాకినాడలోని మత్స్య పరిశోధనా కేంద్రం ముఖ్యశాస్త్రవేత్త, అధిపతిగా బదిలీ చేసింది. పంట ఉత్పత్తుల సేకరణకు బ్యాంక్ ఆఫ్ బరోడా నుంచి రూ.300 కోట్ల రుణం తీసుకునేందుకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. కృషోన్నతి యోజన కింద ఆయిల్‌పామ్‌కు రూ.65.91 కోట్లు విడుదల చేస్తూ మరో ఉత్తర్వు ఇచ్చింది.

# బిజెపి కుల, మతాల ఆధారంగా పాలన చేస్తోంది

**సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా**



**విజయవాడ.డిసెంబరు 17.ప్రభాతవార్తప్రతినిధి:** బీజేపీ కుల, మతాల విభజన ఆధారంగా పాలన చేస్తోందని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా విమర్శించారు. సీపీఐ రాష్ట్ర మహా సభల్లో పాల్గొనేందుకు విజయవాడకు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికలలో ప్రజలు వారికి తగిన విధంగా బుద్ధి చెప్పారని అన్నారు. అయినా చంద్రబాబు, నితీశ్ కుమార్ సహకారంతో అధికారంలోకి వచ్చారని తెలిపారు. ఏపీకి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోదీ మోసం చేశారని అన్నారు. అయినా చంద్రబాబు వారికే మద్దతు ఇచ్చారని తెలిపారు. ఏపీకి ప్రత్యేక హోదాతో పాటు, ఇతర ప్రాజెక్టులకు మోదీ నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలకు అనుగుణంగా చంద్రబాబు పని చేస్తున్నారని అన్నారు. ?ఏపీకి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోదీ మోసం చేశారని అన్నారు. అయినా చంద్రబాబు వారికే మద్దతు ఇచ్చారని తెలిపారు. ఏపీకి ప్రత్యేక హోదాతో పాటు, ఇతర ప్రాజెక్టులకు మోదీ నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలకు అనుగుణంగా చంద్రబాబు పని చేస్తున్నారని అన్నారు. భారత రాజ్యాంగానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని చెప్పారు. అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా మోదీ రాజ్యాంగాన్ని దేశంలో అమలు చేస్తున్నారని అన్నారు. అదానీ అనేక రూపాలలో వేల కోట్ల రూపాయల అవినీతి చేశారని చెప్పారు. దీనిపై మోదీ ఎందుకు విచారణ జరిపించడం లేదని అన్నారు. దేశ్ బచావ్, బీజేపీ హఠావ్ అనే నినాదంతో సీపీఐ ప్రజల్లోకి వెళ్తుందని చెప్పారు. పంజాబ్ చండీగఢ్‌లో వచ్చే ఏడాది సెప్టెంబరులో సీపీఐ జాతీయ మహా సభలు జరుగుతాయని తెలిపారు. డిసెంబరు 26న సీపీఐ ఆవిర్భావ దినోత్సవ సభ నిర్వహిస్తామని అన్నారు. శత వసంతాల సీపీఐ ప్రయాణంలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాల్లో తమ పార్టీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. రైతులు, కార్మికులు, ప్రజల పక్షాన నిలబడిన పార్టీ సీపీఐ అని అన్నారు. ఈ ఏడాది కాన్పూర్‌లో సీపీఐ శత వసంతాల సభ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఏడాది పాటు అన్ని రాష్ట్రాల్లో సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. భారత రాజ్యాంగానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని చెప్పారు. అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా మోదీ రాజ్యాంగాన్ని దేశంలో అమలు చేస్తున్నారని అన్నారు. అదానీ అనేక రూపాలలో వేల కోట్ల రూపాయల అవినీతి చేశారని చెప్పారు. దీనిపై మోదీ ఎందుకు విచారణ జరిపించడం లేదని అన్నారు. దేశ్ బచావ్, బీజేపీ హఠావ్ అనే నినాదంతో సీపీఐ ప్రజల్లోకి వెళ్తుందని చెప్పారు. పంజాబ్‌చండీగఢ్‌లో వచ్చే ఏడాది సెప్టెంబరులో సీపీఐ జాతీయ మహా సభలు జరుగుతాయని తెలిపారు. డిసెంబరు 26న సీపీఐ ఆవిర్భావ దినోత్సవ సభ నిర్వహిస్తామని అన్నారు. శత వసంతాల సీపీఐ ప్రయాణంలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాల్లో తమ పార్టీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు.

# రాష్ట్రంలో 9008 మంది నా అన్న వాళ్లు లేని అనాథ చిన్నారులు

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** తల్లిదండ్రులు లేని ఒంటరి చిన్నారులకు పింఛన్లు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల ప్రకటించారు.ఆయన ఆదేశాలకు అనుగుణంగా అధికారులు ఒంటరి చిన్నారులను గుర్తించే దిశలో చర్యలు చేపట్టారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య పథకానికి ఎంపిక చేసేందుకుగాను గతేడాది మహిళా శిశు సంక్షేమశాఖ రాష్ట్రవ్యాప్తంగా అనాథ చిన్నారుల వివరాలను సేకరించింది. తల్లిదండ్రులు ఇద్దరూ లేని పిల్లలు 9008 మంది ఉన్నట్లు అప్పట్లో అధికారులు గుర్తించారు. తాజాగా ప్రభుత్వం అనాథ పిల్లలకు పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించినందును ఈ వివరాలను మరోమారు జిల్లా కలెక్టర్ల ద్వారా తనిఖీ చేయించనున్నారు. దీంతోపాటు ఇంకా ఎవరైన అర్హులుంటే వారి వివరాలు సేకరించనున్నారు. దీనిపై ఇప్పటికే గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ అధికారులు దృష్టి సారించారు. పథకం అమలు విధివిధానాల రూపకల్పనకు కసరత్తు చేపట్టారు. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు, తల్లీలేదా తండ్రి ఎవరినో ఒకరిని కోల్పోయిన చిన్నారులకు మిషన్ వాత్సల్య పథకం కింద నెలకు రూ.4 వేల చొప్పున ఆర్థికసాయం అందిస్తున్నారు. ఇందులో 60 శాం కేంద్ర వాటా కాగా, రాష్ట్రం 40 శాతం భరిస్తోంది. ప్రస్తుతానికి ఈ పథకం కింద పది వేల మంది లబ్దిదారులున్నారు. వారికి 18 ఏళ్ల వయసు వచ్చేవరకు ఈ పథకం వర్తిస్తుంది. అయితే గతేడాది ఆరు నెలలకు సరిపడా రూ.24 కోట్ల బడ్జెట్ మాత్రమే కేంద్రం నుంచి విడుదలైంది. ఆ మేరకే లబ్దిదారులకు అందించారు. పైగా ఈ సాయం నెలనెలా కాకుండా విడతలవారీగా మంజూరవుతుంది. ఈ ఏడాది ఇదే పరిస్థితి. కరోనా సమయంలో రాష్ట్రంలో వేల మంది చిన్నారులు తల్లిదండ్రులను కోల్పోయినా కేంద్రం మిషన్ వాత్సల్య పథకానికి వారందరినీ పరిగణనలోకి తీసుకోలేదు. రాష్ట్రాలవారీగా కొంతమేర కోటా కేటాయించి ఆ మేరకు పథకాన్ని అమలుచేస్తోంది. చాలామందికి అర్హత ఉన్నా సాయం అందని పరిస్థితి. కనీస చేదోడు లేక వారందరూ అష్టకష్టాలు పడుతున్నారు. తాజాగా అనాథ చిన్నారులకు ఎన్టీఆర్ భరోసా కింద పింఛన్లు ఇవ్వాలని రాష్ట్రం నిర్ణ యించ డంతో ఇలాంటివారికి చేయూత లభించనుంది.

# ఇంటర్మీడియట్ విద్యా మండలి పునర్ వ్యవస్థీకరణ

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంటర్మీడియట్ విద్యా మండలిని పునర్వ్య వస్థీకరించారు.ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మండలికి విద్యాశాఖ మంత్రి ఛైర్మన్‌గా పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి వైస్ ఛైర్మన్‌గా ఉంటారు. కళాశాల విద్య, ఇంటర్మీ డియట్ విద్య , పాఠశాల విద్య, సాంకేతిక విద్య ఉపాధి శిక్షణ శాఖ తెలుగు అకాడమీ డైరెక్టర్లు, సెకండరీ విద్య బోర్డు కార్యదర్శి సార్వత్రిక విద్యా పీఠం కార్యదర్శులు ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌ను ఎక్స్ అఫిషియో సభ్యులుగా నియమించింది. ఇంటర్మీడియట్ విద్యామండలి కార్యదర్శి కన్వీనర్‌గా కొనసాగు తారు. ఆంధ్ర, ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవ సాయ, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యా లయాల ఉపకులపతులు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కేజీబీవీ, రెసిడెన్షియల్ కళాశాలలు, ఆదర్శ పాఠశాల, నారాయణ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లను నామినేటెడ్ సభ్యులుగా నియమించారు.

# పదోతరగతి విద్యార్థుల 1969-1990 డేటా డిజిటలైజేషన్

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** పదో తరగతి విద్యార్థుల డేటాను 1969 నుంచి 1990 వరకు డిజిటలైజేషన్ చేసేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం రూ.1.68 కోట్లు విడుదల చేసింది. పాఠశాల విద్యాశాఖ కార్య దర్శి కోన శశిధర్ ఉ త్తర్వులు జారీ చేశారు. పదో తరగతి మార్కుల మెమోలను 2004 నుంచి 2024 వరకు డిజిలాకర్‌లో ఉంచగా వాటిని చేయలేదు. 1969 నుంచి 1990 వరకు డిజిటలైజేషన్ చేయనున్నారు.

# ఎన్ఎస్‌పి ఎడమ కాల్వ కంచల మేజర్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికైన రాటకొండ చంద్రశేఖర్



రాటకొండ చంద్రశేఖర్‌ను ప్రభుత్వ విప్ సత్కరించిన దృశ్యం

**విజయవాడ,డిసెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్ఎస్‌పీ ఎడమ కాల్వ కంచల మేజర్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఛైర్మన్ గా ఎన్టీఆక్ జిల్లా నందిగామ శివారు హనుమంతుపాలెం గ్రామానికి చెందిన రాటకొండ చంద్రశేఖర్ ను డబ్ల్యూ పి ఏ అధ్యక్షులు ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నారు ఇటీవల జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన నీటి సంఘం ఎన్నికల్లో ఏకపక్షంగా టిసి సభ్యులుగా ఎన్నికైన వారు డబ్ల్యు ఏ అధ్యక్షులను గత శనివారం సాయంత్రం మూడు గంటలకు ఎన్నుకున్నారు ఆ ఎన్నికల పరిశీలకులు శ్రీనివాసరావు వారికి నియామక పత్రాలను అందజేశారు మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ కే.బాలకృష్ణ. ఎన్నికల పరిశీలకులు వెంకట్,స్థానిక తహసీల్దార్ సురేష్ ల ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించగా డబ్ల్యూ ఏ అధ్యక్షులుగా ఎన్నికైన వారు రాటకొండ చంద్రశేఖర్ ను ఏకగ్రీవంగా కంచల మేజర్ 2 డి సీ ఛైర్మన్ గా ఎన్నుకున్నారు డీసీ ఛైర్మన్గా ఎన్నికైన రాటకొండ చంద్రశేఖర్ ను పలువురు పూలమాలలు వేసి దుశ్శాలువాల తో సత్కరించారు అనంతరం స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య టీసీ ఛైర్మన్ గా ఎన్నికైన రాటకొండ చంద్రశేఖర రావు,వైస్ ఛైర్మన్ తుమ్మల నరసింహారావు తో పాటు డబ్ల్యూ పి ఏ అధ్యక్షులుగా ఎన్నికైన వారిని ఆమె అభినందించారు ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల సుబ్బారావు,శాఖమూరి వంశీధర్,కాసర్ల లక్ష్మీనారాయణ,కత్తురోజు శ్రీనివాసచారి,20వ వార్డ్ కౌన్సిలర్ వెంకటకృష్ణ,రాట కొండ వెంకట్రావు,మంద జాన్ పీడర్,పెద్ద ఎత్తున హనుమంతుపాలెం గ్రామ ప్రజలు మరియు పట్టణానికి చెందిన ప్రముఖులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# తిరుమల సమాచారం

## ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పటిష్ట ఏర్పాట్లు

**- టిటిడి జెఇఒ గౌతమి**



**తిరుమల,డిసెంబర్ 17ప్రభాత వార్తప్రతినిధి:** ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13వతేదీ నుండి ఫిబ్రవరి 26వరకు జరగనున్న మహా కుంభమేళాలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని టిటిడి జెఇఒ గౌతమి అధికారులను ఆదేశించారు. మహాకుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయం ద్వారా ఉత్తరాది భక్తులు వేంకటేశ్వరస్వామి వైభవాన్ని సంతృప్తిగా తిలకించేలా పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మంగళవారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో జరిగిన సమావేశంలో జెఇఒ పలు అంశాలపై స్పష్టమైన ఆదేశాలిచ్చారు. అలహాబాద్‌లో 45రోజులపాటు జరిగే మహాకుంభమేళాకు దాదాపు 2.50ఎకరాల విస్తీర్ణంలో టిటిడి నుండి విస్తృత ఏర్పాట్లు చేస్తోందన్నారు. తిరుమల తరహాలో శ్రీవారి ఆలయ నమూనా, స్వామివారికి కైంకర్యాలు చేపట్టాలని, టిటిడి అధికారులు సమన్వయంతో ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చేయాలన్నారు. స్వామివారి కల్యాణోత్సవాలు, చక్రస్నానం తదితర కైంకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మహాకుంభమేళాలో ప్రధానరోజుల్లో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో భద్రత, ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకుని టిటిడికి కేటాయించిన స్థలంలో రాజీలేకుండా మరింత మెరుగైన ఏర్పాట్లుచేపట్టాలన్నారు. ఎస్వీబిసిద్వారా ప్రత్యక్షప్రసారాలు అందించాలని, టిటిడిలోని వివిధ శాఖలతో పిఆర్‌ఒ విభాగం సమన్వయం చేసుకుని విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, డిపిపి కార్యదర్శి రఘునాథ్, డిపిపి ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, విద్యుత్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒలు ఆర్.సెల్వం, శివప్రసాద్, ప్రశాంతి, గుణభూషణ్‌రెడ్డి, ఏవిఎస్ఒ సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దజీయంగార్ మఠంలో తిరుప్పావై పారాయణం



**తిరుమల, డిసెంబర్ 17ప్రభాత వార్తప్రతినిధి:** ధనుర్మాసం ఆరంభంతో తిరుమల శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పాశురాల పారాయణం మొదలైంది. గోదాదేవి తిరుప్పావై పాశురాళ్ళ ప్రవచనంతో ఆలయ అర్చకులు, జీయంగార్లు శ్రీవారిని మేల్కొలపడం ఆనవాయితీ. ధనుర్మాసం ఆరంభంతో తిరుప్పావై ప్రవచనాలు నెలరోజులు పాటు చేయనున్నారు. భక్తులందరూ పఠించేలా ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తారు.

## పెద్దజీయరుకు తిరునక్షత్ర మర్యాద



**తిరుమల,డిసెంబర్ 17ప్రభాత వార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటే శ్వరస్వామి కైంకర్యాలు, పూజాకార్య క్రమాలు పర్యవేక్షించే పెరియ కోయిల్ కెల్విఅప్పన్ శఠగోప రామా నుజ పెద్దజీయర్‌స్వామి 75వ తిరు నక్షత్రం(జన్మదినం)సందర్భంగా మంగళవారం ఆలయ సాంప్రదా యం ప్రకారం తిరునక్షత్రం మర్యాద చేపట్టారు. పెద్దజీయర్‌కు పెద్దమర్యా దలో భాగంగా రాగిమానువద్ద స్వామికి ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికి మేళతాళాల మధ్య చిన్నజీయర్‌స్వామితో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. ఇక్కడ టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ శ్రీధర్ మహద్వారం వద్ద స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజస్తంభం మొక్కారు. అనంతరం వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని,పెద్దజీయర్ మఠానికి చేరుకున్నారు. అక్కడ టిటిడి అధికారులకు పెద్దజీయర్‌స్వామి ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాష్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయపేష్కార్ రామకృష్ణ,అర్చకులు పాల్గొన్నారు.

# హాస్టళ్లలోనికి బయట ఆహారం రానివ్వొద్దు

**- బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత**



**సచివాలయం,డిసెంబర్ 17,ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా బిసి హాస్టళ్ళు,గురుకుల పాఠశాలల్లోకి బయట ఆహారాన్ని తీసుకురానివ్వొద్దని బిసి సంక్షేమ శాఖాధికారుల,హాస్టల్ సిబ్బందిని రాష్ట్ర బిసి,ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత,జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు.సత్యసాయి జిల్లా పెనుకొండ మండలం రాంపురం బిసి గురుకుల పాఠశాలకు చెందిన 13మంది బాలికలు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు.రాంపురం ప్రాథమిక వైద్యశాల్లో ప్రథమ చికిత్స అందజేసిన అనంతరం మంగళవారం ఉదయం డిశ్చార్జి చేశారు.విషయం తెలుసుకున్న మంత్రి సవిత...విద్యార్థినులతో, వైద్యులతోనూ,గురుకుల సిబ్బందతోనూ ఫోన్లో మాట్లాడారు.కలుషిత ఆహారం తీసుకోవడం వల్లే విద్యార్థినులు స్వల్ప అస్వస్థతకు గురయ్యారని మంత్రితో వైద్యులు తెలిపారు.విద్యార్థినులంతా కోలుకున్నారని,వారిని డిశ్చార్జి చేశామని వైద్యులు వెల్లడించారు.ప్రస్తుతం హాస్టల్లోనే విద్యార్థినులు విశ్రాంతి తీసుకుంటున్నాట్లు గురుకుల సిబ్బంది తెలిపారు.బాలికలను డిశ్చార్జి చేసినా హాస్టల్లోనే వైదుల్య పర్యవేక్షణలోనే ఉంచాలని,ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితి నివేదికలు ఇవ్వాలని మంత్రి ఆదేశించారు.గురుకుల పాఠశాలల మిగిలిన విద్యార్థినుల పరిస్థితిపైనా మంత్రి ఆరా తీశారు.వారంతా బాగున్నారని,ఆదివారం కావడంతోహాస్టల్ చుట్టుపక్కల ఉన్న షాపుల నుంచి కూడా ఆహార పదార్ధాలను కొనుగోలు చేసి విద్యార్థినులు తిన్నారని తెలిపారు.అటువంటి వారే అస్వస్థతకు గురయ్యారని తెలిపారు.దీనిపై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.హాస్టల్‌లోనికి బయట ఆహారం తీసుకురానివ్వొద్దని ఆదేశించారు.విద్యార్థినులను ఎట్టి పరిస్థితుల్లో హాస్టల్ నుంచి బయటకు వెళ్ళనీయొద్దని మంత్రి సవిత ఆదేశించారు.

# విద్యుత్ డైరెక్టర్ల నియామకంలో వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు: మంత్రి గొట్టిపాటి రవికుమార్

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ సంస్థల్లో డైరెక్టర్ల నియామకం పారదర్శకంగా నిర్వహిస్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. డబ్బులు ఇచ్చి పోస్టింగ్ పొందాలని ఎవరు ప్రయత్నించినా ఉపేక్షించేది లేదన్నారు. ఎవరైనా డబ్బులు తీసుకున్నట్లు తెలిసిన తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చ రించారు. ప్రతిభ ఆధారంగానే ఎంపిక ఉంటుం దని చెప్పారు. మౌఖిక పరీక్ష ద్వారా ఒక్కొక్క డైరెక్టర్ పోస్టుకు ముగ్గురి పేర్లతో ప్రతిపాదన తీసుకుని అందులో ఒకరిని నియమించ నున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎవరైనా డబ్బులు ఇచ్చినట్లు తమ దృష్టికి వస్తే మౌళిక పరీక్షకు అనర్హుడిగా ప్రకటిస్తామన్నారు. విద్యుత్ సంస్థల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం ఉన్న వారినే ప్రకటిస్తామన్నారు. విద్యుత్ సంస్థల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం ఉన్న వారినే నియమిస్తామని, ఎలాంటి అవక తవకలకు అవకాశం లేకుండా చేపడతామని పేర్కొన్నారు. విద్యుత్ సంస్థల్లో డైరెక్టర్ పోస్టుల ఎంపిక ప్రతిభ ఆధారంగానే పారదర్శకంగా నిర్వహిస్తామని విద్యుత్ సంస్థలు ఒక ప్రకటనలో తెలిపాయి. ఎవరైనా వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే ఏపీ ట్రాన్స్‌కో విజిలెన్స్ విభాగం నంబరు 94901 54179 కు సమాచారం అందించాలని సూచిం చాయి. డైరెక్టర్ల నియామకంలో జరుగుతున్న వ్యవహారంపై ఒక్కో పోస్టు రూ.2 కోట్లకు పై మాటే శీర్షికన ఈనాడులో సోమవారం ప్రచురితమైన కథనం పై విద్యుత్ సంస్థలు స్పందించాయి. డైరెక్టర్ల పోస్టుకు డబ్బులు వసూలు చేస్తున్న వారి గురించి సమాచారం ఇస్తే విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసు కుంటామని పేర్కొన్నాయి. ప్రతిభ ఆధారంగానే నియామకం ఉంటుందని, తప్పుడు ప్రచారాలు నమ్మి మోసపోవద్దని సూచించాయి.

# మళ్లీ ఇలా జరగకుండా జాగ్రత్త పడతా

**సిఎం చంద్రబాబుకు,టిడిపి కార్యకర్తలకు సారీ చెప్పిన మంత్రి పార్థసారథి**

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబుకు,టీడీపీ కార్యకర్తలకు మంత్రి కొలుసు పార్థసారథి మరోసారి క్షమాపణలు చెప్పారు. ఏలూరు జిల్లా నూజివీడులో ఆదివారం జరిగిన సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వైకాంగ్రెస్‌పార్టీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్‌తో కలిసి పాల్గొనడంపై పార్టీలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. దీంతో పార్థసారథి సీఎం చంద్రబాబుకు నిన్ననే క్షమాపణలు చెప్పారు. తాజాగా మీడియా సమావేశం నిర్వ హించి కార్యకర్తలకు సారీ చెప్పారు. చంద్రబాబు లోకేశ్ ఇచ్చిన గౌరవాన్ని మర్చిపోను. సిద్దాంతాలను దెబ్బతీసే వ్యక్తిని మాత్రం కాదు.

# జనవరిలో వైకుంఠద్వార దర్శనాలకు 23న ఆన్‌లైన్‌లో శ్రీవాణి టిక్కెట్లు, 24న ఎస్ఇడి టిక్కెట్లు విడుదల

**- ఆఫ్‌లైన్‌లోనూ తిరుపతిలో జనవరి 9న టోకెన్లు**

**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అత్యంత పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సామాన్యభక్తులు సులభంగా టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా దేశం నలుమూలల ఉన్న శ్రీవారి భక్తులు సులభంగా పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల టిక్కెట్లు అందుకునేందుకు వీలుగా ఈనెల 23వతేదీ ఉదయం 11గంటలకు శ్రీవాణి బ్రేక్‌దర్శన టిక్కెట్లు, 24వతేదీ ఉదయం 11గంటలకు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. రానున్న జనవరిలో 10వతేదీ నుండి 19వతేదీ వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తున్న విషయం విదితమే. పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశి, ద్వాదశిఘడియల్లో వైకుంఠద్వారదర్శనం ముక్తికి మార్గంగా హిందూభక్తులు భావిస్తారు. అందుకోసం టిటిడి అధికారులు కూడా భక్తులకు దర్శనాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఏర్పాట్లు, టిక్కెట్లు విడుదల విషయంపై మంగళవారం సాయంత్రం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ రానున్న జనవరి 10వతేదీ వైకుంఠ ఏకాదశి ఘడియలు రావడంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాన్ని పదిరోజుల పాటు తెరచి ఉంచి భక్తులకు మోక్షమార్గం ప్రవేశం కల్పిస్తామన్నారు. ఈ సారి కూడా తిరుమల ఆలయంలో జనవరి 10వ తేదీ నుండి 19వతేదీ వరకు వైకుంఠద్వారదర్శనం కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించిందన్నారు. ఇందుకు అవసరమైన దర్శన టిక్కెట్లను ఆన్‌లైన్,ఆఫ్‌లైన్‌లోవిడుదల చేయడానికి సిద్ధమైంది. వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఈనెల 24వతేదీ ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు 2.25లక్షలు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను రోజుకు వెయ్యిటిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.భక్తులు శ్రీవాణి ట్రస్ట్‌కు 10వేల రూపాయలు విరాళమిచ్చినా 500 రూపాయలు దర్శన టిక్కెట్లు కొనుగోలుచేయాల్సి ఉంటుంది. ఇక ఆఫ్‌లైన్‌లో తిరుపతిలోని 9కేంద్రాలలో 10 ప్రాంతాల్లో జనవరి 9వతేదీ నుండి 10రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు విడుదల చేయనున్నారు.జనవరి 10వతేదీనుండి 19వరకు ఆలయంలో ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాంగులు,వృద్ధులు, ఎన్‌ఆర్‌ఐలు దర్శనాలను రద్దుచేయడం జరిగిందని ఇఒ శ్యామలరావు వెల్లడించారు. ఆ పదిరోజులు టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతినిస్తామన్నారు.



**- ఏకాదశిన ఉదయం 4,45గటంలకు ప్రోటోకాల్ దర్శనాలు :** జనవరి 10వతేదీ శుక్రవారం కావడం, ఆ రోజు ఏడుకొండల వేంకటేశ్వర స్వామికి 3.30గంటలకు అభిషేకం నిర్వ హిస్తారు. ఈ పవిత్రమైన సేవ అనంతరం స్వామివారికి అలంకరించి ఆ తరువాత ఏకాదశిరోజు ఉదయం 4.45గంటలకు ప్రోటోకాల్ దర్శనాలు ప్రారంభమవుతాయి.

వార్త


పరిపూర్ణమైన మనసుతో కలిసి పని చేయాలన్నదే జీవితం సూచించే అంశం. మనస్సు ఏకాగ్రతతో పని చేసినప్పుడే, ఏకైక లక్ష్యం పట్ల నమో లగ్నత సిద్ధిస్తుంది.

న-విలియం జేమ్స్

# పౌష్టికాహార లోపం !

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షలకోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికీ దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల సమస్యలతో ప్రధానంగా అనారోగ్యాలతో సతమతమవుతున్నారు. శరీరానికి బలాన్ని ఇచ్చేది ఆహారమే. మెదడు చురుగ్గా ఉండాలన్నా, పనిపాటల్లో ఉత్సాహంగా పాల్గొనాలన్నా తిండిలో పోషక పదార్థాలు అవసరం మేరకు ఉండాల్సింది. పప్పుదినుసులు, కూరగాయలు, చిరుధాన్యాలు, పాలు, పెరుగు, పండ్లు, గుడ్లు, తదితరవన్నీ తగినన్ని పాళ్లలో తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారు. అదే వ్యక్తికి, తద్వారా దేశానికి మహాభాగ్యమవుతుంది. కానీ భారత్‌లో ఎంత మందికి సమతుల ఆహారం కోసం వెచ్చించగల ఆర్థిక స్తోమత ఉందనేదే ప్రశ్న. ఆరోగ్యవంతమైన, బలమైన ఉత్పాదకశక్తి కలిగిన మానవ వనరులు దేశ ప్రగతికి అత్యంత కీలకం. ఆరోగ్యదాయక జీవనాన్ని గడిపేందుకు అవసరమైన పోషక విలువలు కలిగిన తిండిగింజలను అన్ని కాలాల్లో అందుబాటులో ఉంచడమే ఆహార భద్రత అని ఐక్యరాజ్యసమితి ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఎఒ) నిర్వచించింది. ప్రపంచ జనాభాలో సుమారు నలభైరెండు శాతానికి ఆరోగ్యవంతమైన ఆహారాన్ని కొనుగోలు చేసేంత ఆర్థిక స్తోమత లేదని ఆ సంస్థ వెల్లడించింది. ఆందోళన కలిగించే విధంగా భారత్‌లో దాదాపు డెబ్బైనాలుగు శాతం మందికిపైగా ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందలేకపోతున్నారు.పదహారు శాతం ప్రజలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నట్లు కూడా ఆ నివేదిక వెల్లడించింది. ఎఫ్ఎఒ ఆహార భద్రత పోషణ2023 నివేదిక ఎన్నో ఇలాంటి చేదు నిజాలను వెలుగులోకి తీసుకువచ్చింది. అందుకోసం దేశవ్యాప్తంగా కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోతేపోయారు. ఉన్న పథకాలు ఏ మేరకు అమలు చేస్తున్నారో అర్హులైనవారిలో ఎంత మందికి అవి అందుతున్నాయో అధ్యయనం చేయడమే కాదు పటిష్టమైన పర్యవేక్షణ కూడా అవసరం ఉంది. పర్యవేక్షణాలోపం కారణంగా తల్లి,బిడ్డకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారిపడుతున్న విషయం ఎన్నోసార్లు వెలుగు చూసింది. కానీ వాటిపై గట్టి చర్యలు తీసులేకపోవడంతో మళ్లీ మళ్లీ పునరావృతం అవుతున్నాయి. పజారోగ్యంపై పంజావిసురుతున్న వ్యాధుల్లో యాభైనాలుగు శాతానికి పైగా పోషకాహార లోపం వల్లనే తలెత్తుతున్నాయని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ నిపుణులు పేర్కొంటున్నారు. సమతుల ఆహారానికి దూరమైన చిన్నారులు బరువు, ఎదుగుదల, సమస్యలను ఎదుర్కొంటున్నారు. మెదడులో చురుకుదనం తగ్గిపోయి చదువుల్లో వెనుకబడిపోతున్నారు. రోగనిరోధక శక్తి తగ్గి అనేక వ్యాధులకు లోనవుతున్నారు. అయితే దేశంలో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. 1975లోనే ఆరేళ్లలోపు పిల్లలు, తల్లులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సమీకృత శిశు అభివృద్ధి పథకాన్ని (ఐసిడీఎ) ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన,పాఠశాలల్లోమధ్యాహ్నభోజనం తదితర ఎన్నో కార్యక్రమాలు దశాబ్దాల తరబడి కొనసాగుతున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు పిల్లలకు కోడిగుడ్లు కూడా అందిస్తు న్నారు. అయినా భారత్‌లో పోషకాహార లోపం కోట్లాది మందిని పట్టిపీడిస్తున్నది. 2022లో ఆకలి సూచీలో భారత్ 121 దేశాల్లో 107వస్థానంలో ఉంది. ఈ పౌష్టికాహార లోపం కారణంగా ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళల్లో చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. జార్ఖండ్, మహారాష్ట్ర, అసొం, గుజరాత్, తదితర రాష్ట్రాల్లో ఈ సమస్య అధికంగా ఉన్నట్లు గుర్తించారు. ఇంకో వైపు పదిహేనేళ్ల బాలికల నుండి యాభైయేళ్ల వయసు ఉన్న మహిళల్లో దాదాపు యాభైఏడు శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. ఎనభైశాతానికిపైగా సూక్ష్మపోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యాన్ని అందించే కార్యక్రమం కొనసాగిస్తున్నారు. 2030నాటికి పిల్లల్లో తీవ్రమైన పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు దాదాపు మూడున్నరవేల కోట్ల రూపాయల వ్యయంతో ఒక ప్రత్యేక పథకాన్ని తీసుకురావాలని ఒడిశా ప్రభుత్వం నిర్ణయించింది. మరికొన్ని రాష్ట్రాలు కూడా ఆ కోణంలో ఆలోచించి పథకాలు ప్రవేశపెడుతున్నాయి. ఉద్దేశాలు,పథకాలు అన్నీ సక్రమంగానే ఉన్నా ఆచరణకు వచ్చేసరికి చాలా వరకు కాగితాలకే పరిమితమవుతున్నాయి. దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. వాస్తవంగా చూసినా భారత్‌లో ఆహార ధాన్యాల ఉత్పత్తులకు కొరత లేదు. రికార్డు స్థాయిలో దిగుబడులు వస్తున్నాయి. అయినా అందరికి రెండుపూటలా ఆకలి తీర్చేందుకు తిండిగింజలు అందించలేకపోతున్నారు. మరోకపక్క పాఠశాలల్లో పారిశుధ్య సౌకర్యం లాంటివి లేకపోవడం వల్ల అంటువ్యాధులకు కేంద్రాలుగా మారుతున్నాయి. ఇక సమగ్ర శిశు అభివృద్ధి కింద మాతాశిశు సంరక్షణ కోసం పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని ఏనాటి నుంచో 'కాగ్'హెచ్చరిస్తూనే ఉన్నది. ఇది పాలకులకు తెలియంది కూడా కాదు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త పథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాల్లోని లోపాలను సవరించి పర్యవేక్షణను మరింత పెంచితే కొంతమేరకైనా లక్ష్యాన్ని చేరుకోగలుగుతాం.

శారీరక సౌందర్యం ఎంత ఉన్నా హృదయ సౌందర్యం లేకపోతే అదంతా వ్యర్థమే.



వివేకానందుడు

ఏ పని అయినా తరచూ చేస్తూంటేనే ఒక అలవాటుగా మారుతుంది. ఆ అలవాటును కొనసాగిస్తే మనసులో పాతుకుపోతుంది.



ఎడ్వర్డ్

# ఇండియా కూటమి భవితవ్యం?

**దీదీ లాంటి ఫైర్ బ్రాండ్‌కి లేదా కూటమిని సమన్వయంతో ముందుకు నడిపే ఒక బలమైన నేతకి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే బిజెపిని సంఘటితంగా బలంగా ఎదుర్కోగలుగుతారు. మహారాష్ట్రలో ఇప్పటికే మహా వికాస్ ఆఘాడీ కూటమి నుండి సమాజ్‌వాది పార్టీ తప్పుకుంది. ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేస్తామని ఆప్ ప్రకటించింది. ఇక బీహార్‌లో ఆర్‌జెడి నిర్ణయం ఎలా ఉంటుందనే సందేహాల నడుమ భవిష్యత్తులో ఇండియా కూటమిలో బీటలు ఏర్పడకుండా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా వ్యూహాత్మక నిర్ణయం తీసుకోవాలి. కాబట్టి భవిష్యత్తులో బలహీన కాంగ్రెస్ ఒంటరిగా బిజెపిని ఓడించే అవకాశాలు లేవు కాబట్టికాంగ్రెస్ ముందున్న ఏకైక ప్రత్యామ్నాయం తాను బలపడుతూ ఇండియా కూటమిని బలోపేతం చేస్తూ భారతీయ జనతా పార్టీని కేంద్రంలో అధికారానికి దూరం చేయటం.**



డాక్టర్ తిరుణహరి శేషు

రెండువేల పధ్నాలుగు సంవత్సరం తరువాత భారత దేశ రాజకీయాలలో బిజెపి ఒక బలమైన పార్టీగా ఎదగటమే కాదు ఎన్నికలలో తిరుగులేని విజయాలను కూడా సాధిస్తుంది కాబట్టి 18వ లోక్ సభ ఎన్నికలకు ముందు బలమైన భారతీయ జనతాపార్టీని ఎదుర్కోవటానికి2023 లో జనతాదళ్ (యు) నేత బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ చొరవతో 28 పార్టీలతో ఇండియా కూటమి (ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్‌అలయన్స్) ఏర్పాటైంది. దేశంలో ఆయా రాష్ట్రాలలో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు, బలమైన పార్టీలు, కాంగ్రెస్ పార్టీతో జతకట్టి కూటమిగా ఏర్పడటంతో బిజెపికి జాతీయ స్థాయిలో ఒక బలమైన రాజకీయ ప్రత్యామ్నాయం ఏర్పడిందనే భావన కలిగింది. ఇండియా కూటమికి కాంగ్రెస్‌పార్టీజాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నాయకత్వ బాధ్యతలు చేపట్టిన తర్వాతకూటమి ఏర్పాటుకు చొరవచూపిన నితీష్‌కుమార్ కూటమి నుండి బయటకి వెళ్లిపోవటం కూటమికి ఆదిలోనే హంసపాదు ఎదురైంది. కానీ 18వ లోక్‌సభ ఎన్నికలలో ఇండియా కూటమిలోని పార్టీలు 230కి పైగా లోక్‌సభ స్థానాలలో గెలిచి ఒకరకంగా అంచనాలకు మించిన విజయాలనే సాధించిందని చెప్పాలి. బెంగాల్, బీహార్, ఢిల్లీ లాంటి రాష్ట్రాలలో కూటమిలోని పార్టీలు సమన్వయంతో పనిచేసి ఉంటే మరింత మెరుగైన ఫలితాలు సాధించేవారు. కానీ లోక్‌సభ ఎన్నికలలో సాధించిన మంచి విజయాల పరంపరని ఇండియా కూటమి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ వివిధ రాష్ట్రాలలో జరిగిన శాసనసభ ఎన్నికలలో కొనసాగించలేకపోవటం వలన ఇండియా కూటమిలో లుకలుకలు ప్రారంభమై దాని భవితవ్యం ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 18వ లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో వచ్చిన అనుకూలతను కొనసాగించటంలో ఇండియా కూటమి వైఫల్యం చెందింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన హర్యానా, కాశ్మీర్, మహారాష్ట్ర జార్ఖండ్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో రెండు కూటములు చెరి ఒక రెండు రాష్ట్రాలలో గెలిచినా కీలక రాష్ట్రాలైన హర్యానా, మహారాష్ట్రలో ఎన్‌డిఎ గెలుపుముందు కాశ్మీర్, జార్ఖండ్ రాష్ట్రాలలో ఇండియా కూటమి గెలుపు తేలిపోయింది. కాశ్మీర్‌లో గెలుపుకి నేషనల్ కాన్ఫరెన్స్ జార్ఖండ్‌లో గెలుపుకి జార్ఖండ్ ముక్తి మోర్చా పార్టీలు నేతృత్వం వహించాయి. ఈ రెండు రాష్ట్రాల గెలుపులో కాంగ్రెస్ పాత్ర, భాగస్వామ్యం నామ మాత్రమే. మిత్రపక్షం ఆమ్ ఆద్మీపార్టీని విస్మరించి హర్యానాలో కాంగ్రెస్ ఓటమిస్వయం కృతాపరాధమైతే, మహారాష్ట్రలో మహా వికాస్ అఘాడిని సమన్వయంతో నడిపించడంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యం స్పష్టంగా కనిపించిన నేపథ్యంలో కూటమిలోని పార్టీలకి కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తమవుతుంది. ఈ నాలుగు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎక్కడా తన మార్కు ప్రభావాన్ని చూపించలేకపోయింది.

ముఖ్యంగా మహారాష్ట్ర, హర్యానా ఎన్నికలలో బిజెపికి తిరుగులేదని మరొకసారి రుజువైతే కాంగ్రెస్‌ని రాజకీయంగా మరింత దెబ్బతీసాయనే చెప్పాలి. కాంగ్రెస్ నాయకత్వంలో బిజెపిని ఎదుర్కోలేమనే అభిప్రాయం ఇండియా కూటమిలోని పార్టీలకి కలుగుతున్న నేపథ్యంలో ఇండియా కూటమికి నాయకత్వం వహించటానికి సిద్ధంగా ఉన్నానని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటనతో కూటమిలో లుకలుకలు బయటపడ్డాయి.నాయకత్వ బాధ్యతలనుండి తప్పుకోవాలని కూటమిలోని పార్టీలు కాంగ్రెస్‌ని బలంగా డిమాండ్ చేస్తాయా నాయకత్వ బాధ్యతల నుండి తప్పుకోటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధపడుతుందా అనేది ఇండియా కూటమి భవితవ్యాన్ని తేల్చబోతుంది. కాంగ్రెస్‌తోనే సమస్య ఇండియా కూటమికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ కూటమిని సమన్వయంతో ముందుకు నడిపించటంలోనూ, ఎన్నికలను ఎదుర్కొనే బలమైన వ్యూహాలను రూపొందించటంలో వైఫల్యం చెందుతుందనే అభిప్రాయం కలుగుతుంది.



కూటమిలో పెద్ద పార్టీగా ఉండటమే నాయకత్వానికి తన అర్హతగా కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. కానీ కాంగ్రెస్ తాను బలపడుతూ కూటమిలోని భాగస్వామ్య పార్టీలకు అదనపు బలంగా మారితేనే బిజెపిని ఎదుర్కొని రాజకీయంగా బలమైన ప్రత్యామ్నాయంగా ఎదగగలుగుతుంది. గెలుపు అవకాశాలు ఉన్న మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్, హర్యానాలో కాంగ్రెస్ గెలుపు ముందు చతికిలపడటం రాజస్థాన్‌లో అధికారాన్ని కోల్పోవడం, మహారాష్ట్రలో దారుణ పరాజయం పాలు కావటం కాంగ్రెస్ బలహీనతకు అద్దం పడుతుంటే మరోకవైపు ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ నేత అఖిలేష్ యాదవ్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, డిఎంకె నాయకుడు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ వారి రాష్ట్రాలలో బిజెపికి ఎదురొడ్డి నిలిచి మంచి విజయాలను సాధిస్తున్నారు. కూటమిలో ఎదురవుతున్న సమస్యలకు కాంగ్రెస్ పార్టీ మూల కారణంగా మారుతుంది. కాంగ్రెస్ బలహీనత కూటమిపై ప్రతికూల ప్రభావం చూపెడుతుంది. కాబట్టి కాంగ్రెస్ మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్గఢ్, తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్,అస్సాం,హర్యానా రాష్ట్రాలలో బలంగా ఎదగాలి. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లలో 49లోక్‌సభ స్థానాలు ఉంటే కాంగ్రెస్ గెలిచింది కేవలం 18 లోక్‌సభ స్థానాలలో మాత్రమే. గత బీహార్ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ బలహీనత ఆర్‌జెడి ని అధికారానికి దూరం చేసింది.

కాబట్టి కాంగ్రెస్ నాయకత్వం, వ్యూహకర్తలు జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ బలోపేతంపై,లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి తీసుకపోవటంపై దృష్టి పెడితే కాంగ్రెస్ బలపడే అవకాశం ఉంటుంది.కాంగ్రెస్ ముందుగా తన ఇంటిని చక్కదిద్దుకునే క్రమంలో ఇండియా కూటమి నాయకత్వ బాధ్యతలు నుండి తప్పుకొని కూటమిలోబలమైన నేతలుగాముద్రపడ్డ మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, స్టాలిన్ లాంటి వారికి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే జాతీయ రాజకీయాలలో బిజెపికి ఇండియా కూటమి బలమైన ప్రత్యామ్నాయంగా నిలబడే అవకాశంఉంటుంది.ఇండియా కూటమికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వహిస్తుంటే కూటమి మరింత బలహీనపడే అవకాశం లేకపోలేదు. కాబట్టి నాయకత్వ బాధ్యతలు నుండి కాంగ్రెస్ తప్పుకొని మరొక పార్టీకి అవకాశం ఇస్తే ఏ కూటమిలో లేని తటస్థ పార్టీలైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, బిజెడి బిఆర్ఎస్, ఎంఐఎం లాంటి పార్టీలు కూడా కూటమిలో చేరే అవకాశాలు లేకపోలేదు.ఇండియా కూటమికి నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉన్నానని దీదీప్రకటించారు. అఖిలేష్ యాదవ్, శరత్ పవార్, లాలూ ప్రసాద్ యాదవ్ లాంటి వారు కూడా ఇండియా కూటమికి దీదీ నాయకత్వం వహిస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. అనూహ్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత విజయసాయిరెడ్డి కూడా ఇండియా కూటమికి మమతా బెనర్జీ నాయకత్వం వహిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. దీదీ దేశంలో ఏకైక మహిళా ముఖ్యమంత్రి మాత్రమే కాదు 2019 లోక్ సభ ఎన్నికలలో పశ్చిమబెంగాల్ లో బిజెపి 18 లోక్ సభ స్థానాలు గెలిచిన తర్వాత బెంగాల్‌ని చేజిక్కించుకోటానికి బిజెపి ఒకరకంగా బెంగాల్‌పై రాజకీయంగా దండయాత్ర చేస్తుందనే చెప్పాలి కానీ దీదీ బిజెపినిసమర్థవంతంగా ఎదుర్కొంటూ శాసనసభ ఎన్నికలలోనూ లోక్‌సభ ఎన్నికలలోనూ బిజెపిపై పైచేయి సాధించి బిజెపిని బలంగా ఒంటరిగా ఎదుర్కొంటున్న నాయకురాలుగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవల బెంగాల్‌లో జరిగిన ఆరు శాసనసభ స్థానాల ఉప ఎన్నికలలో కూడా ఒక్కస్థానంలో కూడా బిజెపిని గెలవనీయకుండా దీదీ తన సత్తా చాటారు. కాబట్టి దీదీ లాంటి ఫైర్ బ్రాండ్‌కి లేదా కూటమిని సమన్వయంతో ముందుకు నడిపే ఒక బలమైన నేతకి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే బిజెపిని సంఘటితంగా బలంగాఎదుర్కోగలుగుతారు. మహారాష్ట్రలో ఇప్పటికే మహా వికాస్ ఆఘాడీ కూటమి నుండి సమాజ్‌వాది పార్టీ తప్పుకుంది. ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేస్తామని ఆప్ ప్రకటించింది. ఇక బీహార్‌లో ఆర్‌జెడి నిర్ణయం ఎలా ఉంటుందనే సందేహాల నడుమ భవిష్యత్తులో ఇండియా కూటమిలో బీటలు ఏర్పడకుండా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా వ్యూహాత్మక నిర్ణయం తీసుకోవాలి. కాబట్టి భవిష్యత్తులో బలహీన కాంగ్రెస్ ఒంటరిగా బిజెపిని ఓడించే అవకాశాలు లేవు కాబట్టికాంగ్రెస్ ముందున్న ఏకైక ప్రత్యామ్నాయం తాను బలపడుతూ ఇండియా కూటమిని బలోపేతం చేస్తూ భారతీయ జనతా పార్టీని కేంద్రంలో అధికారానికి దూరం చేయటం. ●

# వలసదారుల హక్కులను పరిరక్షించాలి


రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు వివిధ కారణాల వల్ల వలస వెళ్తుంటారు. ఈ వలసలు వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికిగానీ, జీవితాన్ని కాపాడుకోవడానికి గానీ జరుగుతుంటాయి. ఇలాంటి వలసదారుల హక్కులను గుర్తించడం, వారి కష్టాలను అర్థం చేసుకోవడం, వారికి సహాయం చేయడం కోసం అంతర్జాతీయ వలస దారుల దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 18న జరుపుకుంటారు. డిసెంబర్ 18ను అంతర్జాతీయ వలసదారుల దినోత్సవంగా 2000లో ఐక్యరాజ్యసమితి ప్రధాన అసెంబ్లీ ప్రకటించింది. 1990లో ఇదే తేదీన అంతర్జాతీయ వలసదారుల హక్కుల పరిరక్షణకు సంబంధించిన కన్వెన్షన్ ఆమోదించబడింది. ఈ నేపథ్యంలో వలసదారుల హక్కులను, వారితో ఉన్న సమస్యలను చర్చించేందుకు ఈ రోజు గుర్తింపును పొందింది. తక్కువ ఉపాధి అవకాశాలు, దారిద్ర్యం వలన వేలాది మంది మెరుగైన జీవనోపాధి కోసం వలస వెళ్లాల్సివస్తుంది. వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు (ఎడతెరిపి లేని వరదలు, కరవులు, అగ్ని పాతాలు) ప్రజలను వలసలకు బలవంతం చేస్తాయి. కొంతమంది జీవితంకోసం శరణార్థులుగా వలస వెళ్తే, మరికొందరు భద్రత కోసం కొత్త ప్రాంతాలను ఆశ్రయిస్తారు. అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన విద్య, నైపుణ్యాభివృద్ధి కోసం యువత వలసలు చెయ్యటం సర్వసాధారణం. వలసదారులు వారి కృషితో అతిథి దేశాలకు ఆర్థికంగా విశేష ప్రయోజనం కలిగిస్తారు రెమిటెన్సుల రూపంలో స్వదేశాలకు పెద్ద మొత్తంలో ఆర్థిక మద్దతును అందిస్తారు. వారి సాంస్కృతిక సంపదతో కొత్త ప్రాంతాలను సుసంపన్నం చేస్తారు. సంగీతం, భాష,ఆహారపు అలవాట్లు వంటి అంశాల్లో కొత్త మార్పులను తీసుకురావడంలో వీరు కీలక పాత్రపోషిస్తారు. వలసదారులు వారిమేధస్సు, సాంకేతిక నైపుణ్యాలను అతిథి దేశాలకు అందించడంతో పాటు స్థానిక



సమాజ అభివృద్ధికి తోడ్పడతారు. వలసదారులు తరచూ వివక్షకు గురవుతుంటారు. తక్కువ వేతనాలు, నిస్సహాయ పరిస్థితు లు, చట్టపరమైన రక్షణల లోపం కారణంగా వారు తీవ్ర కష్టాలను అనుభవిస్తున్నారు. భాషా, ధార్మిక భిన్నత్వాలు వలసదారులను ఒంటరితనానికి గురి చేస్తాయి. అనేక దేశాలు వలసదారుల హక్కులను పరిగణలోకి తీసుకోవడం లేదా వారి అవసరాలను సరైన విధంగా సమర్థించడం లేదని విమర్శలు వస్తున్నాయి. కొన్నిసార్లు వలసదారులు స్థిరమైన ఉపాధి లేకుండా ఆర్థిక అనిశ్చితిలో చిక్కుకుపోతున్నారు. భారతదేశం ప్రాచీన కాలం నుండి వలసదారులను స్వీక రించే సంప్రదాయాన్ని కలిగి ఉంది. ఉపాధి కోసం కార్మిక వలస ఎక్కువగా కనిపిస్తుంది.ముఖ్యంగా గల్ఫ్ దేశాలకు వలసపోయే భారతీయుల సంఖ్య గణనీయంగా ఉంది. వీరు భారతీయ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన విదేశీ మారక ద్రవ్యాన్ని తెస్తున్నారు. తమిళ నాడు, పశ్చిమ బెంగాల్, అరుణాచలప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో వివిధప్రాంతాల నుండి వచ్చిన శరణార్థులు భారత ప్రభుత్వం ద్వారామద్దతుపొందుతున్నారు. వలసదారుల కష్టాలను సమాజం గుర్తించడం, వారిపై ఉన్న అపనమ్మకాల్ని తొలగించడం ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యం. వలసదారుల రక్షణ, హక్కులకోసం అంతర్జాతీయ స్థాయిలో పటిష్టమైన విధానాలను రూపొందించేందుకు ఇది ప్రేరణగా పని చేస్తుంది. వలసదారులు స్థానిక సమాజంలో సమగ్ర పరచబడేందుకు అవసరమైన చర్యలను ప్రోత్సహించడానికి ఈ రోజు దోహదపడుతుంది. వలసదారులు ప్రపంచ ఆర్థిక, సాంస్కృతిక, సామాజిక రంగాలకు ఎంతగానో తోడ్పడుతున్నారు.వారి కృషిని గౌరవించడం మన కర్తవ్యం. అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం ఈ అంశంపై మరింత అవగాహన కలి గించి, వారి హక్కులకు శ్రద్ధ వహించే దిశగా సమాజాన్ని ప్రోత్సహిస్తుంది. వలస దారులను అర్థం చేసుకుని, వారికి సహకరించడం ప్రపంచ సమాజంగా మన సామూహిక బాధ్యత. ●

# ప్రజావాక్కు



## ప్రజల సమస్యలు పట్టించుకోండి

గ్రామాలలో పంచాయతీ ఎన్నికల అలజడి మొదలైనది. గతంలో పెట్టుబడి పెట్టిన సర్పంచ్‌లు లబోదిబో అంటూ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వం ముందు నిరసన వ్యక్త పరుస్తున్నారు. గ్రామలలో ఎక్కడి సమస్య లు అక్కడనే ఉన్నవి. కొన్ని పంచాయతీలు కార్పొరేషన్ కల్పలని మంత్రివర్యులు కలెక్టరు నివేదిక ఇచ్చినారు. పంచాయతీ ఓటరు లిస్టు పరిశీలనా సవరణ వివరణ జరుగుతుంది, బడబాబులుపంచాయతీలో కలపోదని, బీదవాళ్లు, మధ్య తరుగతి వాళ్లు యధారాజా తథా ప్రజా అన్నచ్ఛందంగా ఉన్నారు.అట్లాగే ఎప్పుడు ఏవార్త ఎట్లావస్తదో అని ఎదురు చూస్తున్నారు.అట్లానే గ్రామాలలో స్ట్రీట్ లైట్స్ వేలగటం లేదు,రోడ్ మధ్యలోని లైట్లు కూడా వెల్గటం లెవ్వు,ఎక్కడి చెత్త అక్కడనే ఉన్నది. దోమలు, కుక్కలు, కోతుల బెడదా పెరిగింది.ప్రజలు పౌరులు ఆలోచనలో ఉన్నారు. ముందు ప్రజల సమస్యలు తీర్చండి.

-సింగు లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్

## ప్రభుత్వ ఆస్పత్రులకై కృషి జరగాలి

భారత ప్రధాని దృష్టిలో గతకాంగ్రెసుపాలనంతా రాజ్యాంగ దుర్వినియోగమైపోయిందనిమాటిమాటికి విలపించడం పరిపాటైపోయింది. పరిపాలనలో ఏ రాజకీయ పార్టీ నూటికి నూరుపాళ్లు పరిశుద్ధపాలన చేయలేదు. అందులోని మంచిని కూడా గ్రహించాలి. మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ,ఆయన మంత్రి వర్గంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్,అంబేద్కర్ మరికొందరు, అలాగే రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ రాజ్యాంగ నిర్మాణంలో ప్రధమ భాగస్వాములు.వీరెవరూ రాజ్యాంగాన్ని అవహేళన చేయడం కాని అవమాన పరచడం కానీ చేయలేదే.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## మరిన్ని అన్నాక్యాంటీన్ల ఏర్పాటు అవసరం

అన్నా క్యాంటీన్లు నగరంలో చిన్న జీతగల్లు అనేకమందికి ,హోటల్ లో ప్రస్తుత అధిక ధరలతో భోజనం చేయలేని వారికి ఎంతో ఉపయోగం. అయితే వాటిని గ్రామాలకు విస్తరింప చేయడం మంచిదేగానీ,గ్రామ ఇళ్ళల్లో ఎక్కువ సీనియర్ సిటిజన్లు ఉన్నారు. నిరుద్యోగులు వృత్తులు లేక పట్టణాల్లో బ్రతుకు శరణ్యం.నిధులు అనుకూలిస్తే నగరాల్లో మరిన్ని ఏర్పాటు చేయాలి.

- బొల్లోజు మేఘానాదాం, విశాఖపట్నం

## తీసికట్టుగా మారుతున్న భద్రతా ప్రమాణాలు

ఈ మధ్య కాలంలో అనేక పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు నానాటికీ తీసికట్టుగా మారుతున్నాయి.మృతదేహాలను పోసుమార్టంకితరలించడం, క్షతగాత్రుల్ని ఆస్పత్రులకు పంపించడం, మృతుల కుటుంబాలకుపరిహారం ప్రకటించడంతో తమ బాధ్యత తీరిపోయిందని ప్రభుత్వాలు భావించినంతకాలం ఇటువంటి దురదృష్టకర ఘటనలు జరుగుతునే వుంటాయి. కార్మికులకు గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న యాజమాన్యాలు ప్రమాదం జరిగాక మృతుల కుటుంబాలను, క్షతగాత్రులనుఆదుకోవడానికి కూడా ముందుకు రావడం లేదు. పరిశ్రమల్లో విధులకు వెళ్లిన కార్మికులు క్షేమంగా ఇల్లు చేరడం కష్టంగా మారింది.ముఖ్యంగా పలురసాయన పరిశ్రమల్లో కనీస రక్షణ చర్యలులేకపోవడం, నైపుణ్యంగల కార్మికులను తీసుకోకపోవడం అధిక ప్రమాదాలకు కారణంగా చెప్పొచ్చు.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## సమ ప్రాధాన్యత ఇవ్వాలి

నేడు సమాజంలో మంచికి స్పందన కరవు అయ్యింది. చెడుకు ఆకర్షణ ఆదరణ ఎక్కువయింది. మంచి చేసిన వారికి గుర్తింపు రాదు. మంచి వార్తలకు ప్రచారం రాదు. కేవలం రాజకీయ సినీమా వాళ్ల విషయంలో ఉన్న ఆరాటం మరి ఇతరుల పట్ల ఉండదు. సినిమా వాళ్లజీవితంలో ఎంజరిగినాఅదో పెద్ద సెన్సేషన్.ఒక క్రీడాకారుడు ఎంతో గొప్పవిజయం సాధించినా దానికి పెద్ద గుర్తింపు ఇవ్వరు.ఒక ప్రముఖ సంగీత విద్వాంసుడు మరణించినా పేరుకు స్పందనతప్ప.ఇటీవల చెస్‌యువ క్రీడాకారుడు గుకేష్ పెద్ద ఎత్తున విజయం సాధించాడు. కానీ అతని పట్ల మీడియా అంత పెద్ద ప్రచారం చేయలేదు.అలాగే ఇటీవల కన్నుమూసిన ప్రముఖ తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ పట్ల మీడియా చిన్న చూపుచూసింది.

- శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## భారీ జరిమానాలు విధించాలి

రాష్ట్రంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుబడుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. కేసులు నమోదు చేస్తున్నారు. అయితే అందువలన అక్రమ తరలింపు ఆగే పరిస్థితిలేదు. అలాగే పట్టుబడిన బియ్యం కాలం గడిచే కొద్దీ పురుగుపట్టి ఎందుకూ పనికిరాని ప్రమాదంఉంది. అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టి,పట్టుబడిన బియ్యాన్నివేలం వేయాలి. అక్రమాలకు పాల్పడిన వారికి భారీ జరిమానాలు విధించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అపర కుబేరుల సంపద అందరిదా?

డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

ఆర్థిక అభివృద్ధి అనేది అందరిదీగా ఉండాలని, మానవ అభివృద్ధిగా ఉండాలని మహాత్మాగాంధీజీ అభిప్రాయం. నేడు ప్రపంచ దేశాలలో జరుగుతున్న అభివృద్ధి కొందరిదిగానే ఉంటూ ఆయా దేశాలలో ఉన్న వనరులనుఅప్పనంగా పాలకుల నుంచి పెట్టుబడిదారులు పొందుతూ మిలియనీర్లు బిలియనీర్లుగా మారుతూ అరకొర ఉద్యోగావకాశాలు కల్పించుతూ అశేష ప్రజానీకాన్ని పేదరికంలో ఉంచుతూ జరిగే వృద్ధి ప్రక్రియ ఎవరికి ఉపయోగమో పాలకులుగమనించాలి. మన దేశంలో 2023-24లో ఎకనామిక్ సర్వే నివేదిక ప్రకారం మనం 78.5 లక్షల ఉద్యోగాలు వ్యవసాయేతర రంగాలలో ప్రతి సంవత్సరం 2030 వరకు కల్పించాల్సి ఉంటుంది. ఈ మేరకు ఉద్యోగ కల్పన మన అపర కుబేరులు కల్పించగలరా? భారత్‌లో కుబేరుల సంపద ట్రిలియన్ డాలర్లకు చేరింది. కుబేరుల సంపద అంతా దేశానికి చెందిన సంపదగా భావించాలా? వీరి సంపద ప్రజల ఆస్తిగా భావించి సంతోషించాలనే ఆలోచన కలగడం సహజం. ప్రపంచంలో బిలియనీర్ల సంపద అంతా వారి వారి వ్యక్తిగత సంపద అయినప్పుడు అది దేశ ప్రజల ఆస్తిగా ఎలా భావించగలం. వివిధ వ్యాపారాల ద్వారా, సంస్థల ద్వారా ప్రపంచ కుబేరులు కొంత మేరకు ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలకు ఊతమిస్తున్నట్టుగా చెప్పలేం. అపర కుబేరులు సంపదంతా న్యాయబద్ధమైన సంపదగా కూడా ప్రజలు భావించడం లేదు.అవినీతి వలన సంపాదించిన ధనమంతా ప్రపంచ ఆర్థికవ్యవస్థలను బలోపేతం చేయగలవా? భారత దేశంలో కూడా బిలియనీర్లసంఖ్య 334చేరింది. వీరిమొత్తం సంపద 1.1 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రపంచ బ్యాంకు ప్రకారం ప్రభుత్వఆస్తులను ప్రైవేట్ పరం చేయడం అవినీతి అవుతుంది. ధనికుల నుంచి వచ్చే పన్నులను తగ్గించి వారికి రాయితీలిస్తే ప్రభుత్వ ఆదాయం తగ్గి ప్రజా సేవలో తగ్గేదిగా చేయడం కూడా అవినీతి. ఆర్థికాభివృద్ధిలో నిరుపేదల మమేకం కాలేకపోవడం వలన వనరులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం వలన ఆదాయ అసమానతలు పెరిగి పేదలు నిరుపేదలుగా మారుతున్న ముఖచిత్రమే అవినీతి. ఇక్కడ అవినీతిలో ఇచ్చేవాడు తీసుకునేవాడు ఇద్దరూ బాగుపడుతున్నారు చెడిపోయేది పేదోడే.ఈ దోపిడీ ఆర్థిక అభివృద్ధికి పెద్ద అవరోధంగా ఉన్నది. ప్రజలందరికీ ఆ వృద్ధిఫలాలు అందవు.ముఖ్యంగా పెట్టుబడుల విషయంలో అవినీతి ఒక అవరోధంగా ఉంది. ఉత్పత్తి కార్యక్రమాలు తగ్గిపోతున్నాయి. ధనవంతులు రాజకీయాలు నిర్ణయించడమే కాకుండా బ్యాంకులను నియంత్రించడం ఉత్పత్తి కార్యక్రమాలను నియంత్రించడం వలన డెమోక్రసీ ప్లూటోగ్రఫీగా మారి ప్రజలను నిరుపేదలుగా ఉంచుతున్నారు. అవినీతి అంటే అధికారంలో నిజాయితీ లేనితనం.అవినీతి అవగాహన సూచిక 2021లో 180 దేశాలను మన దేశం 85వ స్థానంలో ఉందంటే ఆశ్చర్యమేస్తుంది.దీనివల్ల ప్రజల ఆర్థిక అభివృద్ధి పనులలో మమేకం కాలేక ఉచితాల కోసం ఎగబడుతున్నారు.అవినీతికి పేదరికానికి అవినాభావ సంబంధం ఉందని ఆర్థిక నిపుణుల అభిప్రాయం. ఆర్థిక అభివృద్ధిజరిగి పేదరికం తొలగిపోయే సమయంలో అవినీతి అడ్డంగా ఉండడంతో వృద్ధి ఫలాలు పేదలకు అందకుండా పోతున్నాయి. ప్రజల సొమ్ము అవినీతి సొమ్ముగా మారిపోతున్నది. ఈ అక్రమ సంపాదనతో ఆదాయ అసమానతలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అభివృద్ధి మార్గాలు మూసుకుపోతున్నాయి. వనరుల ఉపయోగంలో అసమర్థత ఏర్పడుతుంది. నైపుణ్యం తగ్గి మార్కెట్లో నిర్వీర్యం అవుతున్నాయి. ఫలితంగా జాతీయ ఆర్థిక అభివృద్ధికి ముప్పు ఏర్పడుతున్నది. పన్ను ఎగవేతల వలన లక్షల కోట్లు ధనికులు స్వాహా చేస్తున్నారు. ప్రాజెక్టులు నిర్మాణం జాప్యం వలన కోట్లాది కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టంజరుగుతున్నది. విద్యుత్ శక్తిరంగంలో 50శాతం ఆదాయం అవినీతిలో రాకుండా పోతున్నది.మనదేశంలో ప్రజలకు అందవలసిన సదుపాయాల శాతం అవినీతి రూపేణా దోచబడుతున్నాయని ప్రపంచ బ్యాంకు అంచనా.అవినీతికి పేదరికానికి అవినాభావ సంబంధం ఉన్నదని,అందువలన యువత అక్రమ మార్గాలే మంచివిగా భావించి డబ్బుసంపాదన చేయబడి చేయరాని పనులు చేస్తూ సమాజాన్ని అధోగతి పాలు చేస్తున్నారు. మినిస్టర్స్ బ్యూరోక్రాట్స్ అనేక స్కాముల్లో ఇరుక్కుని వేలకోట్ల ప్రజాధనాన్ని వనరులను చేజిక్కించుకొని రాత్రికిరాత్రే కుబేరుల జాబితాలో చేరుతున్నారు. నూతన ఆర్థిక విధానాలు 1991లో చేపట్టిన తర్వాత ఈ ప్రక్రియ వేగవంతం పుంజుకుంది. సంక్షేమ రాజ్యస్థాపన లక్ష్యాన్ని విరుద్ధంగా దేశపాలకులు 1991లో ఆర్థికసంస్కరణ పత్రాలపై సంతకాలు చేయడం వలన విదేశీ పెట్టుబడులు ప్రత్యక్షంగా దేశంలోకి ప్రవేశించాయి. ఫలితంగా 1995లో ఇద్దరే ఇద్దరు బిలియనీర్లు దేశంలో ఉండగా నేడు 334పెరిగారు. 1991లో కేవలం ఒకే ఒకశాతం ప్రపంచ జీడీపీలో మన వాటా ఉండగా నేడు నాలుగో లేదా ఐదు శాతానికి పెరిగింది. ఈ పెరిగిన జీడీపీ ఎవరి జేబులోకి పోతుంది. ప్రపంచపేదల్లో 1/4వంతు పేదలు మనదేశంలోనే ఉన్నారు అవినీతిపరమైన భారతీయులు కొందరి సిస్ బ్యాంకులో డబ్బు దాచుకున్నారని 2015-16లో ఆ బ్యాంక్ అధికారులు ఒప్పుకోవడం జరిగింది. ప్రతి రూపా యిని వెనక్కి తెస్తామని ఆనాడు అన్నారు. ఇది తెచ్చి దేశాభివృద్ధికి ఉపయోగించి ఉంటే, అభివృద్ధి రీత్యా మన దేశం ఎంతో అభివృద్ధి ఉండేది. ●

# రేషన్ బియ్యం అక్రమ రవాణ చేస్తే పీడీ యాక్టు అమలు చేస్తాం

## మంత్రి నాదెండ్ల మనోహర్

**తెనాలి, డిసెంబర్ 17 (ప్రభాతవార్త) :** మచిలీపట్నం జెఎస్ గిడ్డంగి ద్వారా వెలుగుచూసిన అవినీతిలో, భాగస్వాములను వదిలి పెట్టబోమని శాఖాపరమైన విచారణ మేరకు, రేషన్ బియ్యం అక్రమార్కులపై పిడి చట్టం ప్రయోగిస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



రేషన్ బియ్యం అక్రమార్కుల గుట్టువిప్పారు. మంగళవారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చాలా నిజాయితీగా పరిపాలన దక్షతను చాటుకుంటూ ముందుకు వెళుతుందని అన్నారు. ఈ క్రమంలో గత ప్రభుత్వంలోని అరాచక, అవినీతి విధానాలు పుంకాలు, పుంకాలుగా వెలుగు చూస్తున్నాయని చెప్పారు. తమ శాఖాపరంగా వేర్ హౌస్ మేనేజ్‌మెంట్ కోసం కొత్త సాప్టువేర్ తీసుకు వచ్చామన్నారు. రాష్ట్రంలోని 104గిడ్డంగులలో నిల్వ చేసిన బియ్యం, ప్రభుత్వం రేషన్ షాపులకు, ఐసిడిఎస్‌కు హాస్టల్స్‌కు నెల వారీగా సరఫరా చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో కొత్త సాప్టువేర్‌లో, బియ్యం నిల్వల వివరాలు ఎంటర్ చేసేందుకు శాఖాపరంగా అధికారులతో ఆయా గిడ్డంగుల లోని, బియ్యం తనిఖీ చేపట్టామన్నారు. తాజాగా మచిలీపట్నం జెఆర్ గిడ్డంగిలో బియ్యం తగ్గిన బియ్యం బస్తాలకు ప్రభుత్వానికి 1.7కోట్లు డిడి తీసి ఆ డబ్బు చెల్లించడం ద్వారా బయట పడాలనుకోవడంలో అర్థం లేదన్నారు. తమ శాఖాపరమైన వాస్తవ లెక్కల ప్రకారం 4840 బస్తాల బియ్యం, ఆగిడ్డంగిలో మాయమైనట్లు నిర్ధారించామని మంత్రి మనోహర్ వివరించారు. గత ప్రభుత్వంలో ఆ ప్రజాప్రతినిధి ఈ విధంగా ప్రజల సొమ్ము దోచుకున్నారని, ఎవరు ప్రశ్నించరనే ధైర్యంతో ఇంతటి దోపిడికి పాల్పడిన ఆ మాజీ ప్రతినిధిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. బియ్యం అక్రమార్కులకు పిడి యాక్టు తప్పదన్నారు.

# పెన్షనర్ల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి

## -ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన

**వినుకొండ,డిసెంబర్16,ప్రభాతవార్త:** స్థానిక నర్సరావుపేట రోడ్డు నందు గల విశ్రాంత ఉద్యోగుల భవనం నందు ఆల్ ఇండియా పెన్షనర్ల దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెనలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెనలను శాలువా, పూలమాలలతో



ఘనంగా సత్కరించి, సన్మానించారు. గత వైకాపా పాలనలో పెన్షనర్లు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని ప్రస్తుతం కూటమి పాలనలో అటువంటి సమస్యలు లేవని పెన్షనర్ల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు.

# ఆస్థి కోసం తోడబుట్టిన వారిని కడతేర్చిన మహిళ

**నరసరావుపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త :** తండ్రి నుండి వచ్చే ఆస్థి, ఉద్యోగం కోసం తొడబుట్టిన వారిని తలపాల కృష్ణవేణి అంతంచేసిందని పోలీస్‌లు తెలిపారు. పల్నాడు జిల్లాలో సంచలనం సృష్టించిన అన్నదమ్ముల హత్యాల మిస్టరీని పోలీస్‌లు చేధించారు.




విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపుతున్న పోలీస్ అధికారులు

నకరికల్లు పోలిస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిఐ ఎంవి సుబ్బారావుతో కలిసి విలేకరులకు వివరాలు తెలిపారు. నిందితురాలి తండ్రి పాల్‌రాజు ప్రభుత్వ టీచర్‌గా విధులు నిర్వహించి కన్నుమూసారు. ఆయనకు వచ్చిన రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, ఉన్న ఆస్థిగురించి కృష్ణవేణికి అన్నదమ్ములతో గత కొన్నేళ్లుగా వివాదాలు నడుస్తున్నాయి. అన్న తలపల గోపికృష్ణను మద్యం తాపి ప్రియుడు దానయ్య, సుఫారి ఇచ్చిన ఇద్దరు యువకులతో కలిసి చున్నీతో ఊరివేసి హత్యాచేసారు. అదే విధంగా తమ్ముడు దుర్గి రామకృష్ణను ప్రియుని సహాయంతో గొంతుకు వైరు బిగించి హతమర్చారు. ఇరువురి మృతదేహాలను గుంటూరు, గోరంట్ల కాలువలలో విసిరివేసారు. తర్వాత నేరుగా నిందితురాలు కృష్ణవేణి పోలీస్‌స్టేషన్‌లో లొంగి పోయింది. పోలీస్‌లకు హత్యాల సమాచారం ఇచ్చి హత్యా చేసిన విధానం ఆమె పోలీస్‌లకు తెలిపింది. విచారణ చేపట్టిన పోలీస్‌లు మృతదేహాలను కాలువ నుండి వెలికి తీసారు. నిందితులను కోర్టులో హాజరు పరుస్తున్నట్లు సిఐ ఎంవి సుబ్బారావు,ఎస్ఐ సురేష్‌లు తెలిపారు.

# సోలో ఎగ్జిబిషన్‌లో ఆకట్టుకున్న కళాకృతులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబర్ 17,ప్రభాతవార్త :** వర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో సోలో ఎగ్జిబిషన్ మంగళవారం ప్రారంభమైంది. ఈ ఎగ్జిబిషన్ ను ఇన్‌చార్జ్ ఆచార్య కె.గంగాధరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సోలో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్న విద్యార్థి కె.రామును అభినందించారు. విద్యార్థులోని నైపుణ్యాలు ఇలాంటి ప్రదర్శనల



ద్వారా బహిర్గతం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా కళా నైపుణ్యాలు, సృజనాత్మకత నిరంతరం విద్యార్థులు అవగాహన చేసుకుంటే ఉన్నతులుగా రాణిస్తారని పేర్కొన్నారు. రాము రూపొందించిన 20కళాకృతులు విశేషంగా ఆకట్టుకుంటున్నాయని అన్నారు. ఇలాంటి కళాకృతులు ఇంటీరియర్ డెకరేషన్ కు దోహదపడతాయన తద్వారా ఉపాది రంగాల్లో రాణించవచ్చని పేర్కొన్నారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా చిత్రాలను రూపొందించాలని పేర్కొన్నాడు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు కె.రాము మాట్లాడుతూ ఈ ప్రదర్శన మూడు రోజులు నిర్వహిస్తున్నామని విద్యార్థులు, అధ్యాపకులు ప్రదర్శనను సందర్శించి ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో ఫైన్ ఆర్ట్స్ విభాగాధ్యాపకులు అసిస్టెంట్ కోఆర్డినేటర్ బి.శేఖర్‌బాబు,పి.శ్రీనివాస్,పి.దేవకాంత్,సిఎస్ఆర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

## - రీజినల్ విజిలెన్స్‌ఎస్పీ సూర్యశ్రావణ్‌కుమార్

**కొల్లిపర,డిసెంబరు 17 ప్రభాతవార్త:** ఇసుకరీచ్‌లలో ప్రభుత్వనిబంధనలు తప్పనిసరిగా పాటించాలని రీజినల్ విజిలెన్స్‌ఎస్పీ సూర్యశ్రావణ్‌కుమార్ అన్నారు. మంగళవారం



మండల పరిధిలోని మున్నంగి ఇసుకరీచ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. కృష్ణానదిలో ఇసుక తవ్వకాలు..లోడింగ్ చార్జీలపై ఆరతీసారు. ఈ సందర్భంగా రీజినల్ విజిలెన్స్ ఎస్పీ సూర్యశ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ వాహనాలకు ఇసుక నింపే విషయంలో అధిక వసూళ్ళు పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుకరీచ్ తనిఖీ చేసిన వారిలో విజిలెన్స్ సిఐలు కొమ్మాలపాటి చంద్రశేఖర్,పి.శివాజీ,మైనింగ్ అధికారి కావ్య తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు వార్త



# కేంద్ర సాయంతో ప్రతిష్టాత్మక ఎయిమ్స్‌కు పునాది

- -మౌలిక వసతులతో 2019లోనే సేవలు తెచ్చాం
- -రూ.10కే అందరికి నాణ్యమైన వైద్యం
- -టెక్నాలజీ సాయంతో వైద్యరంగంలో విప్లవం
- -ఎయిమ్స్‌కు మరో 10ఎకరాల భూమి కేటాయిస్తాం.
- -ఎయిమ్స్ స్నాతకోత్సవంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

**గుంటూరు కలెక్టరేట్,డిసెంబర్ 17,ప్రభాతవార్త :** మెడికల్ సైన్స్‌లో టెక్నాలజీని వినియోగించడం ద్వారా వైద్యరంగంలో అద్భుతాలు సాధించవచ్చని,టెక్నాలజీ ద్వారా రోగుల చెంతకే వైద్యసేవలు అందిచడం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మెడికల్ సైన్స్ ఇప్పుడు మెడ్‌టెక్ సైన్స్ అయ్యిందన్నారు. డీప్‌టెక్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానం పై వైద్య విద్యార్థులు పట్టు సాధించాలని,రోగుల తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప ఆస్పత్రులకు రాకుండా వైద్య చికిత్స అందించేలా వైద్యరంగాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దాలని చెప్పారు. మంగళవారం మంగళగిరి ఎయిమ్స్‌లో జరిగిన మొదటి స్నాతకోత్సవానికి హాజరైన ముఖ్యమంత్రి...ఈ కార్యక్రమానికి హాజరుకావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్నాతకోత్సవానికి హాజరైన వైద్య విద్యార్థులు అందరికి ముందుగా అభినందనలు తెలిపారు.

**రాష్ట్రపతి ముర్ము అందరికీ స్ఫూర్తి :** ఒడిశాలోని ఒక మారుమూల గ్రామంలోని గిరిజన కుటుంబం నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వచ్చారని,రాష్ట్రపతి స్థాయి వరకు ఎదగడం అందరికీ స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి కొనియాడారు. ఉపాధ్యాయినిగా ప్రస్థానాన్ని మొదలుపెట్టిన ఆమె ప్రొఫెసర్‌గా,జూనియర్ అసిస్టెంట్‌గా,కౌన్సిలర్‌గా,చైర్‌పర్సన్‌గా,ఎమ్మెల్యేగా,రాష్ట్రమంత్రిగా,గవర్నర్‌గా ఇలా పలు బాధ్యతలు నిర్వర్తించారని దేశానికి ప్రధమ పౌరురాలు అయ్యారని...అంతే పట్టుదలగా కష్టపడితే ఎవరైనా ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని రాష్ట్రపతి నిరూపించారని ముఖ్యమంత్రి అన్నారు.

**ఎయిమ్స్‌కు సంపూర్ణ సహకారం :** మంగళగిరి ఎయిమ్స్‌కు దేశంలో మరే ఎయిమ్స్‌కు లేనట్టుగా 183ఎకరాల భూమి. ఇచ్చామని, అదికూడా అత్యుత్తమ ప్రాంతాన్ని ఎంపికచేసి కేటాయించామని ముఖ్యమంత్రి చెప్పారు. భవిష్యత్ అవసరాల కోసం మరింత భూమిని ఇవ్వాల్సిందిగా ఇటీవల ఎయిమ్స్ అధికార వర్గాలు తనను కోరాయని,త్వరలోనే మరో 10ఎకరాలు ఎయిమ్స్ కు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. 2018లో తమ ప్రభుత్వ హాయాంలోనే ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేశామని, 960బెడ్లతో రూ.1618కోట్లతో దీన్ని నిర్మించారని...9ఏళ్ళలో గుర్తింపు



తెచ్చుకోవడం ఆనందదాయమని చెప్పారు. ఎయిమ్స్‌కు అప్రోచ్ రోడ్లు,జాతీయ రహదారితో అనుసంధానించడం,విద్యుత్,నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలు రాష్ట్రప్రభుత్వం కల్పించిందని,భవిష్యత్‌లో మరింతగా సహాయ సహకారాలు అందించేందుకు సిద్దంగా ఉన్నామని ముఖ్యమంత్రి అన్నారు.

ఎయిమ్స్‌లో రూ.10కే రోగులకు వైద్యసేవలు అందించడాన్ని ఆయన అభినందించారు. మంగళగిరి ఎయిమ్స్ ప్రస్తుతం ర్యాంకింగ్‌లో దేశంలో 8వ స్థానంలో ఉందని,త్వరలోనే మొదటి స్థానంలో ఉండాలనేది తన ఆకాంక్ష అని చెప్పారు.

**కేంద్రం ఎంతో అండగా ఉంది:**

ఎయిమ్స్, ఐఐటి, ఐఐఎం, గిరిజన విశ్వవిద్యాలయం, సెంట్రల్ యూనివర్సిటీ సహా పలు కేంద్ర విద్యాసంస్థలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోడికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి నగరాన్ని వచ్చే మూడేళ్ళలో దాదాపు రూ.50వేల కోట్లు ఖర్చుచేసి అత్యద్భుతంగా నిర్మిస్తామని చెప్పారు. ఎయిమ్స్ స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరవడానికి ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలసి గన్నవరం విమానాశ్రమంలో స్వాగతం పలికారు.







మంగళగిరి లోని ఎయిమ్స్ ప్రథమ స్నాతకోత్సవంలో పాల్గొన్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్,రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ .



మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి మొదటి వార్షికోత్సవంలో పాల్గొనేందరుకు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు మంత్రి నారా లోకేష్ శాలువాను,వెంకటేశ్వరస్వామి జ్ఞాపికను అందజేస్తున్న చిత్రం

# శానిటేషన్ తీరుపై మంత్రి మనోహర్ ఆగ్రహం

**తెనాలి, డిసెంబర్ 17 (ప్రభాతవార్త) :** పురపాలక సంఘ శానిటేషన్ విభాగం పనితీరు ఎంత సొంపుగా ఉందో మంత్రి నాదెండ్ల మనోహర్‌కు అడుగడుగునా దర్శనమిచ్చిన అపరిశుభ్రతా దృశ్యాలే నిదర్శనం, దీంతో మంత్రి మనోహర్ ఒక్కింత అసహనం వ్యక్తం చేస్తూ శానిటేషన్ సిబ్బంది పనితీరు



పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ బోస్ రోడ్డులోని, ట్రాఫిక్ నియంత్రణ దిశగా, రోడ్డు విస్తరణ పనులను నిర్వహిస్తున్న క్రమంలో మంగళవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ బోస్‌రోడ్డులో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను స్వయంగా పరిశీలించారు. ఈ క్రమంలో బోస్‌రోడ్డు పారిశుద్ద్య, పనితీరుపై మంత్రి నాదెండ్ల మనోహర్ ఒక్కింత అసహనం వ్యక్తం చేశారు. అడుగడుగునా పారిశుద్ధ్య వ్యర్థాలు, కుప్పలు కుప్పలుగా ఉండడం, సైడుకాలువల్లో చెత్త పేరుకు పోవడం చూసి, శానిటేషన్ విభాగం పనితీరు పట్ల మంత్రి మనోహర్ అసహనం వ్యక్తం చేశారు. ప్రతిరోజు ఉదయం వీధుల్లోకి రాగానే వ్యాపార కూడళ్ళను శుభ్రం చేయాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. అదే విధంగా రోడ్డు విస్తరణ పనుల తీరును కూడా సునిశితంగా పరిశీలించారు. వర్షపు నీరు ఎప్పటికప్పుడు, సైడ్ కాలవల్లోకి వెళ్ళే విధంగా రోడ్డు విస్తరణ పనులు జరగాలని, పురపాలక సంఘ ఇంజనీరింగ్ విభాగానికి సూచించారు. కొన్ని చోట్ల పనులు అపరిష్కృతంగా ఉండడం పట్ల అధికారులను వివరణ కోరారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులకు రూ.40లక్షలు నిధులు వెచ్చిస్తున్నామని, 600మీటర్ల మేర విస్తరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. వర్షాల సీజనల్లో బోస్ రోడ్డు వర్షపు నీటితో, మురుగు నీటితో తటకాన్ని తలపించేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సైడ్ కాలువల్లో పూడికతీత పనులను ఓ నిర్దిష్ట ప్రణాళికతో చేపట్టామన్నారు. భవిష్యత్తులో వర్షపు నీరు రోడ్డుపై నిలిచే అవకాశం లేకుండా రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మంత్రి మనోహర్ వెంట వివిధ విభాగాల అధికారులు, పార్టీ నాయకులు ఉన్నారు.

# జమిలీకి తెదేపా మద్దతు

-వికసిత్ భారత్‌లో భాగస్వామ్యమే లక్ష్యం -ఎన్నికల ఖర్చు తగ్గే అవకాశం -గ్రామీణాభివృద్ధి,కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని

**గుంటూరు క్రైమ్,డిసెంబర్ 17,ప్రభాతవార్త :** వన్ నేషన్ – వన్ ఎలక్షన్‌కు సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి



డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. వికసిత్ భారత్ 2047 ద్వారా దేశ నిర్మాణానికి చేపట్టిన కార్యక్రమాలకు టిడిపి కట్టుబడి ఉందని తెలిపారు. దేశ సమాఖ్య స్ఫూర్తి,పురోగతి,అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు వికసిత్ ఆంధ్ర 2047ను అనుసంధానం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

**-అనేక ప్రయోజనాలు**

వన్ నేషన్ వన్ ఎలక్షన్ ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు. 2019లోక్‌సభ ఎన్నికలకు సుమారు రూ.6వేల కోట్లు 2024లో రూ.10వేల కోట్లు ఎన్నికల కమిషన్ ఖర్చు చేసినట్లు ముసాయిదా ఉందని వివరించారు. రెండు ఎన్నికలను ఒకేసారి నిర్వహిస్తే ఖర్చులు 40శాతం తగ్గే అవకాశం ఉందని,దీంతోపాటు 7శాతం వరకు ఓటింగ్ పెరుగుతుందని తెలిపారు.

**-ఖర్చులు విధులు**

దేశంలో రాజకీయ పార్టీలకు లక్ష కోట్లకుపైగా ఎన్నికల ఖర్చుఅవుతుందని,ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం ద్వారా ఈ ఖర్చు కూడా తగ్గుతుందని వివరించారు. గత ఆరు నెలల్లో రాష్ట్రస్థాయిలో మూడు ఎన్నికలు జరిగాయని,ఈ కారణంగా అధికార యంత్రాంగం రెగ్యులర్ విధులకు ఆటంకం కలుగుతుందని వివరించారు. విడతల వారీగా ఎన్నికలను నిర్వహించడం ద్వారా ఆ ప్రభావం దేశవ్యాప్తంగా ఉంటుందని పెమ్మసాని తెలిపారు.

# పరీక్షల తీరును పరిశీలించిన డిఈఓ



**గుంటూరు విద్య,డిసెంబర్ 17,ప్రభాతవార్త :** జిల్లా విద్యాశాఖాధికారి పి.వి.రేణుక,నగరంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల,చౌత్రా గుంటూరు,ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల చౌత్రా,గుంటూరులో జరుగుతున్న ఎస్ఎ-1 పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎండి ఖాశీం,ఉపాధ్యాయులకు 10వ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచాలని,10వ తరగతి విద్యార్థులను గ్రేడ్లుగా విభజించి విద్యార్థులను,ఉపాధ్యాయులు దత్తత తీసుకోవాలని రేటింగ్ శాతం పెంచేవిధంగా కృషిచేయాలని సూచించారు. అదే విధంగా ప్రాధమిక పాఠశాల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలను పెంచుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి రేణుక తెలియజేశారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, TELANGANA STATE, AT: AMANGAL.
O.S. No. 188 OF 2024
BETWEEN:
**Nedunuru Balamani** W/o China Mallaiah, aged about 39 years, Caste: SC - Madiga, Occ: Agriculture, R/o H.No. 8-22, Chukkapoor, Talakondapally Mandal, Chennaram Village, Ranga Reddy District - 509 321. ...Plaintiff.
AND
**1. Mr. Parepalli Naga Venkata Sai Sunil** S/o Parepalli China Venkata Subba Rao, Aged about 26 years, Occ: Software Engineer, R/o 10-395/2, Ali Fancy Lane, Narayana Puram, Dachepalli, 10 ward, Nadikudi, Guntur District, Andhra Pradesh - 522 414. ...Defendant No.20.
To,
TO WHOMSOEVER IT MAY CONCERN
NOTICE
Whereas the Plaintiff has filed the above suit seeking a perpetual injunction and consequential declaration to nullify and void the sale deeds against the defendants, pertaining to the Plaintiff's agricultural land bearing Survey No. 39, measuring 3 acres and 24 guntas, situated at Chennaram Village, Talakondapally Mandal, Ranga Reddy District, Telangana State.
Take Notice: To Whomsoever It May Concern, including any person(s) or legal heirs of Defendant No. 20, you are hereby informed to appear before the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District, Telangana State, at Amangal on **27th January 2025 at 10:30 A.M.** for necessary steps in the matter pending before the Hon'ble Court, failing which exparte orders may be passed as per the law.
(By Order dt. 09-12-2024 of the Hon'ble JCJ Court Amangal in I.A No. 1058/2024 in O.S. 188/2024)
**Sd/- NENAVATH HANUMAN NAIK**
Advocate
Saroornagar, Hyderabad.
Cell No. +91 9000517133.

# ప్రతిరైతుకు సాగునీరు అందించాలి

## ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**కారంపూడి, డిసెంబరు 17 ప్రభాతవార్త:** రైతుల భూములకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి రైతుల అభివృద్ధికి తెదేపా కృషి



చేస్తుందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం కారంపూడిలో డిస్ట్రిబ్యూటర్ కమిటీల ఎన్నికల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నెల 14న కారంపూడి సబ్ డివిజన్ పరిధిలో జరిగిన సాగునీటి సంఘాల అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు సాగునీరు లేకుండా ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతో సాగునీటి సంఘాలను ఏర్పాటు చేసినట్లు అన్నారు. చివరి భూముల వరకు సాగునీరు అందాలన్నదే తమ ధ్యేయమన్నారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీలు సాగునీటి సంఘాల అధ్యక్షులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం కార్యక్రమంలో పాల్గొన్న

# రాష్ట్ర గ్రంథలయ ఛైర్మన్, ఎమ్మెల్యే

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త :** పట్టణంలో మంగళవారం 6వ వార్డులో నిర్వహించిన పారిశుధ్య కార్యక్రమాలలోరాష్ట్ర గ్రంథలయా ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబులు పాల్గొన్నారు. అనంతరం వారు స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. వారు మాట్లాడుతూ గత 7నెలల కాలంలో పట్టణం మొత్తం క్లిన్ అండ్ గ్రీన్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంగా ఉన్న నరసరావుపేటలో గత ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు.



ప్రజలుకు ఎటువంటి వ్యాధులు రాకుండా అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ప్రతి ఒక్కరూ అధికారులు, సిబ్బంది నిర్వహించే కార్యక్రమాలకు తగిన సహకారం అందించాలని కోరారు. మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ సహకారంతో నిధులు తీసుకుని వచ్చి ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిచటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథలయా ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబులతో పాటు పార్టీ నాయకులు, పురపాలకసంఘం అధికారులు పాల్గొన్నారు.

## భావన (విక్టరీ) డిగ్రీ కళాశాలలో ఏఎన్‌యూఅంతర్ కళాశాలల ఖోఖో పోటీలు

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త :** పట్టణంలోని భావన (విక్టరీ) డిగ్రీ కళాశాలలో మంగళవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర కళాశాల ఖో-ఖో మహిళల క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీలను ఛైర్మన్ ఒద్దుల సుబ్బారెడ్డి, డైరెక్టర్ మైనేడి శ్రీనివాసరావు ప్రారంభించారు. వారు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల ప్రాముఖ్యతను తెలిపారు. బాలికలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని సూచించారు. పోటీలలో యూనివర్సిటీ పరిధిలో ఉన్న 9కళాశాలలు పాల్గొన్నట్లు ఛైర్మన్ ఒద్దుల సుబ్బారెడ్డి, డైరెక్టర్ మైనేడి శ్రీనివాసరావులు పేర్కొన్నారు. పోటీలను ప్రిన్సిపాల్ వేణు గోపాల్, వ్యాయామధ్యాపకులు కృష్ణమరాజు పర్యవేక్షిస్తున్నారు.



## తాగు,సాగు నీటి అవసరాల కోసం గుంటూరు ఛానల్‌ను పొడిగించాలి

### జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ



**చిలకలూరిపేట,డిసెంబర్17,ప్రభాతవార్త:** గత వైఎస్ వైసిపి పాలనలో తాగు,సాగునీటి రంగాలు నిర్వీర్యం చేసి రైతుల ఆశలు గండికొట్టారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కోఆర్డినేటర్ పెంటేల బాలాజీ అన్నారు. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల తాగునీరు, సాగునీరు అవసరాలు దృష్టిలో పెట్టుకొని సాగర్ కాలువను పొడిగించి గుంటూరు ఛానల్‌ను ఆధునీకరించాలని కోరారు. గత టిడిపి ప్రభుత్వ హయంలో సాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, తదనంతరం వచ్చిన వైసిపి ప్రభుత్వం 20 సంవత్సరాలు వెనక్కు సాగునీటి రంగాన్ని తీసుకెళ్లడం జరిగిందని బాలాజీ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పత్తిపాడు, పెదనందిపాడు, యద్దనపూడి, కాకుమాను, ప్రకాశం జిల్లాలోని షుమారు 50 గ్రామాలకు చెందిన రైతాంగం సాగునీటి కాలువలను ఆధునీకరించాలని రైతు యాత్ర చేశారని తెలిపారు. గుంటూరు ఛానల్ ఆధునీకరణ పనుల ప్రాజెక్ట్ చేపట్టి నిధులు కేటాయించితే 50వేల ఎకరాలకు, 50 గ్రామాలకు త్రాగు,సాగునీరు లభించే అవకాశం ఉందని బాలాజీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

**చిలకలూరిపేటటౌన్,డిసెంబర్17,ప్రభాతవార్త:** కమ్యూనిటీ హెల్‌నందు సిఎస్ఆర్ ఫండ్స్, పేద మహిళ ఆర్థికాభివృద్ధికోసం చిలకలూరిపేట బిజిలర్ మైనింగ్ ఇన్‌ఫ్రా, జూబిలీహిల్స్ రోటరీక్లబ్, చిలకలూరిపేట రోటరీక్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 13మంది మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరి పిడిజి అన్నె రత్నప్రభాకర్, క్లబ్ కార్యదర్శి ఉప్పుటూరి ప్రసాద్, సభ్యులు కాపు వెంకట్రావు, చిలుకూరి శ్రీనివాసరావు,



రోటరీక్లబ్ తమ వంతు సహకారం అందిస్తుందని క్లబ్ అధ్యక్షుడు ఆళ్ల వేమనరెడ్డి అన్నారు. మంగళవారం నరసరావుపేట రోడ్‌లోని రోటరి హరిదాసుల శ్రీనివాసరావు, తోటకూర వెంకటనారాయణ, పరంకుశం శ్రీనివాస్, గళ్లా సాంబశివరావు, మహేష్, పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సామూహిక శ్రీరామకోటి తులసీ సహస్రనామార్చనలు

**గుంటూరు కల్చరల్,డిసెంబర్ 17,ప్రభాతవార్త :** స్థానిక సంపత్‌నగర్‌లోని శ్రీ శృంగేరి పీఠ పాలిత శ్రీసీతారామ సంకీర్తన సంఘం,శ్రీరామనామక్షేత్రం గుంటూరు కళ్యాణిగాయకులు రాగం వెంకట లీలానుందరి,మస్తాన్‌రావు దంపతులు,పోలిశెట్టి హరిప్రసాదరావు,క్షేత్రపాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో 98వ శ్రీరామకోటి మహోత్సవాల సందర్భంగా మంగళవారం ఉదయం అఖండ సంకీర్తనతో ప్రారంభించి శ్రీమాన్ క్రోసూరి మురళీకృష్ణమాచార్యులు,ఆలయ అర్చకుల బృందంతో ధ్వజారోహణ,సంతానార్యులకు గరుడ ప్రసాద వితరణ జరిగింది.సామూహిక శ్రీరామకోటి తులసీ సహ స్రనామార్చనలు,వేదపారాయణం అనంతరం జంధ్యాల కృష్ణకుమారి, హైదరాబాద్ వారిచే పార్వతి కళ్యాణం హరికథ,సాయంత్రం శ్రీవెంకటలావణ్య బృందం,వెన్నెల వారిచే మహా సంకీర్తనలతో శేషవాహనం పై శ్రీరామకోటి నగరోత్సవం కనుల పండువగా జరిగింది.భక్తుల,భక్త సమాజాల శ్రీరామనామ సంకీర్తనలతో ఆలయప్రాంగణం మారుమోగింది.సభ్యులు పాతకోట బ్రహ్మణయ్య నాయుడు కార్యక్రమాలను పర్యవేక్షించారు.





# ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు ఎంతో ఉపయోగం

**నిజాంపట్నం, డిసెంబరు 17, ప్రభాతవార్త :** దేశంలో నివశిస్తున్న ప్రతి ఒక్కరూ ఆధార్‌కార్డు కలిగి ఉండటం ఎంతో అవసరమని ఎంపిడిఓ నాగలక్ష్మి తెలిపారు. మంగళవారం స్థానిక పంచాయితీ కార్యాలయంలో ఎస్‌టి సామాజికవర్గ ప్రజలకు నూతనంగా మంజూరైన ఆధార్‌కార్డులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అనేక పథకాలకు ఆధార్‌కార్డు ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మాదిరి ప్రశ్నాపత్రాలు ఎంతో ఉపయోగకరం

**నిజాంపట్నం, డిసెంబరు 17, ప్రభాతవార్త :** పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు యుటిఎఫ్‌చే ముద్రించబడిన మాదిరి ప్రశ్నా పత్రాలు ఎంతో ఉపయోగకరమని ఎంఇఓ శోభాచంద్ అన్నారు. మంగళవారం స్థానిక జడ్‌పి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 100 మందివిద్యార్థులకు మాదిరి ప్రశ్నాపత్రాలను అయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జడ వినయ్ కుమార్ మాట్లాడుతూ నిష్ణాతులైన ఉపాధ్యాయులచే మాదిరి ప్రశ్నా పత్రాలను రూపొందించామన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలని కోరారు. మాదిరి ప్రశ్నాపత్రాల రూపకల్పనకు ఎస్ శ్రీనివాసరావు, ఎండిఖాదర్, బి ప్రసాద్‌లు సహకరించారన్నారు. ఈ కార్యక్ర మంలో జడ్‌పి ఉన్నతపాఠశాల హెచ్‌ఎం శ్రీమన్నా రాయణ, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్య, ఎరగళ్ళ శ్రీనివాసరావు, ఎండిహుస్సేన్, సిహెచ్ గణేష్‌రావు, కుమార్, డి హరిబాబు, రాజేష్, రామకృష్ణ, సిపిఎస్ కన్వీనర్ బివి రమణ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులపై భౌతికదాడులు సరికాదు

**రేపల్లె(నిజాంపట్నం), డిసెంబరు 17, ప్రభాతవార్త :** సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులపై భౌతికదాడులవల్ల ఉపాధ్యా యుల ఆత్మస్థైర్యం దెబ్బతింటుందని రేపల్లె ఫ్యాఫ్టో కన్వీనర్ పిడి సోషలిజం అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్ధార్ కార్యాలయం వద్ద ఫ్యాఫ్టో ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహశీల్ధార్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యంవిబి సుబ్రహ్మణ్యం, బుర్రావేణుమాధవ్, యం అంకయ్య, జొన్నలగడ్డ సుబ్బారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## చెరుకుపల్లి, అమృతలూరు మండలాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్‌గా మొహమాటం

**చెరుకుపల్లి, డిసెంబరు 17, ప్రభాతవార్త :** తన ఆయకట్టు పరిధిలోని రైతులకు సకాలంలో సాగునీటిని అందించి ప్రతి ఎకరా భూమిని రైతులు పండించే విధంగా కాలవలను అభివృద్ధి చేస్తానని చెరుకుపల్లి, అమృతలూరు మండలాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికైన మొహమాటం రాధాకృష్ణమూర్తి అనా న్నరు. మంగళవారం చెరుకుపల్లి, అమృతలూరు మండలాలలోని 6 సాగునీటి సంఘాల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికకాబడినవారు మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. 6 సాగునీటి సంఘాల అధ్యక్షులను ఎన్నుకున్నారని కూచిపూడి సాగునీటి సరఫరా విభాగం ఎఇ దివ్యభారతి ప్రకటించారు. ఎన్నికలను ఎన్నికల అధికారి హౌసింగ్ బోర్డ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ యేమినేని వెంకటేశ్వరరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, కొనకాల రవికిరణ్,దుర్గారెడ్డి, ఆళ్ళ విజయభాస్కర్, చక్కా కోటయ్య, తాతాజీ, బాజి,శొంఠి సుబ్బయ్య, గడ్డిపాటి వాసు, ఉప్పలపాటి వెంకటసుబ్బయ్య తదితరులున్నారు.



## ధర్నా అనుమతికోసం కోర్టును ఆశ్రయించిన దళిత బహుజన పార్టీ

**గుంటూరు విద్య,డిసెంబర్ 17,ప్రభాతవార్త :** దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో 19వ తేది విజయవాడ అలంకార్ థియేటర్ ధర్నా చౌక్ వద్ద జరిగే వర్గీకరణ,క్రిమిలేయర్‌కు వ్యతిరేకంగా మహా ధర్నా కోసం సత్యనారాయణ పురం పోలీస్, నగర పోలీసులు పర్మిషన్ ఇవ్వకపోవడంపై హైకోర్టులో డబ్ల్యూపి పిటిషన్ నెం.29919/24 దాఖలు చేయడం జరిగిందని డిబిపి ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జ్ ఎస్.ఆంజనేయ కుమార్ తెలిపారు.రాజ్యాంగం కల్పించిన భావ వ్యక్తీకరణ ఆర్టికల్ 19ను టిడిపి,జనసేన,బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం కాలరాస్తుందని,ప్రభుత్వానికి రాజకీయ ఏజెంట్‌లుగా పోలీస్ అధికారులు వ్యవహరించడం దారుణమని విమర్శించారు.చట్టబద్ధంగా ప్రభుత్వ విధానాల పైన నిరసన చేసే హక్కును కాలరాయడం అప్రజాస్వామికమన్నారు.డబ్ల్యూపి మీద 18వ తేదిన వాదనలు హైకోర్టులో మా పార్టీ అడ్వకేట్స్ వినిపిస్తారన్నారు.ధర్నాల పర్మిషన్‌ల కోసం కోర్టుల్లో పిటిషన్ లు దాఖలు చేసికొనే నియంతృత్వ విధానం సీఎం చంద్రబాబు,రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అమలు చేయడం సరైంది కాదన్నారు.

## విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించాలి : ఎంపిపి

**యడ్లపాడు, డిసెంబర్ 17, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల సమస్యలను అధ్యాపకులు ఎప్పటికప్పుడు గుర్తించి వారికి మెరుగైన విద్యను అందించే దిశగా



అధికారులు ముందుకు పోవాలని ఎంపీపీ పి ఝాన్సీసాగర్ పేర్కొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల అధార్, జనన గుర్తింపు పత్రాల వంటివాటిపై ఉపాధ్యాయులు వారికి అవగాహన కల్పించి వారు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. తదుపరి ఎంపీడివో హేమలతాదేవి మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీరు, పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధచూపి మెరుగుగా ఉంచాలన్నారు. తదుపరి తహశీల్దార్ విజయశ్రీ మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామాలలో గ్రామ రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయని, గతంలో జరిగిన సదస్సులలో ఇచ్చిన అర్జీలు మరలా ఇచ్చే అవసరం లేదని, గతంలో ఇచ్చిన వాటిని క్రమంవారీగా పరిశీలించి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. యడ్లపాడు ఎంపీటీసీ కీర్తి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ అపార్ నమోదు నేపథ్యంలో అధార్, జనన ధృవీకరణ పత్రాల్లో మార్పులు, చేర్పులు కోసం మండల పరిధిలో ఒక్క అధార్ కేంద్రం కూడా అందుబాటులో లేకపోవటంతో విద్యార్దులు ఇబ్బందులు పడుతున్నట్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్దుల డ్రాప్‌అవుట్స్ సంఖ్యను తగ్గించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం సొలస ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. వంకాయలపాడు పంచాయితీ కార్యదర్శి బాపిరాజు జనన, మరణ, వివాహ ధృవీకరణ పత్రాలు కోసం దరఖాస్తు చేసుకునే విధానాలపై వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన మునిసిపల్ కమిషనరు

**చిలకలూరిపేట,డిసెంబర్17,ప్రభాతవార్త:** పారిశుధ్య పనులలో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని పలు ప్రాంతాలలో పారిశుధ్య పనులు జరుగుతున్న విధానంపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పట్టణంలోని కళామందిర్ సెంటర్, ఆర్యవైశ్య కళ్యాణమండపం తదితర ప్రాంతాలలో స్థానికుల పారిశుధ్య సమస్యలను గురించి విచారించారు. 1,2వ డివిజన్ పరిధిలోని వివిధ గార్బేజిల వద్ద చెత్త సేకరణ ఆలస్యం జరగకుండా చూసుకోవాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్లు రమణారావు, మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.



## సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీవీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన

**వినుకొండ,డిసెంబర్17,ప్రభాతవార్త:** స్థానిక వెల్లటూరు రోడ్డు నందు గల ఎంపిసి ఫంక్షన్ హాలులో రూరల్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి



ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రైస్తవ సమాజానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ సమాజాభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు.

## సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలి

**నూజెండ్ల,డిసెంబర్17,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల మండల పరిషత్ కార్యాలయం నందు సర్పంచ్‌లకు, పంచాయితీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.. కార్యక్రమానికి ఎంపిపి మేడం జయరామిరెడ్డి, ఎంపిడివో ఉమాదేవి, జెడ్పిటిసి సుబ్బులు రామయ్య, ఈవోపిఆర్డి రవీంద్ర,ఏపివో ఆంజనేయరాజు తదితరులు హాజరయ్యారు. గ్రామాల అభివృద్ధికి ప్రతి అధికారి బాధ్యతగా కృషి చేయాలని, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించేలా పంచాయితీల్లో అభివృద్ధి కార్యక్రమాలు ప్రణాళికా బద్దంగా రూపొందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఐనవోలు,పాతచెరుకుంపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**నూజెండ్ల, డిసెంబర్17, ప్రభాతవార్త:** వ్యవసాయ, అనుబంధశాఖల ఆధ్వర్యంలో మండలంలోని ఐనవోలు, పాతచెరుకుంపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి సుగుణాబేగం గ్రామాల్లోని కంది, వరి, మిరప పంటలను పరిశీలించి రైతు సేవా కేంద్రాల్లో రైతులతో సమావేశం నిర్వహించారు. తెగుళ్ళనివారణకు క్రిమిసంహారిక మందులను తగిన సలహాలు, సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో వీఏఏ జి.మణికంఠ, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మిరప పంటలో సస్యరక్షణ చర్యలు పాటించాలి

**బొల్లావల్లి, డిసెంబర్17, ప్రభాతవార్త:** మండలంలోని ఘాటి తండా గ్రామంలోని మిరపపంటలను ఉద్యాన శాఖాధికారి షేక్ నబి రసూల్ మంగళవారం పరిశీలించారు. ముఖ్య అతిథిగా దర్శి ఉద్యాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ ఎం. రవీంద్రబాబు పాల్గొని పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. తామర పురుగు, తెల్లదోమ, తెల్లనల్లి, కొమ్ముఎండు, వేరుకుళ్ళ వంటి తదితర తెగుళ్ళనివారణకు క్రిమిసంహారిక మందులను సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ పీసీసీ ఛైర్మన్ వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలు

**వినుకొండ,డిసెంబర్16,ప్రభాతవార్త:** ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిల జన్మదిన వేడుకలు విఠంరాజుపల్లి వద్ద గల బదిరుల పాఠశాల నందు పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జి బోయపాటి రామాంజనేయులుతోపాటు మరికొందరు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. కేక్ కటింగ్ చేసి షర్మిలకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. విద్యార్థులకు కేక్, స్వీట్లు పంపిణీ చేశారు.

# మోపర్రు రెవిన్యూ సదస్సుకు 18 ధరఖాస్తులు

**అమృతలూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోపర్రు గ్రామంలో మంగళవారం రెవిన్యూ సదస్సును నిర్వహించారు. రెవిన్యూ సదస్సులో 18మంది వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధరఖాస్తు చేసుకున్నారని తహశీల్థార్ తెలిపారు. సదస్సులో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి, ఫిల్డ్ వెరిఫికేషన్ నిర్వహించి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహశీల్థార్ నెహ్రుబాబు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న రెవిన్యూ సదస్సులను ప్రజలందరూ వినియోగించుకోవాలని తహశీల్థార్ కె.నెహ్రుబాబు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండపల్లి కిరణ్‌బాబు, ఆర్ఐ ఎం.సౌజన్య, విఆర్ఓ ఆర్.కిషోర్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రైతులు ధాన్యాన్ని భద్రపరచుకోవాలి : ఏఓ లోకేశ్వరి

**అమృతలూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పాడిన వాయుగుండం కారణంగా ఈ నెల 18, 19తేదిల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని మండలంలోని రైతులందరూ పండించిన వరి ధాన్యాన్ని సురక్షితంగా భద్రపరచుకోవాలని ఏఓ వి.లోకేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. వరి కోతలు కోయని రైతులు తాత్కాలికంగా కోతలు కోయడం నిలుపుదల చేసుకోవాలని కోరారు. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని సాధ్యమైనంత త్వరగా గోదాములకు చేర్చడం, ధాన్యం సేకరణ నాణ్యతా ప్రమాణాలకు లోబడి 17శాతం తేమ ఉన్న ధాన్యాని న్ని మిల్లులకు చేర్చుకోవాలని ఏఓ సూచించారు.



## ప్రత్యేక ప్రణాళిక ద్వారా గ్రామాల అభివృద్ధి సాధ్యం

**నిజాంపట్నం, డిసెంబరు 17, ప్రభాతవార్త :** ప్రత్యేక ప్రణాళికద్వారా గ్రామాల అభివృద్ధి సాధ్యమని బాపట్ల ఈటిసి ప్రిన్సిపాల్ డి వెంకట్రావు అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి స్థానికీకరణపై సర్పంచ్‌ల, కార్యదర్శుల, సచివాలయ సిబ్బంది తదితర శాఖల ప్రతినిధులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన సుస్థిర అభివృద్ధిపై 17 అంశాలను 9 బృందాలుగా విభజించి తెలియజేశారు. పేదరిక నిర్మూలన, ఆరోగ్యకరమైన గ్రామం, బాలహిత పంచాయితీ, సమృద్ధి నీరు కలిగి




ఉండటం, స్వతంత్ర వనరులు కలిగి ఉండటం, సామాజిక న్యాయం, సామాజిక భద్రత, పారదర్శకపాలన, మహిళా స్వావలంబనగల పంచాయితీలుగా తీర్చిదిద్దటపై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాగలక్ష్మి, సిడిపిఓ అనసూయ, ఎంఇఓ శోభాచంద్, ఇఓపిఆర్‌డి ఎం రవిశంకర్, ఎపిఎం మస్తాన్‌రావు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూటరీ-19కి వైస్ ఛైర్మన్‌గా జనసేన నాయకులు శేషయ్య

**నరసరావుపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని నీటి సంఘం డిస్ట్రిబ్యూటరీ -19కి వైస్ ఛైర్మన్‌గా జనసేన నాయకులుబొడ్డపాటి శేషయ్య మంగళవారం ఎంపికయ్యారు. పార్టీ కార్యాలయంలో ఈ సందర్భంగా ఆయనను పార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలాని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిలాని మాట్లాడుతూ గత ప్రభుత్వం సాగునీటి వ్యవస్థను నాశనం చేసారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయ వ్యవసాయం పై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన నీటి సంఘాల ఎన్నికలలో పోటీచేసి నియోజకవర్గంలోనే, రాష్ట్రంలో విజయాలు నమోదు చేయటం జరిగిందన్నారు. రైతులకు అండగా జనసేన భవిష్యత్‌లో ఉంటుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలాని అన్నారు. అభినందన కార్యక్రమంలో పార్టీ నాయకులు జీవిఎస్ ప్రసాద్, షేక్ ఆదూమ్, ఎం రామారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# తూబాడు గ్రామంలో గ్రామ రెవెన్యూ సదస్సు

**నాదెండ్ల, డిసెంబర్17, ప్రభాతవార్త:** మండలంలోని తూబాడు గ్రామ సచివాలయంలో మంగళవారం గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసిల్దార్ ఎవి రమణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో డిఆర్‌ఓ మురళీధర్ తదితర అధికారులు పాల్గొని రైతుల వద్దనుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఎవి రమణ మాట్లాడుతూ మొత్తం 32 అర్జీలు వచ్చాయని వాటిలో 16 అర్జీలు భూముల సర్వేకొరకు, మరో 16 అర్జీలు పట్టాదారు పాస్‌బుక్‌ల కొరకు వచ్చాయని తెలిపారు. వీటిని పరిశీలించి త్వరగా పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.



# పట్టణంలో ఘనంగా పెన్షనర్స్ దినోత్సవం

**చిలకలూరిపేట, డిసెంబర్17, ప్రభాతవార్త:** చిలకలూరిపేట నియోజకవర్గ ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పురపాలం సంఘ కార్యాలయం వద్ద ఉన్న పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం పెన్షనర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ పితామహుడు డిఎస్ నకరా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నెల్లూరి సదా శివరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, పల్నాడుజిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు నాగభూషణం మాధవరెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపల్స్ నాగిరెడ్డి, బెల్లంకొండ వీరాంజనేయులు ప్రసంగించారు. అనంతరం 75 సంవత్సరాలు వయస్సు నిండిన పెన్షనర్స్ 20మందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కందిమళ్ల మురళీధరరావు, ప్రధాన కార్యదర్శి బిట్రా నాగేశ్వరరావు, జి వెంకటేశ్వరరావు, కనుమూరి జాషువా, చుక్కా విన్సెంట్‌పాల్, దారా కొండయ్య, జిసి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆరుపదుల ఆత్మీక వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి వెంకటకుమారి

**చిలకలూరిపేట, డిసెంబర్17, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, ఉమ్మడి గుంటూరు జిల్లా ఏపి జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు దండా గోపి దంపతుల ఆరుపదుల ఆత్మీక వేడుక కార్యక్రమం వారి కుటుంబసభ్యులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీమంత్రి, చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకటకుమారి హాజరయ్యారు. దండా గోపి, విజయశ్రీ దంపతులను ఆమె ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, వివిధ జర్నలిస్ట్ సంఘాల నాయకులు, సీనియర్ పాత్రికేయులు, రోటరిక్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియచేశారు.



# నేడు రేపు తాడేపల్లిలో మెప్మా అర్బన్ మార్కెట్


**తాడేపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త :** స్థానిక కృష్ణుని గుడి వద్ద మెప్మా బజార్ ప్రారంభం, రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాలు అనుసరించి మెప్మా రాష్ట్ర మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ భరత్ ఆదేశాల మేరకు మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థలోని స్వయం సహాయక సంఘ సభ్యులు మెప్మా ద్వారా వివిధ బ్యాంకుల నుండి రుణాలు తీసుకొని ఇంటివద్ద ఉత్పత్తులు తయారుచేసి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోనే వారి ఉత్పత్తులకు ఎక్కువ ఆదాయం కలి ్పంచేందుకు అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగింది.ప్రతినెల రెండు రోజులు మెప్మా అర్బన్ మార్కెట్‌ను నిర్వహించాలని రాష్ట్ర మిషన్ డైరెక్టర్ ఆదేశించారు.మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థలో 18,19వ తేదీల్లో ఉదయం 9.30గంటలకు ప్రారంభం కానుంది.నగరపాలక సంస్థ స్వయం సహాయక సంఘ సభ్యులందరూ వారు తయారుచేసిన ఉత్పత్తులు అన్నిటికి మార్కెటింగ్ కల్పించడం కొరకు ఈ అర్బన్ మార్కెట్ ఏర్పాటుచేయబడింది.పట్టణంలోని గ్రూపు సభ్యుల నుండి పెద్దఎత్తున స్పందన లభిస్తుంది.ఎక్కువమంది గ్రూపు సభ్యులు తమ ఉత్పత్తులను అమ్ముకోవడం జరుగుతుంది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంటిఎంసి కమీషనర్ అర్బన్ మార్కెట్ స్వయం సహాయక సంఘ సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులు పిండివంటలు,పచ్చళ్ళు,చీరలు చాక్‌పీస్ తయారీ తదితర వాటికి మార్కెటింగ్ కల్పించేందుకు ఈ అర్బన్ మార్కెట్‌ఏర్పాటు చేయబడిందని,ప్రతి నెల రెండు రోజులు నిర్వహించాలని,గ్రూప్ సభ్యులను ప్రోత్సహించాల్సిందిగా కోరారు.

# సోలార్ విద్యుత్తుకు దరఖాస్తు చేసుకోండి

**మాచర్ల, డిసెంబరు 17 ప్రభాతవార్త:** దిగువ, మధ్య తరగతి నివాస వినియోగదారులు సోలార్ విద్యుత్తు కోసం దరఖాస్తు చేసుకోమని విద్యుత్తు అధికారులు మంగళవారం తెలిపారు. నెలకు 150 యూనిట్లు వాడేవారు సోలార్ రూఫ్‌టాప్ 1 కి.వా. నుండి 2 కి.వా వరకు అమర్చుకుంటే రూ.30 వేల నుంచి రూ.60 వేలరకు సబ్సిడీ ఉంటుందన్నారు. 150-300 యూనిట్లు వాడేవారు సోలార్ రూఫ్‌టాఫ్ 3 కి.వా. నుంచి 3 కి.వా. వరకు అర్చుకుంటే రూ.60 వేల నుంచి 78 వేల వరకు సబ్సిడీ లభిస్తుందన్నారు. నెలకు 300పైగా యూనిట్లు వినియోగించేవవారు సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్ 3 కి.వా. కంటే ఎక్కువ అమర్చుకోవాలన్నారు. దీనికి రూ.78 వేలు సబ్సిడీ లభిస్తుందన్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాలన్నారు. ఆరు నెలల విద్యుత్తు బిల్లుల కాపీలను జతచేయాలన్నారు. వ్యక్తిగత నివాస, సమూహ గృహ కామన్ సర్వీసులకు వర్తిస్తుందన్నారు. 1 కేవీ సోలార్ రూఫ్‌టాప్ ప్యానెల్ నెలకు దాదాపు125 యూనిట్లను ఉత్పత్తి చేస్తుంది. వినియోగదారులు డిస్కమ్ అందించే సబ్సిడీ అందుకోవాలని తెలిపారు.

# నరసరావుపేట, చిలకలూరిపేట డిసీ చైర్మన్‌లకు సత్కారం

**నరసరావుపేట , డిసెంబర్ 17 ప్రభాతవార్త :** నరసరావుపేట డిసీ-19కి చైర్మన్‌గా ఎంపికైన పులిమి రామిరెడ్డిని పార్టీ నాయకులు మంగవారం ఘనంగా సత్కారించారు. అదే విధంగా చిలకలూరిపేట డిసీ-20కి చైర్మన్‌గా ఎంపికైన జాగర్లమూడి హనుమంతురావులను పార్టీనాయకులు అభినందించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య మాట్లాడుతూ డిసీ చైర్మన్‌లుగా ఎంపికైన వారికి శుభకాంక్షలు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆదేశాలతో డిసీ చైర్మన్‌ల ఎంపిక జరిగిందన్నారు. పార్టీకి కష్ట కాలంలో అండగా నిలిచిన వారికి ఖచ్చితంగా సియం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ప్రాధన్యతను కల్పించాలని స్పష్టమైన సూచనలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎన్నో దశబ్దాలుగా పార్టీ వెంట నడిచిన సీనియర్ నాయకులు పులిమి రామిరెడ్డికి సముచిత స్థానం ఎమ్మెల్యే డా.అరవిందబాబు కల్పించారని పేర్కొన్నారు. అదే విధంగా యువ నాయకులు జాగర్లమూడి హనుమంతురావు పార్టీకి అందించిన సేవలను పరిగణాలోకి తీసుకుని వారికి చైర్మన్‌గా ఎంపిక చేయటం జరిగిందని కొల్లి బ్రహ్మయ్య తెలిపారు.



# ముగిసిన ఎల్ఎస్‌డిజి శిక్షణ తరగతులు

**నకరికల్లు, డిసెంబర్ 17 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అధికారులు పాల్గొంటున్న శిక్షణతరగతులు ముగిసినట్లు ఎంపిడివో టివి కృష్ణకుమారి తెలిపారు. శిక్షణలో అంగన్‌వాడీలు, పంచాయతీ కార్యదర్శులు, అగ్రికల్చర్‌అసిస్టెంట్‌లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారని పేర్కొన్నారు. గతంలో రెండు బ్యాచ్‌లకు విడతాల వారీగా శిక్షణ పూర్తి చేసామన్నారు.మూడవ బ్యాచ్‌కు ఇచ్చిన శిక్షణలో గ్రామాలలో మౌళిక వసతులు, సమగ్ర అభివృద్ధి, త్రాగునీరు పంపిణి, గ్రామాలలో పరిశుభ్రత,బాలికల చదువు, మహిళల రక్షణ తదితర అంశాలకు గురించి వివరించటం జరిగిందన్నారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు ప్రతి ఒక్కరు విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా ఎంపిడివో టివి కృష్ణకుమారి సూచించారు. కార్యక్రమంలో ఇవోపిఆర్‌డి నాగానంద్,హెల్త్ సూపర్‌వైజర్ కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ధనుర్మాసోత్సవాలు

**పొన్నూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** పట్టణంలోని సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. అర్చకస్వాములు వేకువ జామునే శ్రీ గోదాదేవి అమ్మవారికి విశేషార్చనలు నిర్వహిస్తున్నారు. అనంతరం శ్రీ గోదాదేవి అమ్మవారికి తిరుప్పావై సేవ నిర్వహిస్తున్నారు. తిరుప్పావై పాశురములను పఠించి, పాశురముల సారాంశాన్ని భక్తులకు వివరిస్తున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చకస్వాములు గోవర్ధనం రామకృష్ణ, పరాశరం రఘునాథ్‌బాబు, పరాశరం కిరోష్‌బాబులు పూజాధికార్యక్రమలు నిర్వహిస్తున్నారు. అనంతరం శ్రీ గోదాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో గ్రామంలో ఊరేగిస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయం సిబ్బంది ఏర్పాట్లు చేస్తున్నారు.



# మంత్రి లోకేష్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే అరవిందబాబు

**నరసరావుపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త :** నరసరావుపేట నియోజకవర్గంలో జాతీయ రహదారి ఎలైన్‌మెంట్ మార్పు చేయాలని రాష్ట్ర మంత్రి లోకేష్‌ను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కోరారు. స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే రహదారికి సంబంధించి వివరాలు తెలిపారు. చీరాల ఎడరేవు నుండి నకరికల్లు వరకు 167ఎ నాలుగు లైన్ల జాతీయ రహదారిని ఎన్ హెచ్ అధికారులు 2022లోనే ప్రతిపాదించారని పేర్కొన్నారు. దీనిలో భాగంగా నిర్మాణానికి 3 అప్షన్లు ఇచ్చారని వివరించారు. దానిలో నరసరావుపేట దక్షిణం వైపు బైపాస్‌కు ప్రతిపాదించిన ఆప్షన్-3 వలన 5గ్రామాల రైతులు నష్ట పోతారన్నారు. రైతులకు తక్కువ నష్టం కల్గించే ఆప్షన్-2ను అమలు చేయాలన్నారు. అదే విధంగా సియం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల వారు పూర్తి సంతృప్తితో ఉన్నారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పులిమి రామిరెడ్డి, విశ్వేశరరావు, బొడ్డపాటి పేరయ్య, మక్కెన ఆంజనేయులు, జాగర్లమూడి హానుమంతురావులు పాల్గొన్నారు.



# కృష్ణా పశ్చిమ డెల్టా డిస్టిబ్యూటరీ కమిటీలు ఏకగ్రీవం

## -ఇరిగేషన్ ఇఇ పి.వెంకటరత్నం

**తెనాలి, డిసెంబర్ 17 (ప్రభాతవార్త) :** నీటి సంఘాల ఎన్నికల్లో హవా చాటుకున్న కూటమి ప్రభుత్వం, డిస్టిబ్యూటరీ కమిటీల్లో సైతం ఏకగ్రీవాల పర్వమె. కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలోని 20డిస్టిబ్యూటరీ కమిటీలు ఏకగ్రీవమైనట్లు ఇరిగేషన్ ఇఇ పులిపాటి వెంకటరత్నం పేర్కొన్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా స్థానిక ఇరిగేషన్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన డిస్టిబ్యూటరీ కమిటీ ఎన్నికలలో తెనాలి డిస్టిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడిగా పెమ్మసాని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా యలవర్తి రఘుబాబు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా కొలకలూరు డిస్టిబ్యూటరీ కమిటీకి నంబూరుకు చెందిన జొన్నలగడ్డ మురళీకృష్ణారెడ్డి అధ్యక్షులుగా కంఠంరాజు కొండూరుకు చెందిన తాడిబోయిన నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు రైతులు నీటి సంఘాల నాయకులు, పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన డిస్టిబ్యూటరీ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులను పూలదండలతో దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇదిలా ఉండగా ఇరిగేషన్ ఇఇ పులిపాటి వెంకటరత్నం మీడియాతో మాట్లాడుతూ కృష్ణ, పశ్చిమ డెల్టా పరిధిలో ఐదు లక్షల 71వేల ఎకరాల వరి సాగు ఆయకట్టు ఉందని, ఈ పరిధిలో 144నీటి వినియోగ సంఘాలు ఉన్నాయన్నారు. వీటిలో బాపట్ల పరిధిలో 92, గుంటూరు పరిధిలో 50, ప్రకాశం జిల్లా పరిధిలో రెండు, నీటి సంఘాలు ఉన్నట్లుగా తెలిపారు. మొత్తం 20 డిస్టిబ్యూటరీ కమిటీలు ఉండగా అన్ని కమిటీలు ఏకగ్రీవం అయినట్లు తెలిపారు. పలువురు నాయకులు నూతన డిస్టిబ్యూటరీ అధ్యక్ష, ఉపాధ్యక్షులకు అభినందనలు తెలిపారు.



# శ్రీ విద్యాపీఠంలో విశేషంగా ధనుర్మాస పూజలు

**తెనాలి, డిసెంబర్ 17 (ప్రభాతవార్త) :** ద్వాపరయుగంలో శ్రీకృష్ణపరమాత్మ గోపికలచేత కాత్యాయనీ వ్రతాన్ని చేయించారని, అదే ప్రస్తుతం జరుపుకుంటున్న ధనుర్మాస వ్రతమని శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి స్వామి భక్తులకు అనుగ్రహ బాషణ చేశారు. స్థానిక గంగానమ్మపేటలోని శ్రీ విద్యాపీఠం, శ్రీ సాలిగ్రామ మఠం, సంయుక్త నిర్వహణలో శ్రీ ప్రజ్ఞానంద సరస్వతీ స్వామి స్వీయ పర్యవేక్షణలో ధనుర్మాస వ్రత పూజలు విశేషంగా కొనసాగుతున్నాయి. రెండవ రోజైన మంగళవారం తిరుప్పావై అభిషేక పూజలు నిర్వహించారు. గోదా ఆండాళ్ మాతకు విశేష పూజలు నిర్వహించారు. అదే విధంగా శ్రీరాముడి జన్మనక్షత్ర ప్రాధాన్యతను చాటుతూ నక్షత్ర పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు విశేషంగా పాల్గొని గోదా ఆండాళ్ అమ్మవారు రచించిన తిరుప్పావై పాసురాన్ని ఆలపించారు. కార్యక్రమంలో శ్రీ సాలిగ్రామ మఠం ఛైర్మన్ నంబూరు వెంకట కృష్ణమూర్తి, ఎమ్.రమణయ్య, గోపురామకృష్ణ, లోకనాథం, అనూష, రమాదేవి, ప్రమీల, రాణి, తదితర భక్తులు పాల్గొన్నారు.




# క్రీస్తు జీవితం మన అందరికీ ఆదర్శం

**బాపట్ల, డిసెంబర్17, ప్రభాతవార్త :** క్రీస్తు జీవితం మన అందరికీ ఆదర్శమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ అన్నారు.మంగళవారం స్థానిక ఎన్‌జిహోమ్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సేమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో అన్ని మతాలు సమానమేనని అందరి భావాలను,ఆచారాలను గౌరవించుకోవాలన్నారు.క్రీస్తు జననం గుర్చి ముందుగా ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని తెలిపారు.ఈ లోకంలో పుట్టి మానవుల పాపాలను తన పాపాలుగా భావించి లోక రక్షకుడిగా అవతరించారని తెలిపారు.క్రీస్తు జీవితం ప్రతి ఒక్కరిలో ఆదర్శప్రాయంగా భావించాలన్నారు.క్రిస్మస్ పండుగా ప్రతి ఒక్కరిలో చీకటికొల్పొయి వెలుగులు నింపాలన్నారు.అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో డిఐఎఓ వెంకటేశ్వర్లు,డాక్టర్ సౌజన్య,డాక్టర్ భాస్కరరావు,డాక్టర్ కళ్యాణ్ గోపి,డాక్టర్ మౌనిక,పి నాగేశ్వరావులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాలలో ఘనంగా పెన్షనర్స్‌డే

**బాపట్ల, డిసెంబర్17, ప్రభాతవార్త :** ఫించన్‌దారులు తమ విరామ సమయాన్ని సేవా కార్యాక్రమాలలో పాలుపంచుకోవడంలో ఒంట రితనాన్ని పోగోట్టుకోవచ్చునని వ్యవసాయ కళాశాల అసోసియెట్ డీన్ డాక్టర్ పి ప్రసూనరాణి అన్నారు.మంగళవారం స్థానిక వ్యవసాయ కళాశాల నాన్‌టీచింగ్ పెన్షనర్స్ డే ను అసోసియోషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధాప్యం వయస్సుకే గాని మనస్సుకు మాత్రం కాదని అన్నారు.పించన్‌దారులు తెలికపాటి వ్యాయయమైన,నడక,యోగా ప్రాణాయమంచేస్తూ ఆరోగ్యంగా జీవించాలన్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు.కార్యక్రమంలో భీమా శంకర్‌రావు,షేక్ మస్తాన్ వలి,కె సుబ్బారావు,ఎన్ గురుమూర్తి,ఏసోబు,కే కమలమ్మ,సిహెచ్ సత్యనారాయణ,కె సాంబయ్య,కె బసవయ్య పించన్‌దారులను దుశాల్వాతో ఘనంగా సత్కరించారు.



# ఎక్సైజ్ దాడుల్లో 4700 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

**వెల్దుర్తి, డిసెంబరు 17 ప్రభాతవార్త:** మాచర్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 4,700 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు అధికారులు తెలిపారు. మాచర్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పరిధిలో నాటుసారా, ఇతర రాష్ట్రాలకు చెందిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విక్రయించేవారి సమాచారం తెలియజేస్తే అక్రమ మద్యాన్ని, నాటుసారాను అడ్డుకోవచ్చున్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు.



# మాచర్ల పట్టణంలో విద్యుత్తు వారోత్సవాలు

**మాచర్ల, డిసెంబరు 17 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో విద్యుత్తు వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20 వరకు జరుగుతాయని విద్యుత్తు అధికారులు పేర్కొన్నారు. వారోత్సవాల్లో భాగంగా విద్యుత్తు కార్యాలయం నుంచి రింగురోడ్డు సెంటర్ వరకు పాఠశాల విద్యార్థులతో అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు సింగయ్య, ఏడీఏ రామయ్య ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో మానవహారంగా ఏర్పడి ఇంధనం పొదుపు చేద్దాం.. భావితరాలకు వెలుగునిద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఈఈ సింగయ్య మాట్లాడుతూ విద్యుత్తును ఏ విధంగా పొదుపు చేయాలి... విద్యత్తును పొదుపు చేయడం వల్ల ఆర్థిక భారాన్ని అధిగమించవచ్చున్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం సబ్సిడీపై అందించే సోలార్ ప్లేట్లను తమ ఇళ్లపై నిర్మించుకుంటే పర్యావరణం ద్వారా విద్యుత్తును పొందవచ్చున్నారు. ఈ సోలార్ ప్లేట్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం సబ్సిడీ కూడా అందిస్తుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తమ తల్లిదండ్రులకు విద్యుత్తు వలన కలిగే ప్రయోజనాలు, ఆర్థిక ఇబ్బందులు అధిగమించేలా అవగాహన కల్పించాలన్నారు.



# నేడు డయల్ యువర్ డిఎం

**పొన్నూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** ప్రయాణీకుల సమస్యలు తెలుసుకొని వారికి మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ అజితకుమారి తెలిపారు. బుధవారం ఉదయం 10గంటల నుంచి 11గంటల మధ్య డిపో అభివృద్ధికి సంబంధించిన సమస్య లపై సలహాలు, సూచనలు చేయాలని ఆమె కోరారు. 9959225267కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని పొన్నూరు పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు, ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# పెన్షనర్ల సంక్షేమానికి చంద్రబాబు కృషి : ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, డిసెంబరు 17 ప్రభాతవార్త:** పెన్షనర్ల సంక్షేమానికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో పెన్షనర్ల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బ్రమ్మానందరెడ్డి మాట్లడుతూ నాడు జగన్ పాలనలో చెప్పింది ఒకటి చేసింది మరొకటి అన్నారు. పెన్షనర్లకు తెదేపా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెన్షనర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, మాచర్ల పట్టణ తెదేపా అధ్యక్షుడు కొమెర దుర్గారావు తదితర నాయకులు పాల్గొన్నారు.



# మైనర్లు ఉన్న పరిశ్రమలలో అధికారుల తనీఖీలు

**నకరికల్లు, డిసెంబర్ 17 ప్రభాతవార్త :** పరిశ్రమాలలో మైనర్లు పనిచేస్తే కఠిన చర్యలు తీసుకొంటామని జిల్లా అధికారులు తెలిపారు.కార్మికశాఖ అధికారులు నాగరాజా, అసిస్టెంట్ ఫ్యాక్టరీ ఇన్స్‌పెక్టర్ సుధాకర్, డిసిపివో యూనిట్ అధికారులు నంద్యాల శైలజా, కానిస్టేబుల్ మంగమ్మ, కోటేశ్వర రావు, రీడ్స్ సంస్థ డైరెక్టర్ ప్రేమ్‌కుమార్‌లు దాడులలో పాల్గొన్నారు. వారు విలేకర్లకు వివరాలు తెలిపారు.పిడుగురాళ్లతో పాటు రాజుపాలెం మండలాలలో తనిఖీలు జరిగాయన్నారు. స్పిన్నింగ్‌మిల్లుల్లో పనిచేస్తునన మైనర్లను గుర్తించి వారికికౌన్సిలింగ్ నిర్వహించమన్నారు. అదే విధంగా యాజమాన్యంపై కేసులు నమోదు చేసి అపరాథ రుసుం విధించటం జరిగిందన్నారు.దాడుల్లో ఇరువురి మైనర్లను గుర్తించటం జరిగిందన్నారు.




# రైతుల సంక్షేమం-వ్యవసాయాభివృద్ధే లక్ష్యం

## -రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటీవ్ వైస్ ఛైర్మన్ టి.విజయ్‌కుమార్

**పొన్నూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** రైతు సాధికార సంస్థ ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రైతుల సంక్షేమం, వ్యవసాయాభి వృద్ధి, జీవనోపాధి మెరుగుదలకు కృషి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటీవ్ వైస్ ఛైర్మన్, ఎపి ప్రభుత్వ డిపార్టుమెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ కో ఆపరేషన్ అడ్వైజర్, మాజీ ఐఎఎస్ టి.విజయ్‌కుమార్ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జరిగిన ప్లాంట్ హెల్త్ ఇన్ ఆసియా రీసెర్చ్ ప్రయాటీస్ అండ్ పార్టనర్‌షిప్స్ అనే అంశంపై రెండు రోజులపాటు నిర్వహించిన ఇంటర్నేషనల్ సదస్సులో ఆయన మాట్లాడారు. రైతులకు ఆర్థిక, సాంకేతిక సహాయం, ఉచిత సలహాలు, మార్గదర్శకాలు అందిస్తామన్నారు. వీటితోపాటు సేంద్రియ వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహిస్తామన్నారు. రసాయన యుక్త వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా సేంద్రియ విధానాలను ప్రోత్సహించడం, సేంద్రియ ఎరువులు, విత్తనాలు, పద్ధతులపై అవగాహన కూడా కల్పిస్తామన్నారు.రైతులకు వ్యవసాయ పెట్టుబడుల కోసం సబ్సిడీలు అందించడం, పంటల బీమా పథకాలను అమలు చేయడం, పంటల డైవర్సిఫికేషన్, రైతులను వివిధ రకాల పంటలు సాగు చేసుకునేలా ప్రోత్సహించడం, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తామన్నారు. మట్టిని, నీటిని, ప్రకృతి వనరులను సంరక్షించే విధానాలను అమలు చేయడం, హానికరమైన పద్ధతులను తగ్గించి, పర్యావరణ హితమైన పద్ధతులకు ప్రోత్సహిస్తామన్నారు. మరో ముఖ్య అతిథి బ్యాంకాక్‌లోని అపారి ఎగ్యిక్యూటీవ్ డైరెక్టర్ డాక్టర్ రవి ఖేతర్‌పాల్ మాట్లాడుతూ ఆహార ఉత్పత్తి నుంచి వినియోగం వరకు వ్యవసాయ-ఆహార వ్యవస్థలో ఆధునిక పద్ధతులను అనుసరించడం అవసరమన్నారు. వృక్షాల ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ఫీల్డ్ సెన్సార్లు, డ్రోన్లు, డిజిటల్ పద్ధతుల ఉపయోగం ఎక్కువగా కనిపిస్తుందన్నారు. ఈ టెక్నాలజీలు వ్యవసాయ ప్రదేశాలలో తక్షణమే వ్యాధులను గుర్తించి, వాటిని నివారించేందుకు సహకరిస్తాయన్నారు. మరో ముఖ్య అతిథి యూరోపియన్ ఫైటోశానిటరీ రీసెర్చ్ కోఆర్డినేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బల్దిస్సెర జీవాని మాట్లాడుతూ యూరోపియన్ ఫైటోశానిటరీ రీసెర్చ్ ద్వారా పరిశోధన ప్రాజెక్టులను సమన్వయం చేయడంతోపాటు వృక్ష ఆరోగ్యం సంబంధిత పరిశోధన ప్రాజెక్టులలో వివిధ దేశాల పరిశోధకులను కలిసి పని చేయడానికి సహాయపడుతుందన్నారు.వృక్ష ఆరోగ్య విధానాలకు మద్దతు ఇవ్వడం, వృక్ష ఆరోగ్యంపై యూరోపియన్ విధానాలను మెరుగుపరచడంలో ఈ సంస్థ పరిశోధన చేస్తూ, శాస్త్రీయ ఆధారాలను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసి పి.నాగభూషణ్, ఇంచార్జిరిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, పరిశోదన విద్యార్థులు పాల్గొన్నారు.




# హాస్టళ్ళలో మౌళిక వసతుల కల్పనకు నిధులు మంజూరు

**పొన్నూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** పేద విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న ప్రభుత్వ వసతి గృహాలలో వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను కేటాయిస్తుందని సోషల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ జి.అనీల్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ముఖ్యంగా హాస్టళ్ళలో మరుగు దొడ్ల నిర్మాణానికి, మరమ్మత్తులు, ఆధునీకరణకు మొదటి విడతలో నిధులను కేటాయించిం దన్నారు. పట్టణంలో ఎస్సీ బాలికల వసతి గృహంలో మరుగు దొడ్లను ఆధునీకరించేందుకు ఇక్కడి పరిస్థితులను పరిశీలించినట్లు చెప్పారు. త్వరలో ఎస్టిమేషన్లు వేసి, నిధులు కేటాయింపు జరిపి పనులను ప్రారంభిస్తామన్నారు.



# సుబ్బరాయ శర్మకు టిడిపి నాయకులు ఘన నివాళి

**పొన్నూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వల్లభరావుపాలెం గ్రామానికి చెందిన టిడిపి కోఆర్డినేటర్ కోన అనురూప్‌సాయి తండ్రి సుబ్బరాయ శర్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అందుబాటులో లేకపోవడంతో తన కుమార్తె ధూళిపాళ్ళ నాగసాయి వైదీప్తి, మరికొంత మంది నాయకులను అక్కడి వెళ్ళి నివాళులర్పించాలని, కుటుంబ సభ్యులను పరామర్శించాలని చెప్పడంతో గ్రామంలోకి వెళ్ళి సుబ్బరాయ శర్మ భౌతికకాయంపై పుష్పగుచ్ఛాలను ఉంచి ఘనంగా నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైదీప్తి వెంట నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, ఆరమండ విజయ్, చిలకా రవి, మదమంచి వీరయ్యచౌదరి, వేజండ్ల ఏకాంబరేశ్వరరావు, బోడి సుబ్బారావు, తదితరులున్నారు.



## మాదక ద్రవ్య వినియోగం
# సమాజాన్ని నిర్వీర్యం చేస్తుంది : సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,డిసెంబరు 17,ప్రభాతవార్త:** మాదక ద్రవ్య వినియోగం వ్యక్తులను మాత్రమే కాదు కుటుంబాలను,సమాజాన్ని నిర్వీర్యం




చేస్తుందని సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల వినియోగ సమస్యను ఎదుర్కోడానికి ముందడుగు వేసే లక్ష్యంతో ఆంధ్రా లయోలా కళాశాల అథ్వర్యంలో వాయస్ ఆఫ్ ఛేంజ్,గ్ర్స్ వద్దు,ఎస్ టు లైఫ్ అనే అవగామనా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 11 మిలియన్లకు పైగా యువత మాదకద్రవ్యాల బారిన పడుతున్నందున ఇది అత్యంత ఆందోళనకరమైన అంశమని, కేవలం చట్టం అమలుతో ఈ సమస్యకు పరిష్కారం దొరకదని, సమాజం అందరూ కల్సి ముందుకు రావాలని, యువత మాదక ద్రవ్య రహిత జీవనానికి ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. సైబర్ నేరాలు,డిజిటల్ అరెస్టల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు మాచవరం సిఐ ప్రకాష్,ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్,పిటి పార్కర్,ప్రోగ్రాం కో ఆర్డినేటర్ జిపిపి కిషోర్,మహిళా సెల్ కో-ఆర్డినేటర్ తబిత,ఆనిమేటర్ మోసెస్ వందన్,డాక్టర్ శ్యామ్యూల్ దయాకర్,తదితర ప్రముఖులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం ఆధునిక మరుగుదొడ్లను నిర్మించండి : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 17,ప్రభాతవార్త:** ప్రజల కోసం అయోధ్యనగర్‌లో ఆధునిక మరుగుదొడ్లను నిర్మించాలని అధికారులను మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. మంగళవారం తన పర్యటనలో భాగంగా ఆయన దుర్గాపురం,ముత్యాలంపాడు,అయోధ్యనగర్ కర్మల



బవనాలను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్మల భవనాల్లో ఎటువంటి మరమ్మత్తులు ఉన్న వెంటనే చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ వారి నిర్వహణలో ఉన్న కర్మల భవనాల నిర్వహణ ఎలా ఉందని పరిశీలించారు. అయోధ్యనగర్‌లో ఉన్న సామాజిక భవనాన్ని పరిశీలించి ఉన్న మరమ్మత్తులను త్వరగా చేయాలని ఆదేశించారు. అయోధ్యనగర్,రాఘవేంద్ర థియేటర్,యోగ హాలు వద్ద ప్రజల కోసం ఆధునిక వసతులతో మరుగుదొడ్లను నిర్మించాలని ఆదేశించారు. దాని పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని గమనించి ప్రజలకు ఉపయోగపడేలా ఒక ప్రణాళికతో అక్కడ ఏదైనా చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాస్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింధూర,ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిసి చైర్మన్‌గా కోట వీరబాబు, డిసి ఉపాధ్యక్షులుగా దాసరి వెంకట నరసింహారావు

**చందర్లపాడు డిసెంబర్ 17 ప్రభాతవార్త:** చందర్లపాడు మండలం డిసి చైర్మన్‌గా కోట వీరబాబు , డిసి చైర్మన్‌గా దాసరి వెంకట నరసింహారావు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి, జనసేన , తెలుగుదేశం పార్టీ శ్రేణులు.



# కంభంపాడు రేషన్‌షాపు డీలర్ ఇంట్లో భారీ చోరీ

**ఎ కొండూరు, డిశంబరు 17, ప్రభాతవార్త :** విజయవాడ తిరువూరు జాతీయ రహదారి-30పై ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడులో జవ్వాది అరుణ అనే రేషన్‌షాపు డీలర్ ఇంట్లో సోమవారం తెల్లవారు జామున భారీగా బంగారం నగదు చోరీ జరిగింది. ఈ అరుణ అనే డీలర్ తన బిల్డింగ్‌పై అంతస్తులో నివాసం ఉంటూ కింద షాపుల్లో చికెన్ షాపు నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో సోమవారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో మండలంలోని కోడూరు గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు చికెన్ కోసం రాగా ఆమె పై అంతస్తులోని ఇంటి తలుపులు దగ్గరకు వేసి కిందకు చికెన్ షాపులోకి వచ్చి సుమారు తెల్లవారు జాము 3 గంటల నుంఇ ఉదయం 7 గంటల వరకు చికెన్‌షాపులో ఉండి తిరిగి డాబా పైకి వెళ్లగా ఇంట్లో బంగారం నగలు నగదు చోరీ జరిగినట్లు అరుణ గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ చోరీలో 266 గ్రాముల 33 కాసులు బంగారం సుమారు రూ.15లక్షల విలువ గల బంగారు నగలు వేలల్లో కొంత నగదు చోరీ జరిగిందని బాధితురాలు అరుణ మంగళవారం మీడియాకు తెలిపారు. సంఘటనా స్థలాన్ని తిరువూరు సిఐ ఎ కొండూరు ఎస్సై క్రైం ఎసిపి ఎండిసిబి సిసిఎస్ పోలీసులు, క్లూస్ టీమ్ విజయవాడ వేలిముద్రలు నిపుణులు పరిశీలించారు. ఈ చోరీ వెనుక చికెన్ షాపులో పనిచేసే వ్యక్తి స్థానికంగా ఉన్న కొందరు నేరస్తులకు సుపారి అందించినట్లు ప్రజలు అనుమానిస్తున్నారు. పోలీసు శాఖ 3 టీమ్‌లుగా ఏర్పడి కేసును 24 గంటల్లో లేదా 48 గంటల్లో ఛేదించే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఏదైనా ఈ చోరీని స్థానికంగా మండలం పరిధిలోని దొంగలే చేసి ఉంటారని బలంగా ప్రజలు విశ్వసిస్తున్నారు.

## కెజిబివికి బాలిక విద్యాలయానికి మినరల్ వాటర్ ప్లాంట్ బహుకరణ

**ఎ కొండూరు, డిశంబరు 17, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ లయన్ ఎస్‌విఎన్ నివృతరావు, విశాఖపట్నం వేగ్నేశ ఫౌండేషన్ వారి ఆర్థిక సాకారం రూ.2.50లక్షల ఖరీదు గల మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎ కొండూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ (కెజిబివి) బాలిక విద్యాలయానికి బహుకరించగా తిరువూరు జెఎఫ్‌సిఎం



జడ్జి కె.మోతీలాల్ చీఫ్‌గెస్ట్‌గా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జీ మోతీలాల్ మాట్లాడుతూ తిరువూరు లయన్స్ క్లబ్ విస్తృత సేవల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఈ లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృత పర్చి సేవా కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ దూసుకెళ్ళాలని జడ్జిమోతీలాల్ అభిలషించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పసుమర్తి వెంకటేశ్వరరావు, నాగుబండి శ్యామ్, అడ్వకేట్ తిరువూరు ఎఎంసి మాజీ చైర్మన్ కంచర్ల ముత్య ప్రసాద్, అడ్వకేట్ సంకురాత్రి జనార్దనరావు, బొడ్డు ప్రకాశరావు, గంజా కృష్ణమోహన్, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, నాగుబండి రాజేశ్వరరావు, జాన్‌బాబు, వెంకటేశ్వర రెడ్డి, జాస్తి వెంకటేశ్వరరావు, తిరుమలశెట్టి శ్రీధర్, నాగుబండి ప్రకాశరావు, నూతక్కి రాఘువరావు, కెజిబివి ప్రిన్సిపాల్ ఎస్‌కె మీరున్నీసా బేగం, సిబ్బంది, గర్ల్స్ చైల్డ్ దేవలప్‌మెంట్ ఆఫీసర్ శాంతి కుమారి తదితరులు పాల్గొని అభినందించారు.

# ట్రేడ్ లైసెన్సులు లేకుండా వ్యాపారం చేస్తున్న షాపుల సీజ్

**విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 17,ప్రభాతవార్త:** మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ బ్యాన్‌లో భాగంగా 45వ డివిజన్‌లో సానిటరీ సూపర్‌వైజర్, ఇనస్పెక్టర్, సెక్రటరీలతో మంగళవారం పలు షాపులకు తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో కబేళా సెంటర్ లోని రాజస్థాన్ బిర్యాని పాయింట్ వారికి 120 మైక్రాల కన్నా మందం తకువ గల క్యారీ బ్యాగులు వాడుతున్నందుకు సుమారు ఒక కేజీ కవర్లు సీజ్ చేసి రూ.500ల జరిమానాను



విధించారు. 45వ శానిటరీ డివిజన్‌లో ఏ విధమైన ట్రేడ్ లైసెన్సులు పొందకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారికి నోటీసులు జారీ చేసినప్పటికీ వారు లైసెన్సులు పొందకుండా వ్యాపారం చేస్తున్నందున,సంబంధిత శానిటరీ సూపర్‌వైజర్ కె.శివరాంప్రసాద్,శానిటరీ ఇనస్పెక్టర్ ఎ.వెంకటేశ్వరరావు,సెక్రటరీలు ఉషారాణి,సౌజన్య,మేస్త్రి రామిరెడ్డితో కలిసి చట్టం లోని నిబంధనల ప్రకారం శ్రీ వెంకటేశ్వర మెకానికల్ వర్క్స్ కబేళా సెంటర్,నాగు ఆటో ఎల్కట్రికల్ వర్క్స్,రామరాజ్యనగర్,శ్యాందత్త మొబైల్ రిపేర్ షాపులకు సీళ్ళు వేసారు.

# అధికారులు,ప్రజాప్రతినిధులు కలసి కట్టుగా పనిచేయాలి : ఎంపీపీ పద్మావతి

**కొల్లిపర,డిసెంబరు 17 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధికి అధికారులు..ప్రజాప్రతినిధులు కలసి కట్టుగా పనిచేయాలని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు.మంగళవారం స్థానిక మండల పరిషత్




కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సర్పంచ్‌లకు..కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు.ఎంపీడీఓ విజయలక్ష్మి అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో పద్మావతి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు మంజూరైన నిధులను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు.అనంతరం పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు పలు అంశాలపై సర్పంచ్‌లకు,కార్యదర్శులకు శిక్షణ నిర్వహించారు.కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి భార్గవ్,పంచాయతీరాజ్ ఏఈ అవుతు సాంబిరెడ్డి,సీనియర్ అసిస్టెంటు శ్రీనివాసమూర్తి,వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లిపర,వల్లభాపురం హైస్కూల్స్‌లో ఆధార్ క్యాంపులు

కొల్లిపర,డిసెంబరు 17 ప్రభాతవార్త: విద్యార్థులు హైస్కూల్స్‌లో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్‌ను సద్వినియోగించుకోవాలని ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని వల్లభాపురం,కొల్లిపరలలో ఆధార్ కేంద్రాలను ఎంపీడీఓ తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి



మాట్లాడుతూ ఆధార్ సెంటర్ ద్వారా ఆధార్‌లో తప్పులు ఉన్నా,అడ్రసు మారిన సరిచేయించుకోవచ్చున్నారు. విద్యార్థులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో హైస్కూల్స్‌లో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి భార్గవ్, ఉపాధ్యాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలు పరిష్కారం కోసమే రెవిన్యూ సదస్సులు
## -డిప్యూటి తహశీల్దార్ రాజేష్

**కొల్లిపర,డిసెంబరు 17 ప్రభాతవార్త:** రైతు సమస్యలు పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేయటం జరిగిందని డిప్యూటి తహశీల్దార్ రాజేష్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని పిడపర్రులో రెవిన్యూ సదస్సులో ఆయన పాల్గొని రికార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ పిడపర్రు రెవిన్యూ



సదస్సులో 5 ధరఖాస్తులు వచ్చాయని వాటిని విచారణ చేసి పరిష్కరించన్నుట్లు చెప్పారు.కార్యక్రమంలో ఈవో పద్మావతి,వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో షర్మిల పుట్టినరోజు వేడుకలు

**మంగళగిరి,డిసెంబర్ 17,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి జన మ్రదినోత్సవ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ సలీం ఆధ్వర్యంలో పాత మంగళగిరి కృష్ణచైతన్య వృద్ధుల ఆశ్రమం నందు వృదు ్ధలకు పండ్లు పంపిణి చేశారు.అలాగే చిన్నకాకాని షైన్ ఆశ్రమంలో అనాధ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.షర్మిలారెడ్డి దీర్ఘాయుష్షుతో ఆనందంగా నిండూ నూరేళ్ళు జీవించాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తూ కేక్ కట్‌చేసి ఆందరికి పంపిణీచేశారు.రా ష్ట్ర కాంగ్రెస్ చేనేత విభాగం అధ్యక్షులు రామనాథం పూర్ణచంద్ర రావు,రేమిడిశెట్టి హనుమంత



రావు,గుజ్జర్లపూడి జాన్ బాబు,మంద్రు శ్రీనివాస్‌కుమార్,దామర్ల మల్లేశ్వరరావు,ఉప్పాకల కృష్ణచౌదరి,దామర్ల ప్రసాద్,పఠాన్ సుభాని,ధర్మపురి శామ్యూల్,చిలక కార్తిక్,ఏలే హేమసుందరరావు ,గుడిపూడి అర్జున్‌రావు,సీనియర్ కాంగ్రెస్‌నాయకలు,బుల్లా సమర్పణ కుమార్,తదితర నాయకులు ఉత్సా హంగా ఆనందంగా పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే పరేడ్‌కు ఏఎన్యూ విద్యార్థుల ఎంపిక

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబర్ 17,ప్రభాతవార్త : వర్సి టీలోని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 2025జనవరి 26న ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపికయ్యారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఇన్‌చార్జీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వి.దివ్యతేజో మూర్తి తెలిపారు.ఈ మేరకు ఎంపికైన వాలంటీర్లును మంగళవారం ఇన్‌చార్జ్ విసి ఆచార్య గంగాధరరావు,ఇన్‌చార్జీ రెక్టార్ ఆచార్య రత్నషీలా మణి,ఇన్‌చార్జీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం తదితరులు అభినందించారు. ఈ పరేడ్‌కు



రాష్ట్ర వ్యాప్తంగా 10మంది విద్యార్థులు ఎంపిక కాగా నాగార్జున విశ్వవిద్యాలయం నుండి ఇద్దరు ఎంపికయ్యారు.వర్సిటీలోని ఆర్కిటెక్చర్ కళాశాల నుంచి ఎం.శిరీష,హిందూ కళాశాల నుంచి సిహెచ్ రుత్విక్ బాబు ఎంపికైనట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా విసి వాలంటీర్లును అభినందించారు.దేశభక్తి,లౌకికవాదం,జాతీయ సమైక్యత తోపాటు సామాజిక అభివృద్ధి కార్య క్రమాల్లో బాగస్వాములై ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,క్రమశిక్షణలో యూనివర్సిటీ గరి ్వంచేలా ఎదగాలాని ఆకాంక్షించారు.ఈ సందర్భంలో ఇన్‌చార్జీ ఓఎస్డీ ఆర్‌విఎస్ఎస్ఎన్ రవికుమార్,డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జి డైరెక్టర్ ఆచార్య వి.వేంకటేశ్వర్లు,యూనివర్సిటీ వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.జాన్సన్ తదితరులు పాలొ ్గన్నారు.

# అంగరంగ వైభవంగా ఐపిఎస్‌జిఎం స్పోర్ట్స్ మీట్

**గుంటూరు విద్య,డిసెంబర్ 17,ప్రభాతవార్త :** ఎంబిటిఎస్ గవర ్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల్లో ఐ పి ఎస్ జి ఎం-2024 అంగరంగ వైభవంగా ప్రారంభమైంది.విశిష్ట అతిధులుగా డిఎస్పీ సిఐడి గోలి లక్ష్మయ్య,జిల్లాక్రీడల అభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి,మేనేజింగ్ డైరెక్టర్ పివిఆర్ చలపతి మెటల్ ఇండస్ట్రీస్ పిల్లా వెంకటేశ్వరరావు లు విచ్చేశారు.ఈ సందర్భంగా అతిధులు ఐ పి ఎస్ జి ఎం-2024ను ఘనంగా ప్రారంభించారు.పిల్లలందరికీ చక్కటి సందేశాన్ని అందించారు. జీవితంలో పైకి రావాలంటే జీవితం అనే ఆట బాగా ఆడాలి.ఈ ఆటల ద్వారానే ఎక్కడో ఉన్న మీరందరూ ఇలా కలుసుకున్నారు.ఈ ఆటలు ఒక్కొక్కర్ని కలుపుకుంటూ ఎంతో దూరం వెళ్ళాలి అంటూ సందేశం ఇచ్చారు.ఈ ఐ పి ఎస్ జి ఎం-2024



జరుపుతున్నందుకు సాంకేతిక విద్యాశాఖ,డైరెక్టర్ గణేష్ కుమార్ కి ధన్యవాదాలు అంటూ కళాశాల ప్రిన్సిపాల్ టి.శేఖర్ తెలిపారు.ఈ రీజనల్ స్పోర్ట్స్ మీట్‌కు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు (19) పాలిటెక్నిక్ ల నుండి వివిధ ఆటల్లో 418మంది రిజిస్టర్ అయా ్యరు.బహుమతి ప్రధానోత్సవం 18వ తేది సాయంత్రం 4గంటలకు జరుగుతుందని నల్లపాడు ఎంబిటిఎస్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ టి.శేఖర్ తెలిపారు.

# ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలి
## -ఎంపిపి కొక్కిలిగడ్డ సాహితి

**చేబ్రోలు(పొన్నూరు), డిసెంబర్ 17,ప్రభాతవార్త:** గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి, మహిళల సంరక్షణ-నివారణా చర్యలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారులకు, సర్పంచులకు రెండు రోజులపాటు ఇచ్చిన శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని చేబ్రోలు ఎంపిపి కొక్కిలిగడ్డ సాహితి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన శిక్షణా కార్యక్రమంలో సాహితి మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాలలో పేదరిక నిర్మూలన కోసం పాటుపడాలన్నారు. ఎంపిడిఓ కె.లలిత మాట్లాడుతూ ఏ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమం చేపట్టినా అది గ్రామస్థాయిలో విజయంతం కావాల్సి ఉందన్నారు. సమర్ధవంతమైన మానవ సంబంధాలతో నూతన పనులను ఆవిష్కరించే ప్రేరణ కోసం ఈ శిక్షణ




ద్వారా అవగాహన పెంచుకోవాలని కోరారు. గ్రామాలను ఆక్సిజన్ హబ్‌గా, ఘన వ్యర్థ నిర్వహణను పూర్తిస్థాయిలో నిర్వహించాలని దీనిపై మరింత అవగాహన పెచుకోవాలన్నారు. ఇంటర్ విలేజ్ కనెక్టివిటి రోడ్లు, అంతర్గత రోడ్లు, డ్రెయిన్‌ల నిర్మాణం కోసం చేపట్టాల్సిన నిబంధనలపై సర్పంచులు, గ్రామస్థాయి పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డీ టి.ఉషారాణి, పంచాయితీరాజ్ డిఇ ఎంఎన్ఎస్ ప్రసాద్, స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్ జి.ప్రసాద్, పంచాయితీ కార్యదర్శులు, ఎఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సేవలు మరువలేనివి : ఎస్టీవో శ్రీనివాసరావు

**పొన్నూరు, డిసెంబర్ 17,ప్రభాతవార్త:** వివిధ శాఖల్లో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి, రిటైరైన విశ్రాంత పెన్షనర్ల సేవలు మరువలేనివని ఎస్టీవో శ్రీనివాసరావు అన్నారు. స్థానిక లయన్స్ పాలీ సర్వీస్ సెంటర్‌లో రాష్ట్ర పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పెన్షనర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పెన్షనర్లను సత్కరించారు.



ఎందరో విద్యార్థులను సమాజంలో ఉత్తములుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయురాలు షేక్ షరీఫాబీని అభినందించారు. ఆమె చేసిన సేవలను, విధులు నిర్వహించిన విధానాన్ని, అంకితభావంతో పనిచేసిన తీరును పలువురు వివరించారు. పొన్నూరు శాఖ పరిధిలో 75సంవత్సరాలు నిండిన సీనియర్ పెన్షన్ దారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు డి.వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి జి.ప్రభుదాసు, జిల్లా అధ్యక్షుడు కె.నరసింహారెడ్డి, సూరా రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి
## -డిప్యూటీ తహశీల్దార్ కుంచకర రాజా రమేష్ మోహన్

పొన్నూరు, డిసెంబర్ 17,ప్రభాతవార్త: రైతులకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికే కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామంలో



రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని, ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ కుంచకర రాజా రమేష్ మోహన్ అన్నారు. మండల పరిధిలోని జూపూడి గ్రామంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సుల గ్రామ సభలో ఆయన మాట్లాడారు. అపరిష్కృత భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రవేశపెట్టిన ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సదస్సులు అందజేసిన అర్జీలకు నెల రోజుల్లో పరిష్కారం ఉంటుందన్నారు. ఈ సదస్సుల్లో కేవలం భూమికి సబంధించిన సమస్యలకు సంబంధించిన అర్జీలను అందజేయాలని కోరారు. ముటేషన్ కోసం-11, పట్టాదారు పాసుపుస్తకాలు మార్పిడి కోసం-2, ఎఫ్‌లైన్ కోసం-3, అడంగల్ సవరణ కోసం-4, ఫ్యామిలీమెంబర్ సర్టిఫికెట్ కోసం ఒకరు, 22-ఎకి సంబంధించి మొత్తం 22అర్జీలు అందినట్లు రాజా రమేష్ మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ రామారావు, దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోండి

పొన్నూరు, డిసెంబర్ 17,ప్రభాతవార్త: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సది ్వనియోగం చేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకురాలు వి. రామకోటేశ్వరి కోరారు. మండల పరిధిలోని కొండముది, వడ్డిముక్కల గ్రామాల్లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రైతులు పండించిన ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల ద్వారా




విక్రయించుకొంటే గిట్టుబాటు ధర వస్తుందన్నారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనం కోసం పనిచేస్తోందన్నారు. రబీ సీజన్‌లో వేసుకోబోయే పంటలైన జొన ్న, మొక్కజొన్న, మినుము, పెసరలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనా పథకము కింద రైతులు పంట బీమా నమోదు చేసుకోవాలన్నారు. సంబంధిత వివరాలకు దగ్గర్లోని రైతు సేవా కేంద్రానిన సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రియాంక, వర్ష తదితరులు పాల్గొన్నారు.

# అబాకస్‌లో స్వర్ణపురి పట్టణ బాలుడికి ఎ2 కేటగిరి

**పొన్నూరు, డిసెంబర్ 17,ప్రభాతవార్త:** పొన్నూరు పట్టణం తెలగపాలెంకు చెందిన భాస్కర శ్రీవెంకటేశ్వర్‌కు అబాకస్, మెంటల్ క్యాలిక్యులేషన్ పోటీలో ఎ2 కేటగిరిలో మూడవ బహుమతి వచ్చిందని అబాకస్ శిక్షణా నిర్వాహకురాలు కె.అనూషా తెలిపారు. యువిఎం ఎఎస్ఎస్ ఆధ్వర్యంలో ఢిల్లీ యూనివర్సిటీలోఅబాకస్ మెంటల్ క్యాలిక్యులేషన్ పోటీలో ఈ బహుమతి సాధించినట్లు తెలిపారు. ఈ బహుమతి




పొందిన బాలుడిని పట్టణ ప్రముఖులు, బంధువులు, ఆప్తులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

# మహిళాభివృద్ధే రోటరీక్లబ్ ధ్యేయం
## క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రవి రాకేష్ దేవ్

పొన్నూరు, డిసెంబర్ 17,ప్రభాతవార్త: మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక స్వావలంభన సాధించాలన్నదే రోటరీక్లబ్ ముఖ్య ఉద్దేశమని రోటరీక్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రవి రాకేష్ దేవ్ అన్నారు.





రోటరీ సర్వీస్ సొసైటీ, రోటరీక్లబ్ జూబ్లీహిల్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో 16మంది మహిళలకు కుట్టు మిషన్లను ఉచితంగా పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రవి రాకేష్ దేవ్ మాట్లాడుతూ మహిళలు ఏ రంగంలో అయితే రాణిస్తారో ఆ రంగంలో వారిని ప్రోత్సహిస్తే అద్భుతమైన ఫలితాలు సాధిస్తారన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం అన్ని రంగాలలో బలపడుతుందన్నారు. ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా మహిళాభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ నాయకులు రామారావు, నారాయణం మేఘనాథ్, తోట భానుప్రసాద్, బండారుపల్లి శ్రీనివాసరావు, రమేష్, యాసం వీరయ్య, కారుమూరి శ్రీనివాస్ తదితరులున్నారు.

18-12Pg5.qxd:18-12Pg5.qxd 01/01/01 9:14 AM Page 1



# రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశానికి ఓటింగ్




'వన్‌నేషన్ వన్ ఎలక్షన్' కోసం రాజ్యాంగ సవరణ బిల్లు

**269 మంది అనుకూలం, 198మంది వ్యతిరేకం**

సభలో ప్రవేశపెట్టిన న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** 'వన్‌నేషన్ వన్ ఎలక్షన్' కోసం నిర్దేశించిన రాజ్యాంగసవరణ బిల్లును ఓటింగ్ మెజార్టీతో ఎన్డీయే సర్కారు లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈబిల్లుకు అనుకూలంగా 269 మంది ఎంపిలు ఓటువేయగా 198 మంది వ్యతిరేకిస్తూ ఓటువేసారు. మెజార్టీ ఎంపిలు రాజ్యాంగసవరణ బిల్లుకు మద్దతు ఇవ్వడంతో న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ఆమోదం పొందడం ద్వారా పార్లమెంటు, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహణకు వీలు కలుగుతుంది. మొత్తం 461 ఓట్లలో మూడింట రెండొంతులమెజార్టీ అవసరం అవుతుంది. అంటే 307మంది మద్దతు రావాలి. అయితే ప్రభుత్వం 269 ఓట్లు మాత్రమే సాధించింది. ఇక విపక్షం 198ఓట్లు సాధించింది. వన్‌నేషన్ వన్ ఎలక్షన ప్రతిపాదన మూడింట రెండొంతుల మెజార్టీని సాధించడంలో విఫలం అయిందని కాంగ్రెస్ ఎంపి మాణిక్కం ఠాగూర్ ప్రకటించారు. అంతే కాకుండా ఓటింగ్‌కు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను కూడా ఆయన పోస్టు చేసారు. ఠాగూర్ సహచ ఎంపి శశిథరూర్ కూడా ఓటింగ్ గణాంకాలను లేవనెత్తుతూ మెజార్టీ కూడగట్టలేకపోయిందని విమర్శించారు. నిజానికి బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి 293 మంది ఎంపిలున్నారు. విపక్ష కాంగ్రెస్‌కూటమి ఇండియాకు 234 మంది ఉన్నారు. ఎన్డీయేకు ఉన్న పూర్తి బలం కూడా మెజార్టీకి సరిపోదు. అయినా కూడా పాలకపక్షం నియంతృత్వంతో బిల్లులను ప్రవేశపెడుతోందని అన్నారు. మెజార్టీ తగ్గుతున్నందువల్లనే బిజెపి మిత్రపక్షాలు వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌నుంచి నలుగురు ఎంపిలు, అకాలిదళ్ నుంచి ఒకరు మద్దతునిచ్చారు. దీనితో ప్రధాని మోడీకి మరో తొమ్మిది మంది ఓట్లు అవసరం అయ్యాయి. ఇందుకోసం వ్యూహాత్మకంగా వ్యవహరించిన బిజెపి ముందు బిల్లును ప్రవేశపెట్టి ఆ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపిస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ లోక్‌సభ సభ్యుల సంఖ్య ఆధారంగా ఈ కమిటీలో సభ్యులుంటారు. మంగళవారం మధ్యాహ్నం 129వ సవరణ బిల్లును లోక్‌సభలో న్యాయశాఖమంత్రి ప్రవేశపెట్టారు. విపక్షాల తీవ్ర నిరసనల నినాదాల మధ్య ఈ బిల్లు ప్రవేశ పెట్టారు. కాంగ్రెస్‌నుంచి మనీష్ తివారి, సమాజ్‌వాది ఎంపి ధర్మేంద్రయాదవ్, టిఎంసి నుంచి కల్యాణ్ బెనర్జీ, డిఎంకె నుంచి టిఆర్ బాలులు ఈ బిల్లుప్రవేశ పెట్టిన తీరుపై విరుచుకుపడ్డారు. థాకరే శివసేన అధినేత ఉద్ధవ్‌థాకరే, ఎన్సీపీ శరద్‌పవార్ అధినేత శరద్‌చంద్ర పవార్‌లు కూడా ఈబిల్లును వ్యతిరేకించారు. టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ ఈ బిల్లుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. రాజ్యాంగ మౌలిక స్వరూపస్వభావాన్నే ఈ సవరణ బిల్లు మార్చివేస్తోందని లౌకికతత్వ వ్యతిరేక కసరత్తు అని మరింత నియంతృత్వ పోకడలకు దారితీస్తుందని అన్నారు. ప్రతి 15 ఏళ్లకు పదివేలకోట్లుకావాలనడం అధిక వ్యయం కాదా? ఎక్కడ ఖర్చు కట్టడిచేసినట్లని చెప్పిన టిఆర్‌బాలు జెపిసికి నివేదించాలని డిమాండ్ చేశారు. బిజెపి మిత్రపక్షాలు తెలుగుదేశం, షిండే శివసేన,జెడియు నితీష్ కుమార్‌పార్టీలు సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఏకకాలంలో ఎన్నికలు జరుపుకున్న అనుభవం ఉందని,సంపూర్ణ మద్దతిస్తున్నట్లు లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. కేవలం ఎన్నికల ప్రక్రియలో సంస్కరణల కోసమే ఈ చట్టాలను తెస్తున్నామని దీనివల్లసులభతరం అవుతుందని, రాజ్యాంగానికి,రాష్ట్రాలకు ఎలాంటి నష్టం ఉండబోదన్నారు.

## రష్యా లెఫ్టినెంట్ జనరల్ హత్యలో ఉక్రెయిన్ హస్తం



**కీవ్, డిసెంబరు 17:** సాయుధ బలగాల్లో ఓ ఉన్నతస్థాయి అధికారి బాంబు పేలుడులో ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. జీవ రసాయన ఆయుధాల రక్షణ దళానికి చీఫ్‌గా ఉన్న లెఫ్టినెంట్ జనరల్ ఇగోర్ కిరిలోవ్‌ను హత్య చేసింది తామేనని సెక్యూరిటీ సర్వీసెస్ ఆఫ్ ఉక్రెయిన్ (ఎస్‌బియు) వెల్లడించింది. స్పెషల్ ఆపరేషన్‌లో కిరిలోవ్‌ను అంతం చేశామని ఎస్‌బియు చెప్పినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. ఉక్రెయిన్ సైన్యంపై నిషేధిత రసాయన ఆయుధాల వినియోగానికి లెఫ్టినెంట్ జనరల్ కిరిలోవ్ అనుమతులు జారీ చేశారని ఉక్రెయిన్ ఇటీవల ఆరోపించింది. ఆయనను యుద్ధ నేరస్థుడిగా పరిగణిస్తున్నామని పేర్కొంది. ఇలా ప్రకటించిన కొన్ని గంటల్లోనే లెఫ్టినెంట్ జనరల్ లక్ష్యంగా దాడి జరిగింది. ఈ ఘటనలో కిరిలోవ్‌తోపాటు ఆయన సహాయకుడు ప్రాణాలు కోల్పోయారు. ఉక్రెయిన్‌పై దాదాపు మూడేళ్లుగా సాగుతున్న యుద్ధంలో రష్యా కోల్పోయిన అత్యంత సీనియర్ స్థాయి అధికారి ఈయనే కావడం గమనార్హం. ఇటీవల రష్యాకు చెందిన ఓ ఆయుధాల నిపుణుడు కూడా తన సొంత ఇంట్లో హత్యకు గురయ్యాడు.

2017 నుంచి రష్యా జీవ రసాయన ఆయుధాల రక్షణ దళానికి చీఫ్‌గా లెఫ్టినెంట్ ఇగోర్ కిరిలోవ్ కొనసాగుతున్నారు. ఉక్రెయిన్‌పై రసాయన ఆయుధాలను ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. డ్రోన్ల సహాయంతో ఉక్రెయిన్ సైనికులపై రసాయనాలు విడుదల చేస్తున్నారని, దీంతో అనేకమంది అనారోగ్యం బారినపడ్డారని ఉక్రెయిన్ భద్రతా విభాగం ఎస్‌బియు గతంలో పేర్కొంది. ఈ క్రమంలోనే జనరల్ కిరిలోవ్‌పై బ్రిటన్‌కూడా ఆంక్షలు విధించింది. రష్యా తరఫున అసత్యప్రచారాలు చేస్తున్న వ్యక్తిగా పేర్కొంది. అయితే, ఉక్రెయిన్‌పై రసాయన ఆయు ధాలను ఉపయోగిస్తున్నట్లు విస్తోన్న వార్తలను ఖండిస్తోన్న రష్యా జెలెన్‌స్కీ సేనలే ఈ తరహా దాడులకు ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడింది. ఇదిలా ఉంటే, మాస్కోకు సమీపంలో రిజియాన్స్‌కీ ప్రాస్పెక్టెలోని నివా సముదాయం వద్ద ఈ పేలుడు జరిగింది. ఓ స్కూటర్‌లో పేలుడు పదార్థాలు అమర్చినట్లు రష్యా దర్యాప్తు కమిటీ గుర్తించింది. ఈ పేలుడు ప్రదేశం అధ్యక్ష భవనం క్రెమ్లిన్‌కు కొంత దూరంలోనే ఉంది.

## వనౌటు ద్వీపంలో భారీ భూకంపం..ఎంబసీలు ధ్వంసం



**పోర్టువిలా, డిసెంబరు 17:** పసిఫిక్ ద్వీప దేశం వనౌటులో మంగళవారం భారీ భూకంపం సంభవించింది. దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలోఉన్న వనౌటు తీరంలో ఈ విపత్తు చోటు చేసుకుంది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.3గా నమోదైంది. దేశంలో అతిపెద్ద నగరమైన పోర్ట్‌విలాకు పశ్చిమాన 57 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్న ట్లు అధికారులు వెల్లడించారు. ఈ భూకంపం తర్వాత పలుమార్లు ఇదే ప్రాంతంలో 5.5 తీవ్రతతో ప్రకంపనలు సంభవించాయి. కొన్ని సెకన్లపాటు తీవ్రంగా కంపించడంతో దేశవ్యాప్తంగా ప్రజలు భయాందోళనకు గురయ్యారు. భూకంపం ధాటికి పలుచోట్లు భవనాలు నేలకూలాయి. పోర్ట్‌విలాలోని పలు దేశాల రాయబారకార్యాలయాలు ఉన్న భవనం తీవ్రంగా ధ్వం సమైంది. ఈ భవనంలోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో అమె రికా, ఫ్రాన్స్ సహా పలు దేశాల ఎంబసీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. భూకంపం వల్ల పైఅంతస్తులు కూలిపోవడంతో ఆ ఆఫీసులు భారీగా దెబ్బతిన్నాయి. దీంతో తమ కార్యకలాపాలను నిలిపి వేసినట్లు ఆయా ఎంబసీలు ప్రకటించాయి.

భూకంపం కారణంగా ఇప్పటివరకు ఒకరు మృతి చెందినట్లు తెలుస్తోంది. పలువురు గాయపడినట్లు సమాచారం. పూర్తి నష్టంపై ఇప్పుడే అంచనాకు రాలేమని అధికారులు చెబుతున్నారు. ప్రకంపనల నేపథ్యంలో ప్రభుత్వ వెబ్‌సైట్లు ఏవీ పనిచేయడంలేదు. పోలీసు స్టేషన్లు, ఇతర ప్రభుత్వ ఏజెన్సీల ఫోన్లు కలవడం లేదని పలు అంతర్జాతీయ మీడియాల్లో కథనాలు వెలువడుతున్నాయి. భూకంపం సమయంలో ప్రజలు పరుగెడుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

పసిఫిక్ మహాసముద్రంలోని 80 చిన్నచిన్న దీవుల సముదాయమే వనౌటు. ఇక్కడ 3.30 లక్షల మంది జనాభా ఉన్నారు. ఇది రింగ్ ఆఫ్ ఫైర్‌జోన్‌లో ఉండటంతో ఇక్కడ తరచూ ప్రకంపనలు సంభవిస్తుంటాయి. తాజా భూకంపంతో తీరంలో సునామీ హెచ్చరికలు కూడా జారీ చేశారు. అయితే, కొంతసేపటి తర్వాత వాటిని వెనక్కి తీసుకున్నారు.



## నిన్న పాలస్తీనా, నేడు బంగ్లాదేశ్ బ్యాగ్‌లు

### వినూత్నంగా ప్రియాంక గాంధీ సంఘీభావం

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** పార్లమెంటులో అరంగేట్రంచేసిన కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి, వాయనాడు ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా రోజురోజుకూ కొత్త గెటప్‌తో వస్తున్నారు. ముందురోజు పాలస్తీనా బ్యాగ్‌ను చేతధరించి వచ్చిన ప్రియాంక రెండోరోజు అంటే మంగళవారం బంగ్లాదేశ్ అని రాసి ఉన్న చేతిబ్యాగ్‌ను ధరించి పార్లమెంటు ఆవరణలో కనిపించి అందరినీ ఆకర్షించారు. బంగ్లాదేశ్‌లో దాడులకు గురవుతున్న హిందూ, క్రిస్టియన్ మైనార్టీలకు న్యాయం చేయాలని డిమాండ్‌చేస్తూ ఈ బ్యాగ్‌లను ధరించి పార్లమెంటుకువచ్చారు. ఈచేతిబ్యాగ్‌లతోనే ఎంపిలు కూడా నిరసన ప్రదర్శననిర్వహించారు. బంగ్లాదేశ్ మైనార్టీల వెన్నంటే మేం అన్న నినాదాలు రాసి ఉన్న బ్యాగ్‌లు ధరించి ప్రదర్శనలో పాల్గొన్నారు. వాయనాడు ఎంపి ప్రియాంక గాంధీ ఊదారంగ బ్యాగ్‌ను ధరించి పార్లమెంటులో కనిపించారు. ఆ బ్యాగ్‌పై బంగ్లాదేశ్‌లోని హిందూ, క్రిస్టియన్ల వెన్నంటే మేం ఉంటామని నినాదాలు రాసి ఉన్నాయి. ముందురోజు పాలస్తీనా వాసులకు సంఘీభావం ప్రకటించిన ప్రియాంక మంగళవారం బంగ్లాదేశ్‌లోని హిందూ క్రిస్టియన్ మైనార్టీలకు సంఘీభావం ప్రకటించారు. జీరో అవర్‌లో కూడా ప్రియాంక మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో దాడులకు గురవుతున్న మైనార్టీలకు రక్షణ కల్పించాలని డిమాండ్‌చేసారు. బంగ్లాదేశ్ ప్రభుత్వంతో వెంటనే చర్చించి ఆ వర్గాలకు న్యాయం చేయాలన్నారు.


## రేపు కాంగ్రెస్ ఎంపిలతో రాహుల్‌గాంధీ భేటీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ కెంపి రాహుల్‌గాంధీ ఈ నెల 19న తమ పార్టీ ఎంపిలతో భేటీ కానున్నారు. పార్లమెంట్ హౌస్ అన్నెక్సేలో ఈ భేటీ జరగనుంది. వన్ నేషన్, ఎన్ ఎలక్షన్ బిల్లు, రైతులకు కనీస మద్దతు ధర, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం తదితర అంశాలపై పార్లమెంట్‌లో అనుసరించాల్సిన విధానంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతున్నది. గౌతమ్ అదానీ అంశం, రైతులకు కనీస మద్దతు ధర తదితర అంశాలపై చర్చకు విపక్షాలు పట్టుబట్టడంతో సభలు వాయిదా పడుతూ వచ్చాయి. చివరకు ఈ నెల 13, 14 తేదీల్లో లోక్‌సభలో, ఈ నెల 16, 17 తేదీల్లో రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ జరిగింది. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 యేళ్లు పూర్తయిన సందర్భంగా పార్లమెంట్ ఉభయసభల్లో వాడీవేడి చర్చ జరిగింది. రాజ్యాంగాన్ని దేశ పరిస్థితులకు అనుకూలంగా మార్చకుండా కాంగ్రెస్ పాలకులు వందలకొద్ది సవరణలు చేస్తూ వచ్చారని ప్రభుత్వం విమర్శించింది. దేశం కోసం ఇంతవరకు ఏమీ చేయని బిజెపి మాకు రాజ్యాంగం గురించి పాఠాలు చెప్పడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఈ క్రమంలో ఈ నెల 19న రాహుల్‌గాంధీ కాంగ్రెస్ ఎంపిలతో భేటీ కానుండడటం ప్రాధాన్యం సంతరించుకుంది. రాజ్యాంగంపై చర్చ జరిగిన రెండు రోజులు మినహా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఇంతవరకు ఉభయ సభలు సజావుగా సాగలేదు. ఇకముందైనా సభాకార్యకలాపాలు సజావుగా సాగుతాయా లేదా? అనేది అనుమానంగా ఉన్నది.

## అధినేతల చేతుల్లో కీలుబొమ్మను కానేకాను..

### ఎన్సీపీ అజిత్ వర్గంనేత చగన్ భుజబల్ అసమ్మతిగళం



**నాసిక్, డిసెంబరు 17:** మహారాష్ట్ర మహాయుతిలో లుకలుకలు పతాకస్థాయికి చేరుతున్నాయి. మొదటగా షిండేశివసేనలో సీనియర్ ఎమ్మెల్యే తనకు బెర్త్‌రాకపోవడంతో పార్టీలోని అన్ని పదవులకు రాజీనామాచేసిన సంగతి తెలిసిందే. మరో 24గంటలకే ఇపుడు అజిత్‌పవార్ ఎన్సీపిలో బయలుదేరింది. సీనియర్ ఎన్సీపీ ఎమ్మెల్యే, సమతా పరిషద్ వ్యవస్థాపకుడు చగన్ బుజబల్ మంగళవారం పార్టీ అధ్యక్షుడు డిపూనయటి సిఎం అజిత్‌పవార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్ పటేల్‌లను విమర్శించారు. నేనేమీ వారిచేతిలో బొమ్మను కాదని కీలుబొమ్మను అసలే కాదని భుజబల్ స్పష్టంచేసారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు వెళ్లకూడదన్న లక్ష్యంతోనే ఆయన మంగళవారం తన సొంత ప్రాంతం నాసిక్‌కు వెళ్లిపోయారు. అనేకమంది తన మద్దతుదారులను కలిసిన చగన్ సమావేశం అయి ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతారని చెపుతున్నారు. ముఖ్యమంత్రి ఫడ్నవిస్ తనకు బెర్త్ ఇచ్చేందుకు సుముఖంగానే ఉన్నా అడ్డుకున్నది ఎవరన్నది తేల్చాల్సిందేనని చగన్ బాహాబాహీకి సిద్ధం అవుతున్నారు. అజిత్‌ఫవార్, ప్రఫుల్‌పటేల్‌లు తనతో మాట్లాడతామని చెప్పారని కానీ కనీసం తనను పిలవలేదని, అజిత్ లేదా ప్రఫుల్ కార్యాలయాల నుంచి ఎవ్వరూ కూడా తనను పిలవలేదని, నేనేమీ వారి చేతిలో కీలుబొమ్మను కాదని, నేను రాజీనామాచేస్తే తన నియోజకవర్గ ప్రజలకు నష్టం జరుగుతుందని, వారిచ్చిన ఆఫర్ మేరకు రాజ్యసభకు వెళితే తన ప్రజలను నష్టంచేసినవాడిని అవుతానన్నారు. వాళ్లిద్దరూ కూర్చోమంటే కూర్చుని, నిల్చోమంటే నిలుచునేవాడిని మాత్రం కాదని పార్టీ మొత్తం కార్యకర్తలందరితోను చర్చిస్తానని, తదుపరి ముందుకువెళ్లే విషయమై మాట్లాడతానని చగన్ భుజబల్ అన్నారు. కేబినెట్ బెర్త్ ఇచ్చేందుకు తనపేరును ఎవరు తిరస్కరించారో ముందు స్పష్టం చేయాలన్నారు. ఏపార్టీలో అయినా పార్టీచీఫ్ నిర్ణయం తీసుకుంటారని, బిజెపికి ఫడ్నవిస్ అయితే షిండే సేనకు ఏక్‌నాథ్‌షిండే, ఎన్సీపీకి అజిత్‌పవార్‌లు మాత్రమే నిర్ణయాధికారాలతో ఉంటారని భుజబల్ చెప్పారు. లోక్‌సభకు అడిగానని, నాపేరు లేదని, రాజ్యసభకు అడిగానని, తనపేరు అప్పుడు కూడా రాలేదన్నారు. పార్టీ ఎమ్మెల్యే మక్రంద్ పాటిల్ సోదరుడు నితిన్‌పాటిల్‌కు నామినేషన్ ఇచ్చారన్నారు. 40 ఏళ్లుగా తాను రాజకీయాల్లో ఉన్నానని ఆసమయంలోనే పార్టీ నాయకులు తనను రాష్ట్రానికఅ వసరమని, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయాలనికోరారన్నారు. పోటీచేసి గెలిచి చూపించానన్నారు. ఇపుడు పార్టీ తనకు రాజ్యసభ ఇస్తానంటున్నదని, మకరంద్‌పాటిల్‌కు కేబినెట్ పదవి ఇచ్చారని, ఆతని సోదరుడు నితిన్‌పాటిల్‌ను ఎంపిగా రాజీనామాచేయాలని కోరతామని చెపుతున్నారన్నారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి యాలావా ప్రజలు తనను గెలిపించారని అలాంటి వారికి ఎలా నష్టం చేస్తానని మండిపడ్డారు. ప్రతి ఒక్కరికీ మంత్రిపదవి పొందాలనే ఉంటుందని, తన సమస్య కేబినెట్ బెర్త్‌గురించి కాదని, తనను కించపరిచిన తీరు, అవమానించిన తీరే తనకు బాధకలిగిస్తోందన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తనంత తానుగా చగన్‌భుజబల్ నాసిక్ సీటునుంచి పోటీ చేస్తారని భావించారని,అన్ని ఏర్పాట్లు జరిగాయని, మద్దతదారులు వచ్చితనను కలిసారని, ఒక నెలరోజులు సమయం గడిచిన తర్వాత నాసిక్‌నుంచి తనపేరును ఉపసంహరిస్తున్నట్లు చెప్పారని భుజబల్ తనకు పార్టీ ఎలా గిఫ్ట్ ఇచ్చిందో చెప్పుకుంటూ వాపోయారు.

## తోషాఖానా కేసులో ఇమ్రాన్‌కు బెయిల్ పొడిగింపు



**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆయన భార్య బుష్రా బీబీకి రెండో తోషాఖానా కేసులో మంజూరుచేసిన బెయిల్‌ను జనవరి ఏడోతేదీవరకూ పొడిగించింది. 72 ఏళ్ల క్రికెట్‌నుంచి రాజకీయాల్లోకి వచ్చిన ఇమ్రాన్ ఖాన్‌పై మరికొన్ని కేసులు విచారణ జరుగుతున్నాయి. ఆయన భార్యను గత అక్టోబరులోనే విడుదలచేసారు. ఇస్లామా బాద్ హైకోర్టు ఆమె బెయిల్ అభ్యర్థనను మన్నించింది. అలాగే ఇస్లామాబాద్ కేంద్రంగా ఉన్న జిల్లాకోర్టున్యాయమూర్తి ముహ్మద్ అఫ్జల్ ముజోకా ఈబెయిల్‌పిటిషన్లను విచారించి బెయిల్‌ను పొడిగించారు. ప్రధానమంత్రికి విదేశాలనుంచి అందిన విలువైన బహుమతులను తక్కువ మొత్తం ముట్టచెప్పి నిబంధనలకు విరుద్ధంగా వాటిని ప్రైవేటు వ్యక్తులకు అధికధరలకు విక్రయించారన్న అభియోగాలు ఇమ్రాన్‌పై ఉన్నాయి. వాస్తవానికి ఈ విదేశీ విలువైన బహుమతులను తోషాఖానాలో డిపాజిట్ చేయాలి. ఈకేసులో భార్యాభర్తలిద్దరినీ చేర్చారు. ప్రత్యేక జడ్జి షారూక్ అర్జుమంద్ వారిద్దరిపైనా ఉన్న ఛార్జిషీట్‌ను కోర్టులో చదివి వినిపించారు. ఇద్దరిని చేర్చినతర్వాత ఈ కేసు విచారణనను డిసెంబరు 18కి వాయిదావేసారు. ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ మొత్తం 28 మంది సాక్షుల్లో నలుగురిని హాజరుపరుస్తామని చెప్పింది. సౌదీ అరేబియా పర్యటనకువెళ్లినపుడు మాజీ ప్రధానికి బుల్గారీ ఆభరణాల సెట్‌ను బహుమతిగా ఇచ్చారు. వాటిలో వేలి ఉంగరం, బ్రాస్‌లెట్, నెక్లెస్, చెవిరింగులు కూడా ఉన్నాయి. వీటి విలువ పాకిస్తానీ కరెన్సీలో సుమారు 75.7 మిలియన్‌రూపాయలుగా ఉంది. అయితే ఈ దంపతులు వీటి విలువను కావాలనే తక్కువచేసి చూపించారని, దీనివల్ల 32.9 మిలియన్ రూపాయలు ఖజానాకు నష్టం కలిగించారని ఆరోపించారు. ప్రభుత్వం గద్దెదిగిన తర్వాత ఇమ్రాన్‌పై కొన్ని డజన్లకొద్దీకేసులు నమోదయిన సంగతి తెలిసిందే. వాటిలోనే కొన్ని ఇపుడు విచారణకు వస్తున్నాయి. వాటిలో ఈ తోషాఖానా కేసు కూడా ఉంది.

## భావ్‌నగర్‌హైవేపై ప్రమాదం

### ఆరుగురు మృతి, పదిమందికి గాయాలు

**భావ్‌నగర్, డిసెంబరు 17:** ప్రైవేటు బస్సు డంపర్‌ట్రక్‌ను ఢీకొనడంతో ఆరుగురు చనిపోగా మరో పదిమందికి తీవ్ర గాయాలయ్యాయి. గుజరాత్‌లోని భావ్‌నగర్‌జిల్లా హైవేపై మంగళవారం ఉదయం ఈ ఘోర ప్రమాదం జరిగింది. త్రాపాజ్ గ్రామం వద్ద ఉదయం ఆరు గంటలకు జరిగిన ఈప్రమాదంలో బస్సుకు తీవ్రనష్టం జరిగింది. మహువానుంచి భావ్‌నగర్‌కు ఈ బస్సు వెళుతున్నట్లు ఎస్పీ హర్షద్‌పటేల్ తెలిపారు. ఈ బస్సు డంపర్‌ట్రక్కును వెనుక నుంచే వచ్చి ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలయినవారికి సమీపంలోని ఆసుపత్రిలో చికిత్స జరుగుతున్నదని, వారంతా ప్రమాదంనుంచి కోలుకుంటున్నారని అన్నారు. బస్సు కుడివైపు ముందుభాగంతీవ్రంగా దెబ్బతిన్నదని అందువల్ల ఎక్కువ మంది చనిపోయారని ఎస్పీ తెలిపారు.

## సమాజంలో ప్రతికూల అంశం ఒకటి జరిగితే 40 రెట్లు మంచి జరుగుతోంది

### ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్



**ముంబయి, డిసెంబరు17:** ప్రతి ఒక్కరు ఇగోను పక్కన పెట్టాలని లేకపోతే అగాధంలో పడిపోతారని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హితవు పలికారు. శాశ్వతమైన ఆనందాన్ని గుర్తించినప్పుడే నిస్వార్థమైన సేవ చేస్తారని, అదే ఇతరులకు సహాయపడే ధోరణిని పెంచుతుందని అన్నారు. మహారాష్ట్రలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సమాజంలో ప్రతిదీ తప్పుగా జరుగుతోందనే అభిప్రాయం కూడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో ఒక ప్రతికూల అంశం జరిగితే దానికి 40 రెట్లు మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయి. సానుకూల అంశాల గురించి అవగాహన కల్పించడం అవసరం. సేవ అనేది సమాజంలో శాశ్వతమైన నమ్మకాన్ని పెంచుతుంది. రామకృష్ణ పరమహంస అభిప్రాయం ప్రకారం మనలో రెండు 'నేను'లు ఉంటాయి. ఒకటి ముడిపదార్థం కాగా, మరొకటి పరిపక్వత చెందినది. పరిపక్వతతో కాకుండా ముడిపదార్థం గానే ఉంటామంటే అగాధంలో పడిపోతాం అని అన్నారు. అలాగే అన్ని వర్గాల సాధికారతే దేశం అభివృద్ధిని నిర్ధారిస్తుందని తెలిపారు. దేశ పురోగతికి దోహదపడేలా యువతను తీర్చిదిద్దాలని సూచించారు. గతంలో భగవత్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. దేవుళ్లమని మనకు మనం స్వయంగా ప్రకటించుకోకూడదని ఆ విషయాన్ని ప్రజలే నిర్ణయిస్తారు. కొంతమంది మెరుపులా మెరవాలని కోరుకుంటారు. కానీ పిడుగు పడిన తర్వాత మరింత చీకటిగా మారుతుందని గుర్తించరు అని నేతలను ఉద్దేశించి అన్నారు.

## బిజెపిలో సంస్థాగత ఎన్నికల ప్రక్రియ జోరు

### వచ్చే ఫిబ్రవరికల్లా నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడు



**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** బిజెపిలో సంస్థాగత ప్రక్రియ జోరందుకుంది. కొత్త అధ్యక్షుడి నియామకం అనివార్యం అవుతోంది. జోడుపదవుల నిర్వహణ బిజెపిలో విరుద్ధం కావడంతో ఇపుడు పార్టీజాతీయ అధ్యక్షుడుగాను, కేంద్ర ఆరోగ్య మంత్రి గాను కొనసాగుతున్న జగత్‌ప్రకాష్ నడ్డా కొనసాగుతున్నారు. అందువల్ల ఇపుడు కొత్త అధ్యక్షుడి నియామకం అనివార్యం అవుతోంది. ఇందుకోసం రాష్ట్రాల్లో సంస్థాగత ప్రక్రియ జోరందుకుంది. 60శాతం బిజెపి రాష్ట్ర అధ్యక్షుల పదవీకాలాలుముగిసాయి. వీటన్నింటికీ జనవరిలోనే ఎన్నికలు నిర్వహించి ఫిబ్రవరికల్లా జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు. అన్ని సజావుగా సాగితే బిజెపి జాతీయ అధ్యక్షుడిగా నడ్డాస్థానంలో కొత్తవ్యక్తి వస్తారు. తెరపైకి పలువురి సీనియర్ల పేర్లు ఉన్నప్పటికీ మహిళా నేతలు కూడా ఈ రేసులోకి వస్తున్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన స్మృతి ఇరాని, రాజస్థాన్‌మాజీ సీఎం వసుంధరరాజే పేర్లు ఉన్నాయి. ఇప్పటికే బిజెపిలో పటిష్టంగా విధులు నిర్వహిస్తున్న వినోద్‌తావ్డేపేరు కూడా వస్తోంది. ఇక మధ్యప్రదేశ్‌కు ప్రాధాన్యతనిస్తే కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌చేత రాజీనామాచేయించి ఆ పదవిని కట్టబెడతారన్న ప్రచారం కూడా సాగుతోంది. పలు రాష్ట్రాలకు ఇన్‌ఛార్జిగా పనిచేసిన మరో సీనియర్ నాయకుడు సునీల్ బన్సాల్‌లు కూడా ఈ పదవికోసం ఆశపడుతున్నట్లు సమాచారం. రాష్ట్రాల్లో పోలింగ్ ప్రక్రియ జనవరిలోనే పూర్తయిపోతుంది. దీనితో ఫిబ్రవరి నెలాఖరుకల్లా నడ్డాస్థానంలో కొత్త అధ్యక్షుడు రానున్నారు. 2020లో నియమితులయిన జెపినడ్డా మూడేళ్ల పదవీకాలం పూర్తి అయినా లోక్‌సభ, కొన్ని అసెంబ్లీల ఎన్నికలు కావడంతో ఆయన పదవీకాలాన్ని పొడిగించారు. అంతేకాకుండామూడోసారి మోడీ ప్రభుత్వం వచ్చినతర్వాత ఆయన్ను కేంద్రకేబినెట్‌లోకి కూడా తీసుకున్నారు. దీనితో నడ్డాస్థానంలో కొత్త అధ్యక్ష ఎన్నిక అనివార్యం అయింది. జెపినడ్డా హయాంలో పార్టీ జాతీయ స్థాయిలోకార్యక్రమాలు సజావుగానే కొనసాగించింది. ప్రతిపక్ష రాష్ట్రాల్లో పర్యటించి పార్టీకి పునరుత్తేజం కల్పించడంలో నడ్డా కీలకంగా వ్యవహరించారు. అనూహ్యంగా కేంద్ర మంత్రిపదవినుంచి తప్పించి మళ్లీ నడ్డాకే ఆ పదవిని అప్పగించినా ఆశ్చర్యంలేదని బిజెపి నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

## మణిపూర్‌లో సిఎం ప్రైవేట్ నివాసం వద్ద బాంబు.. నిర్వీర్యం చేసిన పోలీసులు

**ఇంఫాల్, డిసెంబరు 17:** మైతేయ్, కుకీ తెగల మధ్య చెలరేగిన ఘర్షణల తో ఈశాన్య రాష్ట్రం మణిపుర్ ఏడాదిన్నరగా అతలాకుతలమవుతూనే ఉంది. పటుచోట్ల హింసాత్మక ఘటనలు, బాంబుదాడులు, ఆందోళనలతో అట్టుడుకుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ముఖ్యమంత్రి నివాసం వద్దే బాంబు కనిపించడం తీవ్ర కలకలం సృష్టించింది. మణిపుర్‌లోని కొయిరెంగేయ్ ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌కు ప్రైవేట్ నివాసంఉంది. ఈ ఇంటికి కొన్ని మీటర్ల దూరంలో మంగళవారం తెల్లవారుఝామున ఓ మోర్టార్ బాంబును గుర్తించారు. దీంతో స్థానికులు భయాందోళనకు గురై పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు బాంబును నిర్వీర్యం చేశారు. అయితే ఘటన సమయంలో సిఎం నివాసంలో లేరని సమాచారం.

## విస్కాన్సిన్ మాడిసన్ స్కూలులో కాల్పులు: ఐదుగురు మృతి



**విసాన్సిన్, డిసెంబరు 17:** అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి తుపాకుల మోత మోగింది. విస్కాన్సిన్‌లోని మాడిసన్‌లో ఉన్న అబండంట్ క్రైస్తవ పాఠశాలలో కాల్పులు చోటుచేసు కున్నాయి. 12వ తరగతి చదువుతున్న ఒక అమ్మాయి ఈ ఘటనకు కారణమైనట్లు పోలీసులు తెలిపారు. ఈ కాల్పుల్లో ఐదుగురు చనిపోయారు. మరో ఐదుగురు గాయపడ్డారు. వారిని స్థానిక ఆసుపత్రులకు తరలించారు. నిందితురాలు మృతుల్లో ఉందని పోలీసులు తెలిపారు. మృతులు విద్యార్థులా లేదా సిబ్బందా అనే విషయం తెలియాల్సి ఉంది. కాల్పులు ఘటనకు సంబంధించి దేశాధ్యక్షుడు బైడెన్‌కు అధికారులు సమాచారం అందించారు. 400 మంది విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో కాల్పుల ఘటనతో ఒక్కసారిగా భయాందోళనలు చోటు చేసుకున్నాయి. భారీ ఎత్తున పోలీసులు వాహనాలు, అంబులెన్స్, ఫైరింజన్లు పాఠశాలలో మొహరించాయి. ఘటనపై మాడిసన్ పోలీసులు దర్యాప్తుచేపట్టారు. తాజా ఘటనతో అగ్రరాజ్యంలో మరోసారి తుపాకి సంస్కృతిపై చర్చ సాగింది. తుపాకీ నియంత్రణ పాఠశాలలభద్రత యుఎస్‌లో ప్రధాన రాజకీయ సామాజిక సమస్యగా మారింది. ఇటీవల కాలంలో అమెరికాలో పాఠశాలల్లో కాల్పుల ఘటనలు పెరుగుతూ వస్తున్నాయి. ఈ ఏడాదిలో మొత్తం 322 కాల్పుల ఘటనలు చోటుచేసుకున్నట్లు తేలింది.

## అమృత్‌సర్ పోలీస్‌స్టేషన్ సమీపంలో పేలుడు, తమ పనేనంటూ గ్యాంగ్‌స్టర్ జీవన్ ఫౌజీ పోస్ట్



**పంజాబ్, డిసెంబరు 17:** పంజాబ్‌లో పేలుడు కలకలం సృష్టిస్తోంది. అమృత్‌సర్‌లోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం తెల్లవారుఝామున 3 గంటలకు పోలీస్‌స్టేషన్ సమీపంలో పేలుడు సంభవించింది. అయితే స్టేషన్‌లో ఎటువంటి పేలుడు జరగలేదని ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని పోలీసులు స్పష్టం చేశారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మరోవైపు ఈ పేలుడు తమ పనేనంటూ జర్మనీకి చెందిన గ్యాంగ్‌స్టర్ జీవన్ ఫౌజీ సామాజిక మాధ్యమాల్లోపోస్ట్ చేశారు. దీంతో పోలీసులు 10 మంది అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 4న అమృత్‌సర్‌లోని మజితా పోలీస్‌స్టేషన్‌లోనూ పేలుడు సంభవించింది. రాష్ట్రంలోని పోలీస్‌స్టేషన్‌లలో ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడం ఇది ఆరోసారి కావడం గమనార్హం.

18-12Pg6exHMNWJQE.qxd:18-12Pg6exHMNWJQE.qxd 01/01/01 9:54 AM Page 1



# కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు కృష్ణదేవరాయలు



నిర్మలా సీతారామన్ కు బొకే అందిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, లావు కృష్ణదేవరాయలు

**ఉరవకొండ, డిసెంబర్ 17 ప్రభాతవార్త** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కలిసారు. దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం ఆయన టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు కృష్ణదేవరాయలతో కలిసి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. రాష్ట్ర బడ్జెట్ ను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇటీవలే ప్రవేశ పెట్టింది. రాష్ట్ర ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పయ్యావుల కేశవ్ తొలిసారి రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర మంత్రిని కలిసి సమావేశమైన మంత్రి పయ్యావుల కేశవ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, కేంద్ర ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు పై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో చర్చించారు.

# గత పాలనలో జరిగిన భూ అక్రమాలను నివారించేందుకే రెవెన్యూ సదస్సులు: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**సంబేపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త..** ప్రజల భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని 35 రోజుల్లో వినుతులకు పరిష్కారాలు చూపుతామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు మంగళవారం సంబేపల్లి మండలం గుట్టపల్లి శెట్టి పల్లెలో జరిగిన గ్రామ రెవెన్యూ సదస్సులో మండల నాయకులు అధికారులతోకలిసి మంత్రి పాల్గొన్నారు ప్రజల నుండి వినతల స్వీకరించారు కార్యక్రమంలో ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని నోడల్ ఆఫీసర్ డమా పీడీ వెంకటరత్నం చదివి వినిపించారు ఈ సందర్భంగా మంత్రి మండేపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత పాలనలో ఎక్కడా జరిగిన విధంగా మన రాష్ట్రంలో భూ అక్రమంలో జరిగాయని వాటిని నివారించేందుకే గ్రామ సభలో నిర్వహించడం జరుగుతుందన్నారు ఇది రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వమని రైతుల మేడకు ఉరితాడు బిగించే ల్యాండ్ టైటిలింగ్ ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల్లోనే రద్దు చేయడం జరిగిందన్నారు ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని పేదల భూములు ఆక్రమించుకున్న గుండాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారుఈ రెవెన్యూ సదస్సులో ప్రజలు ఇచ్చిన అర్జీలలో సత్వర పరిష్కారానికి వీలైన వి వెంటనే పరిష్కరిస్తామన్నారు తక్షణమే పరిష్కరించలేనివి పరిశీలించి 35 రోజుల్లో తప్పక పరిష్కరిస్తామని తెలియజేశారు గడిచిన 5 ఏళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యలు అధికమయ్యాయి అన్నారు కొందరు దౌర్జన్యాలతో తమ భూములు ఆక్రమించుకుంటున్నారు అంటూ బాధితులు తమ ప్రభుత్వానికి వివిధ కార్యక్రమాల ద్వారా వినతి పత్రాలు అందజేశారన్నారు భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారన్నారు ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యల శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు శ్రీకారం చుట్టిందన్నారు ఈ సదస్సులో గ్రామీణ ప్రజలకు రైతులకు గొప్ప సదవకాశమని ఈ సదస్సులను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని కోరారు జిల్లాలోనే రెవెన్యూ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసే భూ సమస్య పరిష్కారానికి సిద్ధ శుద్ధితో పనిచేయాలన్నారు.

## జగన్‌కు ఇచ్చిన ఫర్నిచర్ విషయంలో కౌంటర్ వేయండి - హైకోర్టు

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం కోసం ప్రభుత్వం ఇచ్చిన ఫర్నిచర్‌ను వెనక్కి తీసుకెళ్లాలని వాటిలో కొన్నింటి విలువ ఖరారు చేస్తే సొమ్ము చెల్లిస్తామంటూ తాము చేసిన విజ్ఞప్తిని జీఏడీ అధికారులు స్పందించడం లేదంటూ వైకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యంపై పై హైకోర్టు విచారణ జరిపింది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ప్రభుత్వం ఈ అంశంపై స్పందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసిందిజపూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాధారణ పరిపాలనశాఖ ముఖ్యకార్యదర్శి, డిప్యూటీ సెక్రటరీకి నోటీసులు జారీ చేసింది. విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ ఈ ఉత్తర్వులిచ్చారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు..

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీ కేంద్రాల్లో వంట నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఇండక్షన్ స్టవ్‌లను అందుబాటులోకి తీసుకురానుంది. తొలి విడతగా 11400 కేంద్రాలకు వీటి సేకరణకు అనుమతిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకుగాను ఒక్కో కేంద్రానికి రూ.8344 ఖర్చు చేయనుంది. ఇండక్షన్ స్టవ్‌ల నిర్వహణకు గాను లోడ్ డెవలప్‌మెంట్ ఛార్జీల కింద ఒక్కో కేంద్రానికి రూ.2050 కేటాయించింది. ఈ స్టవ్‌ల సేకరణ బాధ్యతను ఈఈసీఎల్‌కు అప్పగించనుంది. ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఇంధన వినియోగంలో భాగంగా ఇండక్షన్ స్టవ్‌లను ప్రోత్సహిస్తుంది. ఈ విషయాన్ని స్వయంగా సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## పైప్డ్ గ్యాస్ రాజధానిగా అమరావతి

### - ప్రభుత్వాధికారులతో పీఎన్‌జీఆర్‌బీ ప్రతినిధుల భేటీ

**విజయవాడ.డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే మొత్తం పైప్డ్ గ్యాస్ వినియోగించే రాజధాని నగరంగా అమరావతిని చేస్తామని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధికారులు ప్రతిపాదనలతో ముందుకొచ్చారు. పెట్రోలియం అండ్ నేచరల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు (పీఎన్‌జీఆర్‌బీ) సభ్యులు ఎ. రమణ కుమార్ నేతృత్వంలో ప్రతినిధుల బృందం మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో తాము చేపడుతున్న గ్యాస్ పైపులైన్ల నిర్మాణం తదితర ప్రాజెక్టుల గురించి చర్చించారు. అమరావతి రాజధాని నగరాన్ని దేశంలో మొట్టమొదటి పూర్తి పైప్డ్ గ్యాస్ నగరంగా చేయాలని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతిపాదించిన విషయాన్ని ప్రభుత్వం ముందుంచారు. గుజరాత్ గాంధీనగర్ జిల్లాలోని గుజరాత్ ఇంటర్నేషనల్ ఫిన్‌టెక్ సిటీ (గిఫ్ట్) నగరంలో గ్యాస్ మొదలు విద్యుత్తు, టెలీకాం కేబుళ్ల వరకు అన్నీ కూడా అండర్ గ్రౌండ్ లో ఉంటాయని, అక్కడ ఆవాసాలకు, వ్యాపార సముదాయలకు, సంస్థలు అన్నిటికీ కూడా పూర్తి పైప్డ్ గ్యాస్ అందించబడుతోందని చెప్పారు.

అదే తరహాలో అమరావతి రాజధాని నగరంలో కూడా పూర్తిగా పైప్డ్ గ్యాస్ అందించి రాజధానిని దేశంలో మొట్టమొదటి పైప్డ్ గ్యాస్ రాజధానిగా చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని పీఎన్‌జీఆర్బీ ప్రతినిధులు తెలిపారు. దీనికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ సమ్మతి తెలియజేశారు.

## విజయసాయిరెడ్డి పై పోరాడుతున్నందుకు బదలీ చేయించారు

### - నాభార్యను లోబర్చుకొని రూ.1500ల కోట్ల భూములు కొల్లగొట్టారు
### - మంత్రి నారా లోకేష్‌కు కళింగిరి శాంతి భర్త మదన్మోహన్ వినతి




**మంగళగిరి,డిసెంబర్ 17,ప్రభాతవార్త :** ఎంపి విజయసాయిరెడ్డి తన భార్యను లోబర్చుకొని విశాఖపట ్నంలోని రూ.1500కోట్ల విలువైన భూములు కొల్లగొట్టారని, ఆయన అక్రమాలు, అసాంఘీక కార్యకలాపాలపై పోరాడుతున్నందుకు తనను ఇటీవల హైదరాబాద్ నుంచి కోల్‌కత్తాకు బదిలీ చేయించారని సస్పెన్షన్ కు గురైన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కళింగిరి శాంతి భర్త మదన్మోహన్ ఆవేదన వ్యక్తంచేశారు. ఉండవల్లి నివాసంలో ప్రజాదర్బార్‌కు విచ్చేసిన మదనో ్మహన్ ...మంత్రి నారా లోకేష్‌ను కలసి తనగోడును వెళ్ళబోసుకున్నారు. నేను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకింగ్ (ఐఐపి)లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాను. ఎంపి విజయసాయిరెడ్డి, అడ్వకేట్ సుభాష్‌లు తన భార్య కళింగిరి శాంతిని లోబర్చుకొని విశాఖలో ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు పెద్దఎత్తున భూములు కొల్లగొట్టారని ఆరోపించారు. ఎంపి విజయసాయిరెడ్డి నా భార్య శాంతితో రహస్యంగా సహజీవనం చేసి మగబిడ్డను కన్నారని ఆరోపించారు. తనకు న్యాయం చేయాల్సిందిగా రాష్ట్రపతి, ప్రధాని కార్యాలయాలతో పాటు రాష్ట్ర హోంమంత్రి, డిజిపిలను కలసి విన్నవించాను. ఇప్పటివరకు నాకు న్యాయం జరగలేదని నారా లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. ఎంపి విజయసాయిరెడ్డి కి డిఎన్ఎ పరీక్షలు నిర ్వహిస్తే నిజాలు బయటపడతాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో శాంతి అసిసె ్టంట్ కమీషనర్‌గా పనిచేసిన కాలంలో రూ. 20కోట్లకు పైగా అక్రమాస్తులు సంపాదించింది. కుంచనపల్లిలో రూ. 4కోట్ల విలువైన విల్లా, జగన్ ఇంటి సమీపంలో రూ. 3కోట్ల విలువైన ఇల్లు, విశాఖ సాగర్ నగర్లో ట్రిపుల్ బెడ్‌రూమ్ ప్లా ్లట్‌తో పాటు ఆమెకు విలాసవంతమైన కార్లు ఉన్నాయి. విశాఖలో విజయసాయి, సుభాష్. తన భార్య శాంతి కలసి కొట్టేసిన రూ.1500కోట్ల భూములపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

## మార్చిలోపు పంచాయతీలకు బ్రాడ్ బ్యాండ్ సర్వీసులు భారత్ నెట్2 ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తాం :ఫైబర్‌నెట్ ఎండీ కె. దినేష్ కుమార్

**విజయవాడ.డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** మార్చి నెలాఖరులోపు రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు బ్రాడ్ బ్యాండ్ సేవల సదుపాయం కల్పిస్తామని భారత్ డిజిటల్ నిధి అధికారులకు ఏపీ ఫైబర్‌నెట్ ఎండీ కె. దినేష్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో డిజిటల్ భారత్ నిధి నిధులతో చేపడుతున్న భారత్‌నెట్2 ప్రాజెక్టు పనుల ప్రగతి గురించి మంగళవారం విజయవాడలోని బీఎస్ ఎన్ ఎల్ ప్రధాన కార్యాలయంలో సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో ఏపీ ఫైబర్ నెట్ ఎండీ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో భారత్ నెట్ ప్రాజెక్టు పనుల ప్రగతి గురించి వివరించారు. 2025 మార్చి నెలాఖరులోపు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని గ్రామ పంచాయతీలకు బ్రాడ్ బ్యాండ్ సర్వీసుల సదుపాయం కల్పించాలనేది రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, ఈ మేరకు పనులు వేగవంతంగా చేపడుతున్నామని తెలిపారు. భారత్ నెట్ పథకంలో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలోని 15వేల మందికి ఫైబర్ నెట్ ద్వారా బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ కల్పించామన్నారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరులోపు మరరో 11,254 పంచాయతీలకు బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ




ప్రాజెక్టు పనుల ప్రగతి గురించి జరిగిన సమీక్షలో ఏపీ ఫైబర్‌నెట్ ఎండీ కె. దినేష్ కుమార్

కల్పిస్తామని తెలిపారు. భారత్‌నెట్2 పథకం కింద అన్ని పంచాయతీలకు బ్రాడ్ బ్యాండ్ కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం దేశంలో ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని తెలిపారు. డిజిటల్ పంచాయతీల దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని చెప్పారు. భారత్ నెట్ అమలు భేష్ ఆంధ్రప్రదేశ్‌లో భారత్ నెట్ ప్రాజెక్టు పనులు అమలు తీరుపై కేంద్ర ప్రభుత్వం సంతృప్తి వ్యక్తం చేసింది. డిజిటల్ భారత్ నిధి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సంజయ్ కుమార్ వర్షనే మాట్లాడుతూ ఏపీలో భారత్‌నెట్2 ప్రాజెక్టు పనులు బాగా జరుగుతున్నాయన్నారు. నిర్దిష్ట లక్ష్యామేరకు ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలన్నారు.

## అంతరాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్ల ముఠాలో ముగ్గురు ప్రధాన స్మగ్లర్లు అరెస్టు

### - సుమారు రూ. 3.5 కోట్ల విలువ గల 155 ఎర్రచందనం దుంగలు స్వాధీనం - ఎస్పి ఎల్. సుబ్బరాయుడు

**తిరుపతి కార్పొరేషన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త** అంతరాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్ల ముఠాలో ముగ్గురు ప్రధాన స్మగ్లర్లను అరెస్టు చేసి సుమారు 3.5 కోట్ల విలువ గల 155 ఎర్రచందనం దుంగలు, మారుతీ బ్రీజా కారును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా ఎస్పి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎర్రచందనం టాస్క్‌ఫోర్సు ఎస్పి పి. శ్రీనివాస్ వారి పర్యవేక్షణలో టాస్క్‌ఫోర్సు సిబ్బంది అన్నమయ్య జిల్లా సానిపాయ ప్రాంతంలో ఇద్దరు ఎర్రచందనం ముద్దాయిలను అరెస్టు చేసి విచారించగా, వారి ద్వారా గుజరాత్ గోడౌన్ పై సమాచారం తెలిసింది. స్థానిక పోలీసులు సహాయంతో గుజరాత్‌లోని దీసా పట్టణానికి చెందిన ఉత్తమ్ కుమార్ నందకిషోర్ అలియాస్ సోని, అతని స్నేహితులు జోషి హన్స్ రాజ్ విర్జాయ్ అలియాస్ జోషి హన్స్ రాజ్, పటాన్ పట్టణానికి చెందిన పరేష్ జీ కాంతిజీ ఠాకూర్ అలియాస్ ఠాకూర్

పెరేష్ జీలను అరెస్టు చేసారు. ప్రధాన స్మగ్లర్లను అరెస్టు చేయడానికి దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ఈ అంతర్రాష్ట్ర ముద్దాయిలపై దర్యాప్తు చేస్తున్నామని అవసరమైతే వీరిపై పిడి యాక్ట్ ప్రయోగించి, ఎర్రచందనం స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట వేస్తామన్నారు.

# మంగళగిరి చేనేతకు బ్రాండ్ అంబాసిడర్ మంత్రి లోకేష్

### - రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మంగళగిరి శాలువా బహూకరణ



**మంగళగిరి,డిసెంబర్ 17,ప్రభాతవార్త :** మంగళగిరి చేనేతలంటే ఆయనకు వల్లమాలిన అభిమానం. చేనేతలు తమ ఆత్మబంధువులని చెప్పేమంత్రి నారా లోకేష్ కేవలం మాటలకు మా త్రమే పరిమితం కాకుండా ఆచరణలో అభిమానాన్ని చూపుతుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే మంగళగిరి చేనేతలకు మంత్రి లోకేష్ తోపాటు ఆయన భార్య బ్రాహ్మణీ, తల్లి భువనేశ్వరీ అనధికార బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు. అవకాశం వచి ్చన ప్రతిసారీ మంగళగిరి చేనేత వస్త్రాలను ప్రమోట్ చేస్తున్నారు. తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎయిమ్స్ లో కాన ్వకేషన్ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మంగళగిరి చేనేతలు నేసిన శాలువాను ఆమెకు బహుకరించారు. గతంలో ప్రధాని నరేంద్రమోడీ, ఇతర ప్రముఖులను కలసినప్పుడు కూడా ఆయన మంగళగిరి శాలువాలతోనే వారిని సత్కరించారు. లోకేష్ భార్య బ్రాహ్మణీ, తల్లి భువనేశ్వరీ మంగళగిరి చీరలను ధరిస్తూ వాటి ప్రాశస్త్యాన్ని ప్రమోట్ చేస్తూ వస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రతిపక్షంలో ఉండగానే మంత్రి లోకేష్ మంగళగిరిలో వీవర్స్ శాలను ఏర్పాటుచేసి, ఇక్కడి చేనేతలు తయారుచేసిన వస్త్రాల మార్కెటింగ్‌కోసం టాటా టనేరియాతో అనుసంధాన వ్యవస్థను ఏరా ్పటుచేశారు. పతనావస్థకు చేరుతున్న మంగళగిరి చేనేతను పునరుజ్జీవింప చేసేందుకు మంత్రి లోకేష్ చేస్తున్న కృషి మంగళగిరిలోని చేనేతలు మురిసిపోతున్నారు.

## గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయుల వినూత్న నిరసన - భిక్షమెత్తుతూ ప్రదర్శన



**విజయవాడ, డిసెంబర్ 17, ప్రభాత'వార్త' :** రాష్ట్ర ప్రభుత్వంకు తామెన్ని సార్లు మొరపెట్టుకున్నా తమ గోడు వినటం లేదని వాపోతున్న గిరిజన గురుకుల ఉపాధ్యాయులు మంగళవారం వినూత్నరీతిలో నిరసన ప్రదర్శన చేశారు. తాడేపల్లి గిరిజన గురుకుల హెడ్ ఆఫీస్ వద్ద వారు ఈ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తమను ఔట్‌సోర్సింగ్ నుండి కాంట్రాక్టు పద్ధతిలోకి మార్చాలని, తమ న్యాయమైన సమస్యలు నెరవేర్చాలని, 2022 పిఆర్‌సి ప్రకారం జీతాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ మల్లికార్జున నాయక్, రాష్ట్ర సలహాదారులు పరమేశు, రామకృష్ణ, మల్లికా తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా రోడ్ల మరమ్మతు పనులు :మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి

**విజయవాడ.డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** జనవరి తొలి వారం నాటికే లక్ష్యాన్ని చేరుకునే విధంగా ప్రణాళికలు రచించుకోవాలని రోడ్లు భవనాల శాఖా మంత్రి బిసి జనార్ధనరెడ్డి స్పష్టం చేసారు. రోడ్డుమరమ్మతు పనుల్లో వెనుకబడ్డ డివిజన్ లలో పనులు తిరిగి పుంజుకునే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంక్రాంతి నాటికి రహదారుల మరమ్మతు పనులను పూర్తి చేయాలన్నారు. గుంతల రహిత రహదారుల లక్ష్యం ఖచ్చితంగా చేరుకోవాల్సిందేనన్నారు. ఆర్ అండ్ బీ శాఖ అధికారులకు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.. మంగళవారం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన రహదారులను అందించాలనే ఆలోచనతో ప్రభుత్వం పనిచేస్తోందని, కాబట్టి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు సూచించారు.

రోడ్ల మరమ్మతుల పనులకు సంబంధించి డివిజన్ల వారీగా క్షేత్రస్థాయి నుంచి అందుతున్న రోజు వారి ప్రగతి వివరాలపై ఆయా డివిజన్ల అధికారులతో మంత్రి మాట్లాడారు. కొత్త ఏడాదిలో ప్రజలకు మంచి రోడ్లు అందించాలనే ఆలోచనతో జనవరి తొలి వారం నాటికే పనులు పూర్తి చేయాలనే ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. నూతన సంవత్సరంలో ప్రజల నుంచి రోడ్లకు సంబంధించి ఏ విధమైన విమర్శలకు తావులేకుండా పనిచేయాలన్నారు.

## దుర్గమ్మ భక్తుల సేవలో బ్యాటరీకార్

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 17, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ దర్శనానికి వచ్చే దివ్యాంగ భక్తులకు సేవలందించడానికి గాను బ్యాటరీ కార్‌ను సిటీయూనియన్ బ్యాంక్ విరాళంగా అందించింది. మంగళవారం భవానీపురం బ్యాంక్ రీజనల్ మేనేజర్ వేమూరి రమేష్‌కుమార్, బ్యాంక్ మేనేజర్ హరిహరన్, బ్యాంక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరుగురు కూర్చొనే ఈ బ్యాటరీకార్ పనితీరును ఇఓ పరిశీలించారు. టెస్ట్ డ్రైవ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సిటీయూనియన్ బ్యాంక్ ఎండి, సిఇఓ ఎన్ కామకోడి ను అభినందిస్తూ ఆయనకు ఎల్లప్పుడు శ్రీ అమ్మవారి కృపాకటాక్షలు వుండాలని ఆకాంక్షించారు. అనంతరం బ్యాంక్ అధికారులకు దుర్గమ్మ వారి దర్శన ఏర్పాట్లు చేసి, ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మవారిని మంగళవారం కేంద్రమంత్రి ప్రతాపరావు జాదవ్ దర్శించుకున్నారు. అలాగే రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యాం సుందర్ దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఓ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు. దుర్గమ్మ ఆలయంలో మంగళవారం



హైకోర్టు న్యాయమూర్తికి దుర్గమ్మవారి జ్ఞాపిక నందిస్తున్న ఇఓ

తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీ శివ లలిత భారతనాట్య కళాక్షేత్రం బృందం, ఆచార్యులు పిండి మల్లికా నేతృత్వంలో ముదాకరం, పుష్పాంజలి, అఖిలాండేశ్వరి, వీణాపుస్తక ధారిణే, శివతాండవం, కాలభైరవఅష్టకం, మూషిక వాహనం, నాగస్తుతి, గరుడగమన, ప్రణవంలో కొలువైన, అయిగిరి నందిని లకు అనుగుణంగా ఐశ్వర్య, నిక్షిత, దేదీవ్య, సాయిజశ్విత, లాస్య, హేమశ్రీ, పూర్విక, ఛాయాదీప్తి, లోహిత, తన్వి, కాలేక్య, హృషికేష్, తన్మయి, ప్రజ్ఞ, సుహర్షిణి లు నృత్యనీరాజనాలర్పించి భక్తులను ఆకట్టుకున్నారు

## ఐదేళ్లలో అన్నీ విద్యుత్ బస్సులే- ఆర్టీసి ప్రణాళిక సిద్ధం

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీఎస్‌ఆర్టీసీ విద్యుత్ బస్సులను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకుని రావాలని భావిస్తోంది. అందుకు అనుగుణంగా కార్యచరణ రూపొందిస్తుంది. వచ్చే ఐదేళ్లలో డీజిల్ బస్సులన్నీ పక్కన పెట్టి వాటి స్థానంలో విద్యుత్ బస్సులు తీసుకోవాడానికి ప్రణాళిక సిద్ధం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఒక్కో బస్సుకు రూ.35 లక్షల మేర ఆయా కంపెనీలకు నేరుగా సబ్సీడీ ఇస్తుంది. కేంద్ర గృహ పట్టణాభివృద్ధి వ్యవహారాలశాఖ వీటికి టెండర్లు పిలిచి , బస్ కంపెనీలను ఎంపిక చేసి ,వాటికి కి.మీ కు ఎంత ధర చొప్పున చెల్లించాలో నిర్ణయిస్తుంది. ఈ పథకం కింద పుణ్యక్షేత్రమైన తిరుపతికి అదనంగా 300 విద్యుత్ బస్సులను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి వ్యవహారాలశాఖ మంత్రికి లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన విద్యుత్ వాహనాల విధానం 2024-29కి అనుగుణంగా 2029 నాటికి సంస్థలో అన్నీ విద్యుత్ బస్సులే నడపాలని భావిస్తున్నారు. అప్పటికల్లా ఆర్టీసీ సొంత బస్సులు 10155 అద్దెవి 2562 కలిపి మొత్తం 12717 బస్సులూ విద్యుత్‌వే ఉండాలని ప్రణాళిక రూపొందిస్తున్నారు. ప్రస్తుత మోటారు వాహన చట్టం ప్రకారం 15 ఏళ్లు దాటిన ప్రభుత్వ వాహనాలను తుక్కు గా మార్చాలి. వచ్చే ఐదేళ్లలో 2537 బస్సులకు 15 ఏళ్లుదాటుతుంది . వీటిని తుక్కుగా మార్చి , వాటి స్థానే విద్యుత్ బస్సులు తీసుకోనున్నారు. 12 లక్షల కి.మీ తిరిగిన ఏసీ బస్సులు 10 లక్షల కి.మీ తిరిగిన సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్‌లు, 8 లక్షల కి.మీ నడిచిన ఎక్స్‌ప్రెస్‌లు. 6.5 లక్షల కి.మీ ప్రయాణించిన తిరుమల ఘాట్ సర్వీసులు, 8లక్షల కి.మీ పూర్తియిన మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు, 12 లక్షలకి.మీ దాటిన పల్లెవెలుగు, 13 లక్షల కి.మీ తిరిగిన సిటీ ఆర్డినరీ బస్సులను పక్కన పెట్టాలి. వచ్చే ఐదేళ్లలో ఇలాంటివి 5731 బస్సులను పక్కనపెట్టనున్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా 53 బార్లకు నోటిఫికేషన్

**విజయవాడ.డిసెంబరు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సంవత్సర కాలపరిమితితో రాష్ట్రవ్యాప్తంగా 53 బార్ల లైసెన్స్ ల కొరకు వేలము ద్వారా మంజూరు చేయనున్నట్లు మద్యనిషేద మరియు అబ్కారీ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్, ఐఏఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. =ఒక సంవత్సర కాల పరిమితితో గల బార్ల లైసెన్స్ లను అనగా 01.12.2024 నుండి 31.08.2025 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 53 బార్లకు వేలము నిర్వహిస్తున్నామని ఆసక్తి గల ఔత్సాహికులు ఈ వేలంలో పాల్గొనాలని కోరారు. లైసెన్స్ ఫీజు, నాన్ రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు బిడ్ అమౌంట్ ను చెల్లించడంలో ఎవరైతే విఫలమయ్యారో వారి బార్లను వేలం ద్వారా ఔత్సాహికులకు ఇవ్వనున్నామన్నారు. బార్ల కేటాయింపు పూర్తిగా ఈ వేలం మరియు ఆన్ లైన్ లాటరీ పద్దతిలో జరుగుతుందన్నారు. బార్ల లైసెన్స్ ల కొరకు అభ్యర్థులు 1612 2024 వ తేదీ నుండి వారి పేర్లను నమోదు మరియు రిజిస్ట్రేషన్ ఆన్ లైన్ ద్వారా చేసుకోవాలని కోరారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ 22122024 తో ముగుస్తుందన్నారు. 50వేల జనాభా వరకు రూ. 5లక్షలు, 50వేల పైన 5 లక్షల లోపు జనాభా వరకు రూ. 7.5 లక్షలు, 5లక్షల జనాభా పైన ఉన్న నగరాలకు రూ. 10లక్షలు దరఖాస్తు రుసుం(నాన్ రిఫండబుల్) ఈ నెల 23వ తారీఖు లోపు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఈ నెల 24122024న ఆన్ లైన్ ప్రక్రియ ద్వారా హెచ్చు మొత్తంలో పాడుకున్న అభ్యర్థికి సదరు బార్ ను కేటాయించడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు వెబ్ సైట్ ను సందర్శించాల్సిందిగా కోరారు. వెబ్ సైట్‌లో మరింత సమాచారం తీసుకోవచ్చున్నారు. సాధ్యకానప్పుడు 8074396416 నెంబర్ ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

## మంత్రి లోకేశ్‌ను కలిసిన ఎమ్మెల్సీ గోపీమూర్తి

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉభయగోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇటీవల విజయం సాధించిన గోపీమూర్తి మరో శాసనమండలి సభ్యుడు కెఎస్ లక్ష్మణరావుతో కలిసి మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. ఈ సందర్భంగా గోపీమూర్తిని మంత్రి అభినందించారు. పాఠశాల విద్యావ్యవస్థలో తెస్తున్న సంస్కరణల గురించి వివరించారు. ఇందుకు సహకరించాలని కోరారు. అయితే ఉపాధ్యాయ సమస్యల పరిష్కరించాలని ఎం ఎల్సీలు ఇద్దరు విద్యామంత్రి నారా లోకేష్‌ను కోరారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిం చాలని, డీఎస్సీ నిర్వహించాలని కోరారు.

## జనవరి నుంచి తెలుగు రాష్ట్రాల్లో తిరిగే పాసింజర్ రైళ్లకు కొత్త నెంబర్‌లు!

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 17,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైలు సర్వీసులకు 2025జనవరి 1 నుంచి ప్రస్తుతం అమలులో ఉన్న రైలు నెంబర్‌ల స్థానంలో కొత్త నెంబర్‌లను కేటాయిస్తున్నట్లు సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. కాచిగూడ నుంచి మహబూబ్‌నగర్ వెళ్లే పాసింజర్ కొత్త నెంబర్ 67781,మహబూబ్‌నగర్ నుంచి కాచిగూడ వెళ్లే రైలు సర్వీసు కొత్త నెంబర్‌గా 67782గాను,కాచిగూడ-రాయచూర్-కాచిగూడ మద్య తిరిగే ప్రత్యేక రైలు సర్వీసులకు సంబంధించి 77647/48గా కొత్త నెంబర్‌లను కేటాయించారు. అలాగే గద్వాల నుంచి రాయచూరు వెళ్లే రైలు సర్వీసు కొత్త నెంబర్‌గా 67784,రాయచూరు నుంచి గద్వాల వెళ్లే పాసింజర్ రైలు కొత్త నెంబర్‌గా 67783,తిరుపతి నుంచి కాట్పాడి వెళ్లే రైలు కొత్త నెంబర్ 67207,తిరుపతి నుంచి కాట్పాడి వెళ్లే రైలు కొత్త నెంబర్ 67205,కాట్పాడి-తిరుపతి-కాట్పాడి మద్య తిరిగే ప్రత్యేక రైలు సర్వీసులకు సంబంధించి కొత్త నెంబర్‌గా 67208/09,s ాట్పాడి-తిరుపతిల మద్య తిరిగే రైలు సర్వీసులకు కొత్త నెంబర్లుగా 67206,672 10గా నిర్ణయించారు. గూడూరు-రేణిగుంట-గూడూరుల మద్య తిరిగే రైలు సర్వీసులకు 67203/04లను కేటాయించినట్లు తెలిపారు.

## ఆర్ 5 జోన్ లో పట్టాలు పొందిన వారికి సొంత ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు: మంత్రి నారాయణ

**విజయవాడ.డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలోని ఆర్ 5 జోన్ లో పట్టాలు పొందిన వారికి గుంటూరు,ఎన్టీఆర్ జిల్లాల్లో స్థలాలు మంత్రి నారాయణకేటాయిస్తామన్నారు ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేయాలనే ఉద్దేశంతో ఇష్టానుసారంగా వ్యవహరిం చింద న్నారు... త్వరలోనే అమరావతి రైతుల సమ స్యలు పరిష్కరిస్తామని స్పష్టం చేసారు.ఎన్నో ఏళ్లుగా పేదలకు సేవ చేస్తున్న ఎంజీఆర్ ట్రస్ట్ ను మంత్రి నారాయణ అభినందించారు...పేదల కోసం విద్య,వైద్య సేవలందించడాన్ని అభినందించారు..ప్రభుత్వం కూడా ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందిస్తున్నారు.. మంగళగిరిలో ఎయిమ్స్ ను గత టీడీపీ ప్రభుత్వంలోనే ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకున్నామని...రాబోయే రోజుల్లో ప్రఖ్యాత వైద్య సంస్థలు అమరావతికి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు మంత్రి... రాజధాని కోసం భూములిచ్చిన రైతులను గత ప్రభుత్వం అనేక ఇబ్బందులు పెట్టిందన్నారు మంత్రి నారాయణ..అయితే గత ప్రభుత్వం అమరావతి పనులు చేయలేదన్నారు.

18-12P□g7exHMNWJQE.qxd:18-12P□g7exHMNWJQE.qxd 01/01/01 9:52 AM Page 1



# భూనిర్వాసితులపై మీ తీరును గుర్తుచేసుకోండి

## బిజెపి, బిఆర్ఎస్ వల్ల సభ సజావుగా సాగడం కష్టం

### శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** భూసేకరణ కోసం గత పది సంవత్సరాలు ఎంత దారుణంగా ఆంక్షలు విధించి భూనిర్వాసితులను ఇబ్బంది పెట్టారో బిఆర్ఎస్ పార్టీ నేతలు గుర్తుచేసుకోవాలని శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఎద్దేవా చేశారు. మంగళవారం మధ్యాహ్నం విరామం అనంతరం సభ మొదలు కాగానే బిఆర్ఎస్,బిజెపి సభ్యులు వెల్‌లోకి వచ్చి నిరసనలు తెలిపారు. ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. బిజెపి సభ్యులు వెల్‌లో బైఠాయిం చారు. స్పీకర్‌వైపు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు దూసుకుపోయి వాయిదా తీర్మాణాలపై చర్చజరుపాలని డిమాండ్ చేశారు.

శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మాట్లాడుతూ లగచర్ల ఘటనలో 17 మంది బిఆర్ఎస్ క్రియాశీలక కార్యకర్తలు జైళ్లో ఉన్నారు వారిని విడిపించుకోవడానికి, ఏదో రకంగా రేపు పేపర్లలో హెడ్‌లైన్‌లో రావడానికి ఈ అలజడి చేస్తున్నారని దుయ్యబట్టారు. గత పదిసంవత్సరాలు రైతులకు ఏంచేయలేదని మేం సంవత్సరకాలంలో రైతులకు రెండులక్షల రుణమాఫిచేశామని ఆయన తెలిపారు. మీరు లక్షరూపాయల రుణమాఫీ చేస్తామని పదేళ్ళు సమయం తీసుకొని చివరికి వడ్డీకూడా మాఫీచేయలేదని ఎద్దేవాచేశారు.రైతుల గురించి మాట్లాడే నైతికత మీకు లేదని ఆయన అన్నారు

.ఓవైపు యువత కోసం క్రీడా యూనివర్సిటీబిల్లు , ఉపాధి కల్పించే పర్యాటక విధానం స్వల్పకాలిక చర్చ వుంటే వాటిపై ఇంట్రెస్ట్‌లేక ఇలా ఆందోళన చేయడం తగదని అన్నారు. బిజెపి వాళ్ళు కూడా ఆందోళన చేయడంఏంటని ఆయన ప్రశ్నించారు. మధ్యాహ్నం 3:49కి స్పీకర్ గడ్డం ప్రసాద్ వాయిదా వేసేవరకు సభలో గందరగోళం నెలకొంది అని అన్నారు.

**ఐటీ రంగం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు**

**మండలిలో మంత్రి శ్రీధర్ బాబు**

రాష్ట్రంలో ఐటీ రంగం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు శాసనమండలిలో సమాధానమిచ్చారు. మంగళవారం ప్రారంభమైన శాసనమండలి సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో ఐటీ రంగానికి సంబంధించి ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు మంత్రి శ్రీధర్ బాబు సమాధానమిచ్చారు. రాష్ట్ర ఐటీ రంగం అభివృద్ధి చెందాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని.. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్‌కి హైదరాబాద్‌లో గ్లోబల్ సమీట్ నిర్వహించామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అంతర్జాతీయ సంస్థలన్నీ తీసుకురావడంతో పాటు స్టార్టప్ కంపెనీలకు ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరముం దన్నారు. ఐటీ రంగమనేది టాలెంట్ ఆధారంగా నడుస్తుందని.. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఐటీ ఉద్యోగాలు పొందేందుకు స్కిల్ ట్రైనింగ్ ఇస్తున్నామని మంత్రి తెలిపారు. స్కిల్స్ ఉన్న వారు ఇప్పటికే ఐటీ ఉద్యోగాలు చేస్తున్నారని.. రాష్ట్రంలో 3 లక్షల కోట్ల ఐటీ ఎగుమతులు చేరాయన్నారు. ఫాక్స్ కాన్ మల్టీ నేషనల్ కంపెనీ ఎక్కడికి పోలేదని.. రాష్ట్రంలో త్వరలోనే ఫాక్స్ కాన్ మల్టీ నేషనల్ కంపెనీ రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతుందని తెలిపారు. ఎమ్మెల్సీ కవిత అడిగినట్టు.. టీఎస్ ప్రైడ్ యధావిధిగా కొనసాగిస్తున్నామన్నారు. ఫాక్స్‌కాన్ సంస్థ ఎక్కడికీ పోలేదని, ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయవద్దని మంత్రి శ్రీధర్ బాబు సభలో తెలిపారు. పాక్స్‌కాన్ సంస్థపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని, ఆ సంస్థ ఎక్కడికి పోలేదని ఇక్కడే ఉందని స్పష్టం చేశారు.



## సిఎం రేవంత్‌ను కలిసిన తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 17:** తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు సిఎం రేవంత్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఏపీ జితేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.మల్లారెడ్డి సహా ఇతర పాలకవర్గాన్ని సిఎం అభినం దించారు. అనంతరం వారితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో క్రీడా రంగం అభివృద్ధిపై ఒలింపిక్ అసోసియేషన్‌తో చర్చలు జరిపినట్లు తెలిసింది. క్రీడా రంగం అభివృద్ధికి అందరూ దోహదపడాలని పలు సలహాలు,సూచనలు చేసినట్లు తెలుస్తోంది.



మల్లికార్జునస్వామి కళ్యాణానికి రావాలని కోరుతూ సిఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందిస్తున్న దృశ్యం

## కొమురవెల్లి మల్లికార్జునస్వామి కళ్యాణానికి రండి

### సిఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేత

**కొమురవెల్లి, డిసెంబరు 17, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామి కళ్యాణం ఈ నెల 29న నిర్వ హిస్తుం డడంతో కళ్యాణానికి హాజరుకావాలని కోరుతూ మంగళవారం హైదా రాబాద్ లో సిఎం రేవంత్‌రెడ్డికి దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ఆహ్వానపత్రికను అందజేశారు. ఆలయ అర్చకులు సిఎం రేవంత్‌రెడ్డికి వేదాశీర్వదనం అందించి స్వామివారి శేషవస్త్రాలను, తీర్థప్రసా దాలు, స్వామివారి చిత్రపటాన్ని అందించారు. అలాగే సిఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని స్వామివారి కళ్యాణానికి హాజరు కావాలని ఆహ్వానిం చారు. కార్యక్రమంలో జనగామ డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూ రి ప్రతాప్‌రెడ్డి, ఆలయ ఇఒ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ మండ ల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్, ప్రధానఅర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు అంజనేయులు, పడిగన్నగారి మల్లేశం తదితరులు ఉన్నారు.



ప్రజావాణికి తరలివచ్చిన దరఖాస్తుదారులు.

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 465

**హైదరాబాద్ (బేగంపేట) డిసెంబరు 17, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 465 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 130 దరఖాస్తులు, మైనార్టీ సంక్షేమ శాఖకు సంబంధించి 87, విద్యుత్‌శాఖకు సంబంధించి 87, విద్యుత్ శాఖకు సంబంధించి 68, రెవెన్యూ శాఖకు సంబంధించి 60, హోంశాఖకు సంబంధించి 20, ప్రవాసీ ప్రజావాణికి ఒకటి ఇతర శాఖలకు సంబంధించి 99 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ ప్రజావాణి ఇంచార్జి డా.చిన్నారెడ్డి దరఖాస్తులు స్వీకరించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు ఇచ్చారు. చిన్నారెడ్డి సూచన మేరకు సిబ్బంది ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి హౌసింగ్ అధికారులకు అందజేసారు.

## ఉరివేసుకుని విద్యార్థి ఆత్మహత్య

### హాస్టల్‌లో చదవడం ఇష్టం లేకపోవడం..

### ఒత్తిడి భరించలేకపోవడమే కారణం

**హైదరాబాద్ (హయత్‌నగర్), డిసెంబరు 17, ప్రభాతవార్త:** తమ కుమారుడు బాగా చదువుకోవాలని తల్లిదండ్రులు కార్పొరేట్ పాఠశాలలో చేర్పిం చడం.. చదువు కోసం పాఠశాలలో ఉపాధ్యాయుల ఒత్తిడి వెరసి విద్యార్థి ఆత్మహత్యకు దారితీసింది. హయత్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటన వివరాలు పోలీసులు, మృతుడి కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. వనపర్తి జిల్లా రేవల్లి మం డలం శానాయిపల్లికి చెందిన పండగ మధుసూదన్‌రెడ్డి కుమారుడు లోహి తస్యరెడ్డి(12)ని ఈ యేడాది హయత్ నగర్‌లోని నారాయణ రెసిడెన్షియల్ స్కూల్‌లో అడ్మిషన్ తీసుకున్నాడు. ఈ నెల 16న రాత్రి 8 గంటలకు భోజనం తరవాత మిగతా విద్యార్థులు చదువుకోవడానికి స్టడీరూమ్‌కు వెళ్లగా అతనొక్కడే గదిలో ఉన్నాడు. స్టడీ అవర్ పూర్తయ్యాక విద్యార్థులు గదికి వచ్చేసరికి లోహితస్య రెడ్డి టవల్‌తో ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ కన్పించాడు. తోటి విద్యార్థులు గమనించి హాస్టల్‌లో ఉపాధ్యాయులకు చెప్పగా వారు బాలుడిని హయత్ నగర్‌లోని సన్‌రైజ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిశీలించిన వైద్యులు అప్పటికే బాలుడు మృతి చెందినట్లుగా నిర్ధారించారు. పోలీసులు బాలుడి తల్లిదండ్రులకు సమాచారం అందించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. తనకు హాస్టల్‌లో ఉండడం ఇష్టంలేదని, అనారోగ్యంతో బాధపడుతున్నానని రెండు నెలల క్రితం కుమారుడు తల్లిదం డ్రులకు తెలిపారు. మరో నాలుగు నెలలైతే 7వ తరగతి పూర్తవు తుందని అనంతరం హాస్టల్‌నుంచి మారుస్తామని సర్దిచెప్పి నట్లు వారు వివరించారు. అంతలోనే తమ కుమారుడు ఇలా ఆత్మహత్య చేసుకుంటాడని అనుకోలేదని వారు కన్నీరుమున్నీరుగా విలపించారు. తమ కుమారుడు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని హాస్టల్‌వాళ్లు కనీస సమాచారం అందించలేదన్నారు.



లోహితస్యరెడ్డి (ఫైల్)

## కొత్త నల్లా కనెక్షన్ల దరఖాస్తులు పెండింగ్‌లో లేవు

### గజ్వేల్ కోసం రూ.210 కోట్లు, సిద్ధిపేటకు రూ. 3 కోట్లు మంజూరు

### శాసన మండలిలో మంత్రి సీతక్క సమాధానం



**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మిషన్ భగీరథ పథకంలో అన్ని ఇండ్లకు త్రాగునీటి కనెక్షన్లను ఇచ్చినట్టు ప్రచారం చేశారని.. కానీ ఇంకా లక్షలాది ఇళ్లకు ఇవ్వలేదని.. తాము అధికారంలోకి వచ్చిన తరువాత లక్షలాది నల్లా కలెక్షన్లను ఇచ్చామని మంత్రి సీతక్క శాసనమండలిలో ప్రకటించారు. రాష్ట్రంలోని తాగు నీటి నల్లా కనెక్షన్లకు సంబంధించిన అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెన పల్లి రవీందర్ అడిగిన ప్రశ్నకి మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో 2021 వరకు 53.98 లక్షల ఇళ్లకు 100 శాతం తాగునీరు అందుతుందని మంత్రి సీతక్క సభకు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జూన్, జులైలో గ్రామీణ ప్రాంతాలలో ఇంటింటి సర్వే చేశామని.. సర్వేలో 4 లక్షల 49 వేల ఇళ్లకు తాగునీరు నల్లా కనెక్షన్లు లేవనీ గుర్తించినట్టు తెలిపారు. వాటిలో 3 లక్షల 21 వేల ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఏర్పాటు చేశామన్నారు. మరో లక్షా 28 వేల ఇళ్లకు తాగునీరు నల్లా కనెక్షన్లు అందించాల్సిన అవసరముందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త నల్లా కనెక్షన్ల కోసం ప్రస్తుతం పెండింగ్‌లో ఎలాంటి అప్లికేషన్లు లేవని మంత్రి సీతక్క తెలిపారు. మరో 3 లక్షల ఇళ్లకు మంచి నీటి సరఫరాను మెరుగు పరచాల్సిన అవసరముందన్నారు. రాష్ట్రంలో 12,791 బోర్లను, 7227 సింగిల్ ఫేస్ మోటార్లను, 5,946 పీడబ్ల్యుఎస్ స్కీమ్‌ల మరమ్మతులు జరిపించామని తెలిపారు. గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకంతో గొప్పగా నీళ్ల అందించిందని చెప్పుకున్నప్పటికి ఇంకా అనేక లక్షల ఇండ్లకు మంచినీటి సరఫరా జరుగలేదన్నారు. అందుకే తమ ప్రభుత్వం ఉట్నూరు పరిధిలో రూ.60కోట్లు, గజ్వేల్, భువనగిరి కోసం రూ.210కోట్లు, సిద్ధిపేటకు కూడా రూ.3కోట్లు మంజూరు చేశామన్నారు. మెయింటనెన్స్ కోసం రూ.469 కోట్లు పెండింగ్ లో పెట్టిందని తెలిపిన మంత్రి సీతక్క సభలో తెలిపారు.

**అధికారంలో ఉంటే ఒక రూల్ ప్రతిపక్షంలో ఉంటే మరో రూలా?! : మంత్రి సీతక్క**

అధికారంలో ఉన్నప్పుడు శాసనసభలో రూల్‌బుక్ ఒకటి రూపొందించిన బిఆర్ఎస్ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి వాళ్ళు రూపొందించిన రూల్ బుక్‌లకు భిన్నంగా సభమర్యాదలకు భంగం కలిగించేరీతిలో ఆందోళనలు చేయడం ఎంతవరకు సమంజసం అని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తంచేశారు. ఖమ్మంలో గిరిజన రైతులకు బేడిలు వేశారని ఆదిలాబాద్‌లో మహిళా రైతులను భువనగిరిలో రైతులను అరెస్టుచేశారని ఆమె బిఆర్ఎస్‌పాలనలో జరిగిన సంఘటనలు ఏకరువు పెట్టారు. మీ హయాంలో రైతులకు బేడిలు వేసినా ప్రజలు ప్రజాసంఘాలు నిరసన తెలిపినా కనీసం సానుభూతి కూడా తెలుపలేదని అన్నారు. పైపెచ్చు ఎవరైతే వాళ్ల హయాంలో పదిసార్లకు పైగా రైతులకు బేడిలు వేశారని ఆందోళన చేశారో వారిపై ఎదురుదాడిచేశారని గుర్తుచేశారు. మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుకు బేడిలు వేసిన అధికారిని సస్పెండ్ చేశారని ఆమె గుర్తుచేశారు. రైతుల గురించి ఆందోళన చేసే నైతికతన బిజెపికి,బిఆర్ఎస్‌లకు లేదని ఆమె అన్నారు.

## త్వరలోనే 'మన ఊరు-మన బడి పెండింగ్' బిల్లుల చెల్లింపు

### శాసనమండలిలో

### మంత్రి దామోదర రాజనరసింహ



**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన మన ఊరు- మన బడి పెండింగ్ బిల్లులను త్వరలోనే చెల్లించడానికి చర్యలు తీసుకుంటుందని మంత్రి దామోదర రాజనరసింహ శాసనమండలిలో ప్రకటించారు. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ సమాధానమిచ్చారు. మన ఊరు మన బడి పెండింగ్ నిధులు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల డ్రాపౌట్స్ మీద ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో గతంలో 25 లక్షల మంది విద్యార్థులు చదివితే.. ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య 18 లక్షలకు చేరిందన్నారు. విద్యార్థుల డ్రాపౌట్స్ మీద ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి దామోదర్ రాజ నరసింహ విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. వాటిలో ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పన మెరుగు పడాల్సిన అవసరముందన్నారు. మన ఊరు- మన బడి పనుల పెండింగ్ బిల్లులు రూ. 1064 కోట్లు ఉన్నాయన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని.. త్వరలోనే మన ఊరు- మన బడి పనుల పెండింగ్ బిల్లులను విడుదల చేస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన మన ఊరు -మన బడి పథకంపై మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కూడా స్పందిస్తూ.. మన ఊరు - మన బడి పథకం కింద మొదలుపెట్టిన పాఠశాలల బిల్లులు చెల్లించి, ఆ పాఠశాలలను పూర్తి చేయండి అని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన మన ఊరు - మన బడి పథకం కింద చాలా గ్రామాల్లో పాఠశాల భవనాలు అసంపూర్తిగా ఉన్నాయి. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉందని.. ఉదాహరణకు నా ఊర్లోనే మన ఊరు - మన బడి పథకం కింద జిల్లా పరిషత్ హైస్కూల్‌ను తీసుకున్నారని.. స్లాబ్ వేశారు.. గోడలు, కిటికీలు లేవన్నారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం.. ఆ పథకాన్ని అమ్మ ఆదర్శ పాఠశాలలుగా మార్చిందని.. ప్రస్తుతం అసంపూర్తిగా మిగిలి ఉన్న భవనాలను పూర్తి చేస్తే బాగుంటుందన్నారు.

## మూడు సెట్స్ కన్వీనర్లు, నిర్వహణ యూనివర్సిటీల మార్పు

### సెట్స్ కన్వీనర్లను ప్రకటించిన ఉన్నత విద్యా మండలి

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యలోని కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌ల కన్వీనర్లను.. వాటిని నిర్వహించే యూనివర్సి టీలను తెలంగాణ ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. 2025-26 విద్యా సంవత్సరంలో చేపట్టనున్న అడ్మిషన్ల కోసం ఉన్నత విద్యా మండలి వివిధ సెట్స్‌ను నిర్వహించడానికి సెట్స్ కన్వీనర్లను నియమించింది. ఈ మేరకు ఏడు సెట్లకు సంబంధించిన కన్వీనర్లను నియమిస్తూ ఉన్నత విద్యామండలి మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏ యూనివర్సిటీ ఏ సెట్‌ను నిర్వహిస్తుందో కూడా ప్రకటించింది. సెట్స్ నిర్వ హణకు సంబంధించిన తేదీలను ఉన్నత విద్యా మండలి త్వరలోనే ప్రకటించనుంది. అయితే మంగళవారం ప్రకటించిన సెట్స్ కన్వీ నర్లు, నిర్వహణ యూనివర్సిటీల్లో గతంలో నిర్వహించిన వాటిలో మూడు యూనివర్సిటీలను మార్చింది. గతంలో ఎడ్‌సెట్ పరీక్షను ఒయు నిర్వహించగా.. వచ్చే యేడాది ఆ బాధ్యతను కాకతీయ వర్సిటీకి ఇచ్చింది. అలాగే గత ఏడాది ఐసెట్‌ను కాకతీయ యూనివర్సిటీ నిర్వహించగా ఈ ఏడాది ఆ బాధ్యతను మహాత్మాగాంధీ యూనివర్సిటీకి అప్పగించింది. ఇక గత ఏడాదిలో పిజికల్ ఎడ్యు కేషన్(పీఈ) సెట్‌ను శాతవాహన యూనివర్సిటీ నిర్వహించగా.. ఈ ఏడాది కాస్త ఆ బాధ్యతను పాలమూరు యూనివర్సిటీకి ఇచ్చింది. దీంతో ఈ యేడాదిసెట్స్ నిర్వహణలో మూడు వర్సిటీలు మారగా.. వాటి కన్వీనర్లు కూడా కొత్తవారు ఎంపిక య్యారు. ఎప్‌సెట్‌ను జేఎన్‌టీ యూ నిర్వహి స్తుండగా.. కన్వీనర్‌గా ప్రొఫెసర్ డీన్ కుమార్‌ను ఎంపిక చేశారు. మరో వారం పది రోజుల్లో వివిధ సెట్స్ తేదీలను ప్రకటించనున్నారు.

**సెట్ల కన్వీనర్లు వీరే..**

టీజీ ఎప్‌సెట్-ప్రొ. బీడీన్‌కుమార్( జేఎన్ టీయూహెచ్) టీజీ పీజీసెట్-ప్రొ.అరుణకుమారి (జేఎన్ టీయూహెచ్) టీజీఐసెట్- ప్రొ.అలువాల రవి (మహాత్మాగాంధీవర్సిటీ) టీజీ ఈసెట్-ప్రొ.పి. చంద్రశేఖర్(ఒయు)టీజీ లాసెట్, టీజీ పీజీ ఎల్‌సెట్-ప్రొ.బి.విజయలక్ష్మీ(ఒయు) టీజీ ఎడ్ సెట్-ప్రొ. బి.వెంకట్రామ్‌రెడ్డి(కాకతీయ వర్సిటీ) టీజీపీ ఈసెట్-ప్రొ.ఎన్ఎస్‌దిలీప్(పాలమూరువర్సిటీ).

## ఆదివాసీ ప్రజల రక్షణ బాధ్యత పౌర సమాజానిదే




సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫసర్ జి.హరగోపాల్

### వారిపై హత్యాకాండను తక్షణమే నిలిపివేయాలి

### ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 17, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఆదివాసీ ప్రజల పరిస్థితి ఆదోళనకరంగా ఉందని, ఆదివాసీ ప్రజ లపై జరుగుతున్న హత్యల సమూహం మనుగడకు ప్రశ్నార్థకంగా మారిందని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆందోళన వ్యక్తం చేసింది. ప్రమాదంలో బస్తర్ ఆదివాసీ ప్రజల మనుగడ ఉందని, తక్ష ణమే ఆదివాసీ ప్రజలపై జరుగుతున్న హత్యా కాండలను నిలిపి వేయా లని వేదిక డిమాండ్ చేసింది.

ఆదివాసీ సమూ హాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత పౌరసమా జంపైన ఉందని, ఆది వాసీ ప్రజల ప్రమాదానికి కారణమైన సైనిక శిక్షణా కేంద్రాన్ని ఎత్తివేయాలని, ఆదివాసీ ప్రజల పరిరక్షణకు పనిచేస్తున్న 'మూలవాసి బచావో మంచ్'పై నిషేదాన్ని ఎత్తివేయాలని వేదిక నాయ కులు ప్రభుత్వాన్ని కోరారు.

ఈ మేరకు మంగళవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేదిక కన్వీనర్లు ప్రొఫెసర్లు జి.హరగోపాల్, అన్వర్‌ఖాన్, గడ్డం లక్ష్మణ్, కో-కన్వీనర్లు ఎన్.నారాయణ రావు, అనురాధ, షేక్ షావలి తదితరులు మాట్లాడుతూ ఈ నెల 12న అబూజ్‌మిడ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ బూటకమని ఆరోపించారు. ఎన్‌కౌంటర్‌లో 12 మంది మృతి చెందారని, ఆదే ప్రాంతంలో రెండు రోజుల పాటు పర్యటించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా 2026, మార్చినాటికి మావోయిస్టులు లేకుండా చేస్తామని ప్రకటించడం దారుణమన్నారు.

## అసెంబ్లీ మీడియా పాయింట్

### దమ్ముంటే ఫార్ములా వన్‌పై చర్చపెట్టండి :

### మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సవాల్ చేశారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. అసెంబ్లీని కాంగ్రెస్ ప్రభుత్వం ఓ ప్రహసనంగా మార్చేసిందని మండిపడ్డారు. అన్ని వ్యవస్థలను సీఎం రేవంత్ రెడ్డినిర్వీర్యం చేశారని.. శాసనసభ రూల్ బుక్ ప్రకారం నడవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. లగచర్ల రైతులకు బేడీలపై రెండు రోజులుగా చర్చకు పట్టు బడుతున్నామని అయినా ప్రభుత్వం పారిపోతోందని విమర్శించారు. కేటీఆర్ అరెస్ట్‌పై సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు లీకు లిచ్చి బతుకుతున్నారని ఎద్దేవా చేశారు. ఫార్ములా వన్ మీద దమ్ముంటే చర్చ పెట్టండి అని జగదీష్ రెడ్డి సవాల్ చేశారు. తాము కాంగ్రెస్ మోసాలపై చర్చకు సిద్ధమని దమ్ముంటే శాసనసభను పదిహేను రోజులు నడపాలని డిమాండ్ చేశారు.

**టూరిజంపై చర్చకు తొందరేముంది ?: బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**



టూరిజంపై చర్చకు తొందరేముందని బీఆర్ ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. లగచర్ల ఘటన పై చర్చకు రెండు రోజులుగా పట్టు బడుతున్నా ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని అన్నారు. సభా నియమాలపై నీతులు చెబుతూ ప్రభుత్వమే ఉల్లంఘిస్తోందని విమర్శించారు. పాలకపక్షం ప్లకార్డులు లోనికి తెస్తే స్పీకర్ ఎలా అనుమతించారని పల్లా ప్రశ్నించారు. నిరసనల మధ్య బిల్లులు ఆమోదించుకున్నారని సెటైర్ వేశారు. ప్రతిపక్షాన్ని ఎదుర్కొనే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసలు టూరిజంపై చర్చకు తొందరేముందని అడిగారు. లగచర్ల ఘటనపై విషయం లో ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తే లేదని పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.

**బిఆర్ఎస్‌పై కక్షసాధింపు చర్యలు : బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి వివేకానంద**

అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌పై కక్షసాధింపు చర్యలు ఉంటున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద విమర్శించారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్ల పేరుతో కేసీఆర్‌పై, ఫార్ములా ఈ, ఇంట్లో ఫంక్షన్, లగచర్ల విషయంలో కేటీఆర్‌ను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏడాది నుంచి బీఆర్ఎస్‌పై అధికారపార్టీ కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎలాగైనా కేటీఆర్‌ను జైల్లో పెట్టాలని రేవంత్ సర్కార్ ప్రయత్నం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత ఎప్పుడు?**

**తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేశారు :**

**బిజెపి శాసనసభాపక్ష నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి**



ఆరు గ్యారంటీలకు చట్ట బద్ధత కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చి నేటికి ఏడాది పూర్త యిం దని.. హామీలు నెరవేర్చ కుండా ఇంకెంత కాలం ప్రజలను మోసం చేస్తా రని బిజెపి శాసన సభా పక్ష నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మాట్లాడారు. 'ఆరు గ్యారంటీలు నెరవేర్చేందుకు తగినంత బడ్జెట్ లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెబుతున్నారు. అన్ని వాస్తవాలు తెలిసినా అధికారం కోసం తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఆరు గ్యారంటీలు అమలు చేయని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిపై చీటింగ్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నా. ప్రజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులంతా రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. కాంగ్రెస్ హామీలపై వాయిదా తీర్మానం ఇస్తే స్పీకర్ తిరస్కరించారు. అసెంబ్లీలో మాట్లాడనీయకుండా అధికార పక్షం మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోంది. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? అని ప్రశ్నిస్తున్నాం' అని మహేశ్వర్‌రెడ్డి అన్నారు.

**బిఆర్ఎస్, బిజెపిది చీకటి ఒప్పందం : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

బీఆర్ఎస్ బీజేపీ చీకటి ఒప్పందం చేసుకుని ప్రభుత్వ బిల్లులను అడ్డుకుం టున్నాయని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆరోపించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పలువురు ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు. బిఆర్ఎస్, బిజెపిలు గల్లీలో కుస్తీ, ఢిల్లీలో దోస్తీ చేస్తున్నారని విమర్శించారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ కీలకబిల్లుపెడితే మద్దతు తెలపకుండా అడ్డుకున్నారని మండి పడ్డారు. వీరికి చర్చలో పాల్గొనే దమ్ము ధైర్యం లేక లగచర్లను సాకుగా చూపు తున్నారని మండిడప్డారు. రైతులపై లాఠీఛార్జ్‌చేసిన చరిత్ర బిఆర్ఎస్‌దని స్పీకర్ పోడియందగ్గరకు చొచ్చుక పోవడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామ న్నారు. పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలు వారి హాయంలో చీకటి బిల్లులు పెట్టి ఖజానాను కొల్లగొట్టారని మండిపడ్డారు.

**ఏమైందని నల్లబట్టలతో వచ్చారు : కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయరామారావు**

ఏడాదిలో రాష్ట్రంలో ఏమైందని అయిందని నల్ల బట్టలు వేసుకొని అసెంబ్లీకి వచ్చారని కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయరామారావు బిఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ లగ చర్లలో కలెక్టర్‌పై దాడి చేస్తే ఎదో జరిగిందని ప్రచారం చేస్తున్నారు. అసెంబ్లీని ఎదో ఒకరకంగా డిస్ట్రబ్ చేయాలని హరీశ్‌రావు, బీఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని మండిపడ్డారు.

18-12pg10.qxd:18-12pg10.qxd 01/01/01 9:16 AM Page 1





## గబ్బా ఫలితం కంటే ముందే..

# టీమిండియాకు బిగ్ షాక్

### డబ్ల్యూటిసి ఫైనల్స్‌కు డౌట్?

### మిగిలిన జట్ల ఫలితాలపైనే ఆశలు

**ఢిల్లీ:** గబ్బా టెస్టులో టీమిండియా పేలవ ప్రదర్శన చూస్తే, వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ ఆడాలన్న ఆశలపై నీళ్లు చల్లినట్లేనని అవుతోంది. అయితే, ఫైనల్ ఆడేందుకు భారత జట్టుకు మరికొన్ని అవకాశాలు ఉన్నాయి. అవి నెరవేరాలంటే మాత్రం బోర్డర్ గావస్కర్ ట్రోఫీ (బీజీటీ) ఫలితం కూడా అనుకూలంగా మారాల్సిందే. అడిలైడ్ తర్వాత గబ్బా లోనూ టీమిండియాపై ఓటమి నీలిమేఘాలు కమ్ముకుంటున్నాయి. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్, ఆస్ట్రేలియా మధ్య గబ్బా వేదికగా మూడో మ్యాచ్ జరుగుతోంది. అయితే ఇందులో టీమిండియా బ్యాటర్లు పేలవ ప్రదర్శనతో వైఫల్యం చెందుతున్నారు. ఇదే సమయంలో ఆస్ట్రేలియా పరుగుల స్కోరు పరుగెత్తిస్తోంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు 445 పరుగులకు ఆలౌటైంది. దీనికి ప్రతిగా భారత్ టాప్ ఆర్డర్ ఘోరంగా విఫలమైంది. గబ్బాలో టీమ్ ఇండియా ఓడిపోతే, వరల్డ్ ఛాపియన్‌షిఫ్ ఫైనల్-2025 ఆడాలనే ఆశలకు కూడా భారీ దెబ్బ తగులుతుంది. గబ్బాలో భారత్ ఓడిపోతే, 2023-25 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో టీమిండియా స్థానం ఎలా ఉంటుంది, డబ్ల్యూటిసి ఫైనల్‌కు సమీకరణాలు ఎలా ఉంటాయనేది ఆసక్తికరంగా మారింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్-2025 ఫైనల్ రేసులో దక్షిణాఫ్రికా, శ్రీలంక, భారత్, ఆస్ట్రేలియా మాత్రమే మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం దక్షిణాఫ్రికా 63.33 శాతం పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా 60.71 శాతం మార్కులతో రెండో స్థానంలో, టీమ్ ఇండియా 57.29 శాతం మార్కులతో మూడో స్థానంలో నిలిచాయి. గబ్బా టెస్టులో టీమిండియా ఓడిపోతే మూడో స్థానంలో నిలిచినా పాయింట్లు తగ్గుతాయి. ఆ తర్వాత, సిరీస్‌లోని మిగిలిన రెండు మ్యాచ్‌లను టీమిండియా గెలిస్తే, దాని పాయింట్లు 58.8, ఆస్ట్రేలియా పాయింట్లు 57 గా ఉంటాయి. ఆ తర్వాత భారత్ 2వ స్థానంలో, ఆస్ట్రేలియా మూడో స్థానంలో నిలుస్తాయి. భారత జట్టు మరే ఇతర జట్టుపై ఆధారపడకుండా నేరుగా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ 2025లోకి ప్రవేశించాలనుకుంటే, గబ్బా టెస్ట్‌లో విజయం సాధించాల్సి ఉంటుంది. ఆ తర్వాత సిరీస్‌లోని మిగిలిన రెండు మ్యాచ్‌లను కూడా గెలవాల్సి ఉంటుంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా 13 లేదా 14 తేడాతో ఓడిపోతే, డబ్ల్యూటిసి ఫైనల్ రేసు నుంచి నిష్క్రమిస్తుంది. ఆస్ట్రేలియా ఫైనల్‌కు చేరుకుంటుంది. బోర్డర్ గావస్కర్ ట్రోఫీ 2-2తో డ్రా అయితే, వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ చేరుకోవడానికి టీమ్ ఇండియా కోసం శ్రీలంక అద్భుతాలు చేయాల్సి ఉంటుంది. స్వదేశంలో జరిగే రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆస్ట్రేలియాను శ్రీలంక వైట్‌వాష్ చేయాల్సి ఉంటుంది. ఇది కాకుండా, మరొక సమీకరణం ఏమిటంటే, గావస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాను 3-2తో గెలిస్తే, స్వదేశంలో పాకిస్తాన్‌తో జరిగే రెండు టెస్ట్ మ్యాచ్‌లలో దక్షిణాఫ్రికా ఓడిపోవాల్సి ఉంటుంది. అప్పుడు టీమిండియాకు అవకాశం ఉంటుంది. ఆస్ట్రేలియా, శ్రీలంక జట్ల మధ్య కనీసం ఒక్క మ్యాచ్ అయినా డ్రా కావాల్సి ఉంటుంది. ఇన్ని అద్భుతాలు జరిగితేనే టీమిండియా డబ్ల్యూటిసి ఫైనల్‌కు చేరే అకాశం ఉంటుంది.

## ఇంగ్లండ్‌పై న్యూజిలాండ్ సూపర్ విజయం



**ఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టెస్టులో 423 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఘన విజయం సాధించింది. దీంతో మూడు టెస్టుల సిరీస్ వైట్ వాష్ నుంచి కివీస్ తప్పించుకుంది. తొలి రెండు టెస్టుల్లో విజయం సాధించిన ఇంగ్లండ్ 21 తేడాతో సిరీస్‌ను సొంతం చేసుకుంది. కాగా హామిల్టన్ వేదిక గా 658 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 234 పరుగులకే కుప్ప కూలింది. కివీస్ బౌలర్లలో స్పిన్నర్ మిచెల్ శాంట్నర్ 4 వికెట్లు పడగొట్టగా, మాట్ హెన్రీ 2 వికెట్లు, టిమ్ సౌథీ 2 వికెట్లు సాధించారు. ఇంగ్లండ్ బ్యాటర్లలో జాకబ్ బెతల్ 76 పరుగులతో అర్ధ సెంచరీ చేసి టాప్ స్కోరర్‌గా నిలవగా, జో రూట్ 54 పరుగులతో హాఫ్ సెంచరీ చేయగా, అట్కినిసన్ 43 పరుగులతో రాణించారు. అంతకముందు రెండో ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ జట్టు 453 పరుగుల భా రీస్కోర్ చేసింది. తొలి ఇన్నింగ్స్లో లభించిన అధిక్యాన్ని జోడించి 657 పరుగుల భారీ లక్ష్యాన్ని పర్యాటక జట్టు ముందు కివీస్ ఉంచింది. కివీ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ 204 బంతుల్లో 156 పరుగులు, 20 ఫోర్లు, 1 సిక్స్)తో అద్భుతమైన సెంచరీ చేసి చెలరేగాడు. విలియమ్సన్స్‌తో పాటు, రచిన్ రవీంద్ర 90 బంతుల్లో 44 పరుగులు, 4 ఫోర్లు, 1 సిక్స్, డరైల్ మిచెల్ 84 బంతుల్లో 60 పరుగులు, 7 ఫోర్లు, 2 సిక్సులు, టామ్ బ్లుండెల్ 55 బంతుల్లో 44 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సులు, సాంట్నెర్ 38 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సుల సాయంతో 49 పరుగులు చేసి రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో బెథెల్ 3 వికెట్లు తీయగా, బెన్ స్టోక్స్ 2 వికెట్లు, షోయబ్ బషీర్ 2 వికెట్లు పడగొట్టారు. పాట్స్, అట్కిన్సన్, రూట్లకు ఒక్కో వికెట్ దక్కింది. కాగా ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 347 పరుగులు చేయగా, ఇంగ్లండ్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 143 పరుగుకే కుప్పకూలింది. కాగా ఈ మ్యాచ్ అనంతరం న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ టిమ్ సౌదీ టెస్టు క్రికెట్‌కు విడ్కోలు పలికినట్లు ప్రకటించాడు.

## వెస్టిండీస్‌పై బంగ్లా గెలుపు

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన వన్డేలో వైట్‌వాష్ అయిన బంగ్లాదేశ్, టీ20 సిరీస్‌లో శుభారంభం చేసింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా సెయింట్ లూసియాలోని కింగ్స్ టౌన్‌లో రాత్రి జరిగిన తొలి టీ20లో బంగ్లాదేశ్ 7 పరుగుల తేడాతో ఆతిథ్య వెస్టిండీస్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. తొలుత బంగ్లా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 147 పరుగుల స్కోరు చేసింది. ఓపెనర్ సౌమ్య సర్కార్ 43 పరుగులు, జాకెర్ అలీ 27 పరుగులు, మెహిదీ హసన్ 26 పరుగులతో నాటౌట్‌గా, షమీమ్ హుస్సేన్ 27 పరుగులతో ఆకట్టుకున్నారు. ఆతిథ్య బౌలర్లలో అకీల్ హుసేన్ 2 వికెట్లు, ఒబెడ్ మెకాయ్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం ఛేజింగ్‌కు వచ్చిన విండీస్ 19.5 ఓవర్లలో 140 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ రోవ్మన్ పావెల్ 60 పరుగులతో అర్ధ సెంచరీ చేసి ఒంటరి పోరాటం చేయగా, చివర్లో రొమారియో షెఫర్డ్ 22 పరుగుల చేసినా ఆ మెరుపులు కరీబియన్ జట్టును గెలిపించలేకపోయాయి. బంగ్లా స్పిన్నర్ మెహిదీ హసన్ నాలుగు వికెట్లతో ఆతిథ్య జట్టును దెబ్బకొట్టాడు. అతనికే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. ఇరు జట్ల మధ్య రెండో టీ20 బుధవారం జరుగుతుంది.





## టీమిండియాకు తప్పిన ఫాలోఆన్ గండం

### నాల్గవ రోజు ఆట ముగిసే సరికి 252/9

### 445 పరుగులతో ఆస్ట్రేలియా భారీ స్కోరు

**ఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్టు మ్యాచ్ నాల్గవ రోజు ఫాలో ఆన్ గండం నుంచి టీమిండియా గట్టెక్కింది. బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో జరుగుతున్న టెస్టులో నాలుగవ రోజు మంగళవారం పలుమార్లు వర్షం వల్ల ఆటకు అంతరాయం కలిగినా, ఆట ముగిసే సమయానికి ఇండియా 9 వికెట్ల నష్టానికి 252 రన్స్ చేసింది. పదో వికెట్‌కు బుమ్రా, ఆకాశ్‌లు కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ ఇద్దరూ అజేయంగా 39 పరుగులు జోడించారు. బుమ్రా 10 పరుగులు, ఆకాశ్ దీప్ 27 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. ఆస్ట్రేలియాపై భారత్ ఇంకా 193 రన్స్ వెనుకబడి ఉంది. అయిదో రోజు బుధవారం ఇరు జట్లు విజయం కోసం తీవ్రంగా శ్రమించే అవకాశాలు ఉన్నాయి. కాగా గబ్బా మైదానంలో జరుగు తున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత బౌలింగ్ చేసింది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ ఆరంభంలో కాస్త తడబడినా అనూహ్య రీతిలో పుంజుకుంది. టీమిండియా పేసర్ల ధాటికి 75 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి చిక్కుల్లో పడ్డవేళ ట్రవిస్ హెడ్, స్టీవ్ స్మిత్ ఆసిస్‌ను ఆదుకున్నారు. హెడ్ 152 పరుగులతో భారీ శతకం బాదగా, స్టీవ్ స్మిత్ 101 పరుగులతో సెంచరీ చేసి చెలరేగాడు. ఫలితంగా ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగుల భారీస్కోరు సాధించింది. ఇక బ్యాటింగ్ మొదలుపెట్టిన టీమిండియాకు ఆరంభంలోనే షాకులు తగిలాయి. టాపార్డర్లో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (4), వన్డౌన్ బ్యాటర్ శుబ్మన్ గిల్ (1) ఘోరంగా విఫలమయ్యారు. మిడిలార్డర్లో వచ్చిన విరాట్ కోహ్లి(3), రిషభ్ పంత్(9), కెప్టెన్ రోహిత్ శర్మ(10) సైతం పూర్తిగా నిరాశపరిచారు. ఈ క్రమంలో ఓపెనర్ కేఎల్ రాహుల్ (84) అద్భుత అర్ధ శతకంతో రాణించి భారత ఇన్నింగ్స్‌ను గాడిన పెట్టగా, స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సూపర్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. అతడికి తోడుగా నితీశ్ రెడ్డి (61 బంతుల్లో 16) పట్టుదలగా నిలబడ్డాడు. ఇక సిరాజ్ (11 బంతుల్లో 1) కూడా కాసేపు క్రీజులో నిలబడేందుకు ప్రయత్నించాడు. కాగా ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన జడ్డూ మొత్తంగా 123 బంతులు ఎదుర్కొని 77 పరుగులు సాధించాడు. అయితే జడేజా అవుటయ్యే సమయానికి టీమిండియా ఇంకా ఫాలో ఆన్ గండం నుంచి గట్టెక్కలేదు. అలాంటి సమయంలో జడ్డూ తొమ్మిదో వికెట్‌గా వెనుదిరగడంతో టీమిండియా పని అయిపోయిందని కంగారూలు సంబరాలు చేసుకున్నారు. ఇక ఫాలో ఆన్ ఆడించడమే తరువాయి అని భావించారు. అయితే, పది, పదకొండోస్థానాల్లో బ్యాటింగ్ చేసిన బుమ్రా, ఆకాశ్ దీప్ ఊహించని రీతిలో బ్యాట్ ఝులిపించారు. ఆచితూచి ఆడుతూనే వికెట్ పడకుండా బుమ్రా జాగ్రత్త పడగా, మరో ఎండ్ నుంచి సహకారం అందించిన ఆకాశ్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. వీరిద్దరి చక్కటి సమన్వయం, బ్యాటింగ్ కారణంగా 246 పరుగులు పూర్తిచేసుకున్న టీమిండియా ఎట్టకేలకు ఫాలో ఆన్ గండం నుంచి బయటపడింది.



## ప్రో కబడ్డీ ప్లే ఆఫ్స్‌లో ఢిల్లీ

### 47-25 పాయింట్ల తేడాతో బెంగళూరు ఓటమి

**ఢిల్లీ:** అద్భుత ప్రదప్రర్శన కొనసాగిస్తున్న దబంగ్ ఢిల్లీ ప్రొ కబడ్డీ లీగ్‌లో ప్లే ఆఫ్స్ దశకు చేరింది. ఈ సీజన్‌లో టాప్-6కు అర్హత సాధించిన రెండో జట్టుగా నిలిచింది. పుణెవేదికగా బెంగాల్ వారియర్స్తో జరిగిన మ్యాచ్‌లో 47-25 పాయింట్ల తేడాతో ఢిల్లీ ఘనవిజయం సాధించింది. ఈ గెలుపుతో ప్లే ఆఫ్స్ బెర్తును అధికారికంగా ఖరారు చేసుకుంది. ఇక ప్రొ కబడ్డి లీగ్ తాజా ఎడిషన్లో ఇప్పటికే హరియాణా స్టీలర్స్ జట్టు ప్లే ఆఫ్స్‌కు అర్హత పొందింది. కాగా ఈ సీజన్లో 20 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న ఢిల్లీ జట్టు 11 మ్యాచ్‌ల్లో గెలిచింది.మరో 5 మ్యాచ్‌ల్లో ఓడిపోయి, ఇంకో 4 మ్యాచ్‌లను టై చేసుకొని 71 పాయింట్లతో రెండో స్థానానికి ఎగబాకింది. మొత్తం 12 జట్ల మధ్య జరుగుతున్న ఈ టోర్నీలో లీగ్ దశ ముగిశాక టాప్-6లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటాయి. హరియాణా, ఢిల్లీ ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించగా, మరో నాలుగు జట్లకు బెర్తు ఖరారు కావాల్సి ఉంది. ఇక బెంగాల్‌తో జరిగిన పోరులో ఢిల్లీ తరఫున అశు మలిక్ ఏకంగా 17 పాయింట్లతో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. అతడు 18 సార్లు రెయిడింగ్ వెళ్లి తొమ్మిదిసార్లు పాయింట్లతో తిరిగి వచ్చాడు. ఆరుసార్లు పాయింట్ నెగ్గకుండానే తిరిగివచ్చాడు. మరో మూడుసార్లు విఫలమయ్యాడు. ఈ క్రమంలో 4 బోనస్ పాయింట్లతో పాటు, 12 టచ్ పాయింట్లు సాధించిన అశు ఒక ట్యాకిల్ పాయింట్ కూడా నెగ్గాడు. ఢిల్లీకే చెందిన యోగేశ్ 9 పాయింట్లు, ఆశిష్ 5 పాయింట్లు స్కోరు చేశారు. బెంగాల్ తరఫున విశ్వాస్ అత్యధికంగా 8 పాయింట్లు సాధించాడు. నితేశ్ కుమార్ 5 పాయింట్లు, కెప్టెన్ ఫజల్ అత్రాచలి 4 పాయింట్లు స్కోరు చేశారు. కాగా మరో మ్యాచ్లో పట్నా పైరేట్స్ 37-32 పాయింట్ల తేడాతో డిఫెండింగ్ చాంపియన్ పుణేరి పల్టన్ జట్టును ఓడించింది. ఈ గెలుపుతో పట్నా పైరేట్స్ 68 పాయింట్లతో మూడో స్థానానికి చేరుకొని ప్లే ఆఫ్స్‌కు చేరువైంది. ఇక ఇరవై మ్యాచ్‌లో పదకొండు గెలిచిన తెలుగు టైటాన్స్ 60 పాయింట్లతో పట్టికలో ప్రస్తుతం ఆరో స్థానంలో ఉంది.

# వాణిజ్యం

## ఆర్‌బిఐ కొత్త గవర్నర్ ముందున్న సవాళ్లు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** భారతీయ రిజర్వ్ బ్యాంక్ దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి చాలా ఏళ్లుగా కీలకపాత్ర పోషిస్తోంది. ఏ దేశ సెంట్రల్ బ్యాంకు గవర్నర్‌కైనా ఆర్థిక సవాళ్లు తప్పవు. ఇటీవల ఆర్‌బిఐ నూతన గవర్నర్ సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసింది. పెరుగుతున్న ద్రవ్యోల్బ ణం, అధికమవు తున్న ఆహార ద్రవ్యోల్బణం, తగ్గుతున్న పారిశ్రామిక ఉత్పత్తి వంటి చాలా సమస్యలు ఆయనకు స్వాగతం పలుకుతున్నాయి. సంజయ్ మల్హోత్రా ముందు కొన్నిసవాళ్లను నిపుణులు విశ్లేషిస్తున్నారు. వార్షిక ద్రవ్యోల్బణం ఈ ఏడాది అక్టోబరులో గరిష్ఠంగా 6.21శాతం చేరింది. సెప్టెంబరులో ఇది 5.49 శాతంగా నమోదైంది. మార్కెట్ అంచనాల ప్రకారం ద్రవ్యోల్బణం 24 ఉండాలి. కానీ దాన్ని మించిపోతుంది. ఈ ఏడాది సెప్టెంబరులో 9.2 శాతం గా ఉన్న ఆహార ద్రవ్యోల్బణం అక్టోబరులో 10.8శాతం ఎగబాకింది. కూరగాయలు, వంట నూనెలు, ఉల్లి, ఇతర ఆహార పదార్థాల ధరలు పెరగడానికి కారణం. చాలాచోట్ల వివిధ వాతావరణ మార్పుల వల్ల ఆశించిన వ్యవసాయ దిగుబడి రావడం లేదు. దాంతో ఆహార పదార్థాల సప్లై చెయిన్లో సమస్యలు ఎదుర వుతున్నాయి. దానికితోడు ఉల్లి ఎగుమతులపై కేంద్రం ఇటీవల ఆంక్షలు ఎత్తివేసింది. దాంతో దళారులు కృత్రిమ కొరతను సృష్టించి ధరల పెరుగుదలకు కారణం అవుతున్నారు. వర్షాభావం కారణంగా మహారాష్ట్ర వంటి అధికంగా ఉల్లి పండించే రాష్ట్రాల్లో పంటసాగు వెనక్కు వస్తుంది. వంట నూనెలకు సంబంధించి ముడిఆయిల్ దిగుమతుల పై ప్రభుత్వం ఇటీవల సుంకాన్ని పెంచింది. దాంతో నూనె ధరలు అమాంతం పెరిగాయి. ఇటీవలకాలంలో మార్కెట్లు భారీగా పడిపోయాయి. క్రమంగా రెండు నెలల కాలంలో దాదాపు లక్ష కోట్ల రూపాయాలకు పైగా ఎఫ్పీఐలు పెట్టుబడులు ఉపసంహరించారు. ఈరోజు (డిసెంబర్ 17) మధ్యాహ్నం 2 గంటల వరకు మార్కెట్ల నుంచి దాదాపు రూ.3 లక్షల కోట్ల సంపద ఆవిరైంది. ఇలా మార్కెట్లు పడిపోతున్నప్పుడు ఎఫ్పీఐలు గణనీయంగానే తమ పెట్టుబడులు ఉపసంహరి స్తున్నారు. వారికి మరింత దీమా కలిగేలా ఆర్బీఐ వ్యవహరించాల్సి ఉంటుంది.



అగ్రరాజ్య విధానాల ప్రభావం ఈ పెట్టుబడుల పై అధికంగా ఉంటుందని గుర్తుంచుకోవాలి. పెరుగుతున్న సాంకేతి కతకు తోడుగా ఆర్థికవ్యవస్థను పటిష్ట భద్రత కల్పించాలి. లేదంటే సైబరాళ్ల రూపంలో ఆర్థిక మోసాలు అధికమవుతాయి. ప్రస్తుతం కాలంలో డిజిటల్‌చెల్లింపుల సంఖ్యఎక్కువగా ఉంటుంది. వినియోగదారుల సమాచారానికి భంగం వాటిల్లకుండా, లావాదేవీలు సజావుగాసాగేలా ఆర్‌బిఐ చర్యలు తీసుకోవాలి. బ్యాంకింగ్ వ్యవస్థపై వినియోగదారులకు నమ్మకం సన్నగిల్లకుండా చూడాల్సిన బాధ్యత ఆర్‌బిఐపై ఉంది.


## ఈ యేడాది ఇన్వెస్టర్లను నిరాశపరచిన అంబానీ!




**ముంబై, డిసెంబరు 17:** ముఖేష్ అంబానీ ఈ సంవత్సరం వార్తల్లో ఎక్కువగా నిలిచిన వ్యాపారవేత్తల పేర్ల లో ఒకటి. దేశంలోనే కాకుండా ఆసియా లో అత్యంత సంపన్నుల జాబితాలో ఒకరిగా ఉన్న రిలయన్స్ అధినేత ఈ ఏడాది తన ఇన్వెస్టర్లకు మాత్రం చేదు అనుభవాన్నే మిగిల్చారని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, అంబానీ నేతృత్వంలో ఆయిల్ నుంచి టెలికాం వరకు అనేక వ్యాపారాలను నిర్వహిస్తున్న సంస్థ రిల యన్స్ ఇండస్ట్రీస్. స్టాక్ మార్కెట్లలో అత్యంత విలువైన కంపెనీల జాబితాలో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఈ ఏడాది మాత్రం తన ఇన్వెస్టర్లకు నిరాశాజనకమైన రాబడులనుఅందించింది. అవును ఇటీవలి నెలల్లో కంపెనీ షేర్లు ప్రతికూల రాబ డులను అందించటంతో 2024ను స్టాక్ నెగటివ్ నోట్ లో ముగించనుంది. వాస్త వానికి గడచిన 10 ఏళ్ల కాలంలో కంపెనీ తొలిసారిగా ఒక సంవత్సరంలో తన ఇన్వెస్టర్లకు నెగటివ్ రిటర్న్స్ అందించ టం ఇదే తొలిసారి కావటం గమనార్హం. వాస్తవా నికి దేశీయ స్టాక్ మార్కెట్లు 2024లో అత్యద్భుత మైన రాబడిని అందించాయి. నిరంతరాయంగా కొన సాగిన బుల్ జోరు చాలా మంది ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రాబడులను అందించిన సంగతి తెలిసిందే. గడచిన 3 నెల ల్లో నిఫ్టీ 50లో 8 శాతం వెయిటేజ్ కలిగి ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్‌విలువ దాదాపు 15 శాతం పతనాన్ని చూసింది. అలాగే గడచిన 5 ట్రేడింగ్ రోజుల్లో స్టాక్ ధర 1.39 శాతం మేర పతనాన్ని చూసింది. అలాగే గత 6 నెలల రిటర్న్ పరిశీలి స్తే 14.20 శాతం పతనాన్ని నమోదు చేసింది. ఈఏడాది తొలినాళ్లలో లాభాలను అందించిన రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్ ప్రస్తుతం కొన్ని నెలలుగా నిరాశాజనకమైన రాబడులను అందిస్తూవస్తోంది. సెప్టెంబరులో 2.2శాతం, అక్టోబరులో 9.8 శాతం, నవంబరులో 3 శాతం, డిసెంబరులో 3.9శాతం పడిపోయింది. 2014 తర్వాత తొలిసారిగా రిలయన్స్ ఇండస్ట్రీస్ కంపెనీ షేర్లు మెదటిసారిగా ఒక సంవత్సరం ఇన్వెస్టర్లకు నెగటివ్ రిటర్న్స్ అందించాయి. దీంతో ప్రస్తుతం కంపెనీ మార్కెట్ క్యాప్ దాదాపు రూ.17 లక్షల కోట్ల కంటే అధికంగా కొనసాగుతోంది. ఇంట్రాడేలో రిలయన్స్ స్టాక్ ధర ఎన్ఎస్ఈలో 1.7 శాతం పడిపోయి రూ.1,246.75 వద్ద ట్రేడింగ్ కొనసాగింది.

## జంగిల్ క్యాంప్స్ ఇండియా లిస్టింగ్ షురూ

**ముంబై, డిసెంబరు 17:** జంగిల్ క్యాంప్స్ ఇండియా కంపెనీ ఐపిఒ మంగళవారం మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. బలమైన లిస్టింగ్ తర్వాత కూడా కంపెనీ షేర్లను అమ్మేందుకు ఇన్వెస్టర్లు ఎగడడంతో 5శాతం లోయర్ సర్క్యూట్‌కు చేరాయి. ప్రధానంగా ఇన్వెస్టర్లులాభాల స్వీకరణకు మొదటి రోజు మొగ్గుచూపడంతో స్టాక్ క్రాష్‌అయ్యింది. ఇష్యూ సమయంలో జంగిల్ క్యాంప్స్ ఐపిఒ మొత్తం 494.58 సార్లు సభ్యత్వం చూసింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 551.2 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కేటగిరీ 760.48 రెట్లు, క్యాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ కొనుగోలుదారుల విభాగం 196.52రెట్లు సబ్‌స్క్రిప్షన్ ను పొందింది. కంపెనీ తాజా ఐపిఒద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.29.42 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం కంపెనీ ఇన్వెస్టర్లకు 40.86 తాజా ఈక్విటీ షేర్లను విక్రయించాలని నిర్ణయించింది. ఎస్ఎంఇ కేటగిరీలో వస్తున్న ఐపిఒ బిఎస్ఇలో లిస్టింగ్ కోసం సిద్ధం అవుతోంది. సాధారణ ఇన్వెస్టర్ల కోసం కంపెనీ ఐపిఒ డిసెంబరు 10 నుంచి డిసెంబరు 12వరకు అందుబాటులో ఉంది. మంగళవారం కంపెనీ షేర్లు గ్రే మార్కెట్లో చూపిన బలమైన పనితీరును లిస్టింగ్ లాభాల్లో ప్రతిబింబించడంతో ఇన్వెస్టర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ తన ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.68-72గా నిర్ణయించడంతో పాటు లాట్ పరిమాణాన్ని 1600 షేర్లుగా ఫిక్స్ చేసింది. దీంతో ఇన్వెస్టర్లు ఐపిఒలో పాల్గొనడం కోసం కనీసం రూ.1,15,200 పెట్టుబడిగా పెట్టాల్సి వస్తోంది.




## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, డిసెంబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్‌సూచీలు మంగళవారం భారీ నష్టాల్లో ముగిసాయి. ముఖ్యంగా షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. బలహీన అంతర్జాతీయ సంకేతాలకు తోడు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల నిర్ణయాలు వెలువడనుండడంతో సూచీలు తీవ్ర ఒడుదుడుకులకు లోనయ్యాయి. చివరికి సెన్సెక్స్ 1064 పాయింట్లు నష్టపోయి 80,684 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 322 పాయింట్లు క్షీణించి 24,336 పాయింట్ల వద్ద నిలిచింది. ఐటిసి మాత్రమే లాభాల్లో ముగిసింది. మిగిలిన అన్నీ షేర్లు నష్టపోయాయి. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, భారతీఎయిర్‌టెల్, ఇండస్‌ఇండ్ బ్యాంకు, టిసిఎస్, ఏసియన్ పెయింట్స్, ఎల్అండ్‌టి, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి వంటి షేర్లు ముఖ్యంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 73.56 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,655.80 డాలర్ల వద్ద కొనసాగింది.


## స్మార్ట్ ఫోన్స్ ఎగుమతుల్లో ఇండియా టాప్

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** భారతదేశం నుంచి నవంబర్‌లో రికార్డుస్థాయిలో స్మార్ట్‌ఫోన్ ఎగు మతి అయ్యాయి. ముఖ్యంగా రూ.20 వేల కోట్ల విలువైన ఆపిల్ కంపెనీకు సంబంధించిన ఫోన్లు ఎగుమతి అయ్యాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇటీవల విడుదలైన డేటా ప్రకారం స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు రూ.20,300 కోట్లను దాటాయి. గతేడాది ఇదేకాలంతో పోలిస్తే ఇది 90శాతం ఎక్కువ. గత నెలలో ఆపిల్ ఎగుమతుల్లో ముందుండగా శాంసంగ్ తర్వాతి స్థానంలో నిలిచింది. గతేడాది నవంబర్‌లో భారతదేశం నుంచి స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు రూ.10,600 కోట్లకు పైగా ఉన్నాయి. దేశంలోని స్మార్ట్‌ఫోన్‌మార్కెట్ సింగిల్ డిజిట్ వార్షిక వృద్ధి ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రొడెక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకం చాలా బాగా సక్సెస్ అయ్యిందని నిపుణులు అభిప్రాయపడు తున్నారు. ఆపిల్‌ఐ ఫోన్ ఉత్పత్తులు ఈ ఆర్థిక సంవత్సరం అంటే ఈ ఏడు నెలలకాలంలో 10 బిలియన్ల డాలర్లకు చేరుకుంది. భారతదేశంలో గత ఆర్థిక సంవత్సరం 14బిలియన్ల డాలర్ల విలువైనఐఫోన్‌లను తయారుచేసింది. ఇందులో 10 బిలియన్ల డాలర్ల విలువైన ఐఫోన్‌లను ఎగుమతి చేసింది. ప్రీమియం 5జీ, ఏఐ స్మార్ట్‌ఫోన్‌లకు ఇటీవల డిమాండ్ పెరిగిన కారణంగా ఈ సంవత్సరం భారతదేశ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 7 నుంచి 8శాతం వృద్ధి చెందుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. భారతదేశంలో మొబైల్ హ్యాండ్‌సెట్ మార్కెట్ స్థిరమైన వృద్ధిని కొనసాగి స్తుందని నిపుణులు స్పష్టంచేస్తున్నారు. 2030 ఆర్థికసంవత్సరం నాటికి 500 బిలియన్ డాలర్ల ఎలక్ట్రానిక్స్ తయారీ లక్ష్యాన్ని సాధిస్తుందని పేర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యల కారణంగా 2030 నాటికి టాప్ ఎగుమతిదారుల్లో భారతదేశం ఒకటిగా ఉంటుందని చెబుతున్నారు. ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ డేటా ప్రకారం మొబైల్ ఫోన్ ఉత్పత్తి 2014-15లో 18,900 కోట్ల రూపాయల నుంచి 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.4.10 లక్షల కోట్లకు పెరిగింది.



## గూగుల్‌కు పోటీగా చాట్‌జిపిటి సెర్చ్ ఇంజిన్

**ముంబై, డిసెంబరు 17:** సెర్చ్ ఇంజిన్ విషయంలో గూగుల్ గుత్తాధిపత్యానికి చెక్ పెట్టేందుకు చాట్‌జిపిటి మాతృ సంస్థ ఓపెన్ ఏఐ సెర్చ్ ఇంజిన్ను తీసుకొచ్చింది. ఇప్పటికే పెయిడ్ వినియోగదారులకు మాత్రమే అందుబాటులో ఉండే ఈ సదుపాయాన్ని అందరికీ ఉచితంగా అందజేస్తున్నట్లు తాజాగా నిర్వహించిన ఈవెంట్‌లో స్పష్టం చేసింది. అంటే ఇకపై సబ్‌స్క్రిప్షన్ లేకుండా ఎవరైనా చాట్‌జిపిటి సెర్చ్ ఇంజిన్‌ను వినియోగించుకోవచ్చు.మరిన్ని సౌకర్యాలు, సరికొత్త హంగుల్ని దీనికి జోడించినట్లు చూపించారు. చాట్‌జిపిటి ఆప్టిమైజ్ వెర్షన్‌ను ఆవిష్కరించింది. స్మార్ట్‌ఫోన్, టాబ్లెట్‌లతో ఈ సెర్చ్ ఇంజిన్‌లను వినియోగించేవారికి మెరుగైన అనుభవాన్ని అందిస్తుంది. ఇక ఇందులో తాజాగా అడ్వాన్స్‌డ్ వాయిస్ సెర్చ్ మోడ్ ఫీచర్‌ను తీసుకొచ్చింది. వాయిస్ కమాండ్ల ద్వారా ప్రశ్నలు అడిగో సమాధానాలు పొందొచ్చు. చాట్‌జిపిటి లాగిన్ అయిన యూజర్లందరూ సెర్చ్ ఇంజిన్ యాప్, వెబ్‌సైట్‌ను ఉచితంగా వినియోగించుకోవచ్చు. తాజాగా ఓపెన్‌ఏఐ నిర్వహించిన ఈవెంట్‌లో సెర్చ్ వాయిస్ మోడ్‌కు రియల్ టైమ్ వీడియో, స్క్రీన్ షేరింగ్ సదుపాయం సామర్థ్యాలు జోడించినట్లు. క్లిష్టమైన గణిత సమస్యలను పరిష్కరించడం, దాని నుంచి ఫీడ్ బ్యాక్ కూడా పొందొచ్చు. చాట్‌జిపిటి చాట్ విండో దిగువన ఎడమవైపున ఉంటే వీడియో ఐకాన్ సాయంతో వీడియోను ప్రారంభించవచ్చు. ఇక త్రీడాట్స్ మెనూ సాయంతో స్క్రీన్ షేరింగ్ ఉపయోగించొచ్చు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14